


ఖమ్మం నియోజకవర్గ సమన్వయ సమావేశంలో మాట్లాడుతున్న సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క...2లో




# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

మంగళవారం | 14 | నవంబర్ | 2023 | పేజీలు : 17


# సిఎం సభలు సక్సెస్







- గులాబీ శ్రేణుల్లో జోష్
- భారీగా తరలి వచ్చిన జనం
- ప్రసంగంతో ఆకట్టుకున్న కేసీఆర్
- సీతారామ ప్రాజెక్టుతో జిల్లా సస్యశ్యామలం
- అశ్వారావుపేట అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం..
- భద్రాచలం కరకట్ట నిర్మాణం చేస్తాం
- పినపాక, భద్రాచలంలో దళితబంధు అమలుకు హామీ

**దమ్మపేట, బూర్గంపాడు, నవంబర్ 13 (మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెండు చోట్ల జరిగిన సిఎం సభలు విజయవంతం కావడంతో గులాబీ శ్రేణుల్లో జోష్ నెలకొంది. దమ్మపేట మండలం మల్లారం, బూర్గంపాడు మండలం లక్ష్మీపురంలో సిఎం సభలు సోమవారం జరిగాయి. ముందుగా దమ్మపేట మండలంలో మల్లారంలో జరిగిన ప్రజాఆశీర్వాద సభలో సిఎం కేసీఆర్ పాల్గొన్నారు. అశ్వారావుపేట ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావును పొగడ్తలతో ముంచెత్తారు. తెలంగాణ రాక ముందు అశ్వారావుపేట ఎలా ఉందో, ఇప్పుడు ఎలా ఉందో బేరీజు వేసుకుని ఓటు వేయాలని సిఎం కోరారు. సీతారామ ప్రాజెక్టు నిర్మాణంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం 2లో..

## 14 నామినేషన్లు తిరస్కరణ

### మొత్తం 147 మంది నామినేషన్లు దాఖలు
### 15 వరకు ఉపసంహరణ
### జిల్లా ఎన్నికల అధికారి విపి గౌతమ్



**ఖమ్మం, నవంబర్ 13(మనం బ్యూరో):** జిల్లాలో నామినేషన్ల స్క్రూటిని ప్రక్రియలో భాగంగా 5 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 14 మంది అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణకు గురయినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. సోమవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పాత్రికేయులతో నామినేషన్ల స్క్రూటిని ప్రక్రియపై జిల్లా ఎన్నికల అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో దాఖలైన నామినేషన్ల పరిశీలన (స్క్రుటినీ) ప్రక్రియ సోమవారం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఐదు అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో మొత్తం 147 మంది అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేయగా, స్క్రుటినీలో 14 మంది అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించబడ్డాయని తెలిపారు. 133 మంది అభ్యర్థుల నామినేషన్లు మాత్రమే చెల్లుబాటు అయ్యాయని అన్నారు. ఖమ్మం 2లో..

## 16 నామినేషన్ల తిరస్కరణ

### జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అల



**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 13 (మనం ప్రతినిధి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న ఐదు నియోజక వర్గాలకు సంబంధించి ఈనెల మూడవ తేదీ నుండి పదవ తేదీ వరకు జరిగిన నామినేషన్ల ప్రక్రియ ముగింపు అనంతరం సోమవారం నిర్వహించిన పరీక్షలలో 16 నామినేషన్లు తిరస్కరణకు గుర్రైనట్లు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. జిల్లాలోని ఆరు నియోజకవర్గాలకు మొత్తం 136 మంది అభ్యర్థులు 2001 సెట్లు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఆమె తెలిపారు ఈ నెల 15వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని అనంతరం తుది జాబితాను ప్రకటించనున్నట్లు ఆమె తెలిపారు. పినపాక నియోజకవర్గంలో దాఖలైన మొత్తం నామినేషన్లు 25, తిరస్కరణ 3, ఇల్లందు నియోజకవర్గంలో దాఖలైన మొత్తం నామినేషన్లు 34 కాగా తిరస్కరణ 4, కొత్తగూడెం నియోజకవర్గంలో దాఖలైన మొత్తం నామినేషన్లు 36 తిరస్కరణ 2, అశ్వరావుపేట నియోజకవర్గంలో దాఖలైన మొత్తం నామినేషన్లు 23 తిరస్కరణ 2, భద్రాచలం నియోజకవర్గంలో దాఖలైన మొత్తం నామినేషన్లు 18 తిరస్కరణ 5 భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాలలో మొత్తం 136 నామినేషన్లు దాఖలు కాగా 16 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి దీంతో అరత కలిగిన నామినేషన్లు 120 గా ఉన్నాయి.

## పువ్వాడ నామినేషన్‌ను తిరస్కరించాలి

- ఎన్నికల కమిషన్ నిబంధనలకనుగుణంగా నామినేషన్ పత్రాలు లేవు
- ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశా.... దీనిపై న్యాయపోరాటం చేస్తా
- మాజీ మంత్రి, కాంగ్రెస్ ఖమ్మం అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు

2 లో

## తుమ్మలది ఆది నుండీ అధర్మ పోరాటమే..

-ఆయన చెప్పినట్లు చేస్తే రేవంత్‌రెడ్డి నామినేషన్‌నూ తిరస్కరించాలి

-ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ

2 లో

# పువ్వాడ నామినేషన్‌ను తిరస్కరించాలి

**– ఎన్నికల కమిషన్ నిబంధనలకనుగుణంగా నామినేషన్ పత్రాలు లేవు**

**– ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశా... దీనిపై న్యాయపోరాటం చేస్తా**

**– మాజీ మంత్రి, కాంగ్రెస్ ఖమ్మం అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు**



**ఖమ్మం, నవంబర్ 13(మనం బ్యూరో):** బిఆర్ఎస్ ఖమ్మం అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ నామినేషన్ ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా లేదని, దీనిని తిరస్కరించాలని మాజీ మంత్రి, ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్స్‌లో సోమవారం జరిగిన విలేకర్ల సమావేవంలో తుమ్మల మాట్లాడుతూ ఎన్నికల సంఘ నిబంధనల ప్రకారం 8 కాలాలలో ఉండాల్సిన ఫార్మెట్‌ను పువ్వాడ అజయ్ కేవలం 6 కెలలోలోనే నింపారంటూ నామినేషన్ జిరాక్స్ ప్రతులను విలేకర్లకు చూపించారు. ఇదే విషయాన్నీ ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిని అడిగితే నామినేషన్ అంతా సక్రమంగానే ఉందని పేర్కొన్నారని, దీనిపై జిల్లా కల్లెక్టర్ ,జిల్లా ఎన్నికల పరిశీలకులు , రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి వికాస్ రాజ్ దృష్టికి తీసుకపోయినట్లు తెలిపారు. రిటర్నింగ్ అధికారిని తమ అభ్యంతరాలను తోసిపుచ్చారని, ఆయన చెప్పిన సమాధానాన్ని అధికారికంగా ఒక వివరణ పత్రంలో ఇవ్వాలని కోరినట్లు చెప్పారు. నామినేషన్ వేసిన అనంతరం తమకు ఎన్నికల కమిషన్ అందజేసిన చేతి పుస్తకంలోని నిబంధలు ప్రకారమే నడుచుకోవాలని తాము అధికారులకు సూచిస్తున్నట్లు తెలిపారు. న్యాయపోరాటానికి కూడా తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఢిల్లీలోని కేంద్ర ఎన్నికల సంఘానికి కూడా ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల నిబంధనలు అందరికీ ఒకేలా ఉంటాయి. చివరకు ముఖ్యమంత్రి అయినా దాన్ని అనుసరించి నడుచుకోవాల్సిందే. మరి ఇక్కడ అభ్యర్థికి సొంత నిబంధనలు ఏమైనా ఉన్నాయా ..? అంటూ తుమ్మల ప్రశ్నించారు. వెంటనే పువ్వాడ నామినేషన్‌ను తిరస్కరించాలని కోరారు.

# తుమ్మలది ఆది నుండీ అధర్మ పోరాటమే..

**–ఆయన చెప్పినట్లు చేస్తే రేవంత్‌రెడ్డి నామినేషన్‌నూ తిరస్కరించాల్సి వస్తుంది...**

**ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్**



**ఖమ్మం, నవంబర్ 13(మనం బ్యూరో):** ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు అది నుండీ అధర్మ పోరాటమే చేస్తున్నారని ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ ఎద్దేవా చేశారు. ఖమ్మంలోని బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పువ్వాడ మాట్లాడారు. ఖమ్మంలో పాత రుగ్మతలు ఇంకా కంటిన్యూ అవుతునే ఉన్నాయి. తుమ్మల నాగేశ్వర రావుకి అధర్మం పోరాటం బాగా అలవాటు..గతం లో నా మీద పోటి చేసి ఓడిపోయినప్పుడు కూడా కోర్టు లో కేస్ వేసి ఓడిపోయాడు..ఇప్పుడు నా నామినేషన్ ను తిరస్కరించాలని తుమ్మల ఫిర్యాదు చేశారు. ఆయనకు ఎన్నికల అధికారులు సమాధానం ఇచ్చారు.. అఫిడవిట్ లో అన్ని సరిగ్గా పొందుపరచినా తుమ్మల చెప్పగానే రిటర్నింగ్ ఆఫిసర్ రద్దు చేస్తారా అంటూ పువ్వాడ ప్రశ్నించారు. అయన చెప్పినట్టు చేస్తే మంచోళ్ళు, చెయ్యకపోతే చెడొళ్లా.. అని ప్రశ్నించారు. తప్పులు ఉంటే నోటీస్ ఇస్తారు... నాకు ఎలాంటి నోటీస్ ఇవ్వలేదు.. ఇవ్వలేదు అంటే నా నామినేషన్ సరైంది అనే గా.. నామినేషన్ దాఖలు చేసేటపుడు అక్కడ అందరూ ఉన్నారు. రిటర్నింగ్ అధికారితో పాటు ఎలక్షన్ కమిషన్ అధికారులు కూడా ఉన్నారు. వాళ్ళందరూ నా నామినేషన్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. తప్పుడు అఫిడవిట్ ఇస్తే ఆమోదించడానికి వాల్లేమన్న నా చుట్టాలా.. తప్పుడు అఫిడవిట్ సమర్పిస్తే నాకు ఉదయం 10.30 గంటలకే నోటీస్ ఇచ్చేవారు. నాకు అన్ని అర్హతలు ఉన్నాయి అని అధికారులు సమాధానం ఇచ్చారు. డిపెండెన్స్ లేనప్పుడు ఎందుకు పెట్టాలి. 2018 లో చూపించా.. ఇపుడు నా కుమారుడు డిపెండెంట్ కాదు. గతంలో నా కుమారుడుకి పెళ్లి జరగలేదు, ఇప్పుడు పెళ్లి అయ్యింది. వాడికి జీతం వస్తుంది..ఇప్పుడు డిపెండెంట్ కాదు కాబట్టి చూపించలేదన్నారు. అఫిడవిట్ అనేది ఆస్తులు, లావాదేవీలు ఉంటే చూపించాలి. సమగ్ర సమాచారం తెలియచెప్పాలి. పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రెండు చోట్ల నామినేషన్ వేశారు. కొడంగల్ లో అతను నామినేషన్ వేసిన సెట్ లో ఏడు కాలాలు ఉన్నాయి. ఈసీ ఫార్మాట్ ప్రకారం లేదు. మీరు చెప్పేనట్టుగా చెయ్యాలి అంటే ముందుగా రేవంత్ రెడ్డి నామినేషన్ రద్దు చెయ్యాల్సి ఉంటుందన్నారు. రిటర్నింగ్ అధికారి తప్పు చేస్తే కోర్టు వెళ్లొచ్చు కానీ బెదిరించడం ఏంటి. మీకు సలహా ఇచ్చింది ఎవరో.. మీ సమయం, నా సమయం వృధా చేయడం తప్ప ఏమైనా పనికొచ్చేది ఉందా అన్నారు. అధర్మ పోరాటం కాదు, ధర్మ పోరాటం చెయ్యాలని తుమ్మలకు సూచించారు. అబద్ధపు ప్రచారం చెయ్యకండి, మీ నలభై ళ్ల రాజకీయ జీవితానికి మచ్చలా మిగిలిపోతుంది. గతం నుండీ ఇన్నేళ్ల పాటు మీరు చేసింది ఇదే. ఓటమిని తట్టుకోలేక ఇలా చేస్తున్నావ్. దమ్ముంటే ధర్మ పోరాటం చెయ్యాలి.. వెన్ను పోటు రాజకీయాలు ఎందుకన్నారు. ఎన్నికల్లో ధైర్యంగా పోరాటం చెయ్యాలి, పిరికోడు మాత్రమే ఎన్నుపోటు పొడుస్తారు.గ˘తంలో నా మీద కేసు వేసి ఓటమి పాలయ్యారు. హుందాతనంగా ఉండాలి, ఇప్పటికే మిమ్మల్ని ప్రజలు తిరస్కరించారు. ఇంత నీచమైన రాజకీయాలు ఎప్పుడు చూడలేదు, ఇది మా కర్మ అనుకుంటున్నామన్నారు. ఖమ్మం లో చేసిన అభివృద్ధిని ప్రజలకు చెప్పుకుని ఓట్లు అడుగుతున్నా.. మీరు కూడా మీరు ఎం చేశారో.. ఎం చేస్తారో చెప్పి ఓట్లు అడగండి. నన్ను ఎదుర్కొలేకనే నా నామినేషన్ తిరస్కరించాలి అనడం హాస్యాస్పదం. ప్రజలను బురిడీ కొట్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఈసారి కూడా గతంలో జరిగిన విధంగానే జరగబోతుందని జోస్యం చెప్పారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ ఎన్నికల సమన్వయ కమిటీ కన్వీనర్ ఆర్జెసి కృష్ణ, మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషయ్య, సుడా ఛైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఏఎంసి ఛైర్మన్ దోరేపల్లి శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే

# 6 గ్యారంటీల అమలు

**ఖమ్మం అనేక భావజాలాలకు నిలయం – బిఆర్ఎస్ పాలనలో ప్రశ్నించడమే నేరమైంది...**

**ఖమ్మంలో తుమ్మలను గెలిపించాలి : సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క**

**ఖమ్మం, నవంబర్ 13(మనం బ్యూరో):** అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్ రావులాగా కాంగ్రెస్ పార్టీ డొకా మాటలు చెప్ప దన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిందే చేస్తుందని, చేసేదే చెప్తుందని పేర్కొన్నారు. ఖమ్మం కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నియోజకవర్గ సమన్వయ సమావేశం ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్స్‌లో సోమవారం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, మాజీ ఎంపీ, కాంగ్రెస్ ప్రచార కమిటీ కోక న్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు్ హాజరాయ్యరు. ఈ సందర్భంగా మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలకులు ప్రజలకు చెందాల్సిన సంపదను దోపిడీ చేస్తున్నారని విమర్శంచారు. కాంగ్రెస్ పాలనలో ఆర్థిక దోపిడీ ఉండదని, అందుకే ఆరు గ్యారెంటీ ల హామీల అమలుకు నిధుల కొరత ఉండదని అన్నారు. ఖమ్మం అనేక భావ జాలాలకు నిలయమన్నారు. ఎవరి భావాజాలాన్ని వారు వ్యాప్తి చేసుకోవడానికి ఇన్నాళ్లు ఖమ్మంలో ప్రజాస్వామ్యయుత, స్వేచ్ఛాయుత వాతావరణం ఉందన్నారు. బిఆర్ఎస్ పరిపాలనలో ప్రశ్నించడమే నేరంగా మారిందని, ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం పరిపాటిగా మారిందన్నారు. ఖమ్మం ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో బతకాలంటే కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావును గెలిపించాలని కోరారు. ఉమ్మడి ఖమ్మంలో పదికి పది అసెంబ్లీ స్థానాల్లో



సమావేశంలో మాట్లాడుతున్న తుమ్మల నాగేశ్వరరావు

కాంగ్రెస్, మిత్రపక్షాలు విజయం సాధిస్తాయని సర్వేలు చెబుతున్నాయన్నారు. రాజకీయ అపార అనుభవం కలిగిన తుమ్మల నాగేశ్వరరావు ఎన్నడూ కక్షపూరిత రాజకీయాలు చేయలేదన్నారు. విలువలతో కూడిన రాజకీయాలు చేసేటి తుమ్మల లాంటి నాయకులు చట్టసభల్లో ఉండాలని, అందుకు ఖమ్మం ప్రజలు ఆయనను గెలిపించాలని కోరారు.

**ఇద్దరు ఎంపిపిలు కాంగ్రెస్‌లో చేరిక**

నేలకొండపల్లి, చింతకాని ఎంపీపీలు కాంగ్రెస్‌లో చేరారు. నేలకొండపల్లి ఎంపిపి వజ్జా రమ్య పొంగులేటి సమక్షంలో, చింతకాని ఎంపీపీ కోపూరి పూర్ణయ్య భట్టి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎంఎల్సి బాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నగర అధ్యక్షులు జావిద్, పలువురు కాంగ్రెస్ కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

# 14 నామినేషన్లు తిరస్కరణ

(మొదటి పేజీ తరువాయి)

అసెంబ్లీ నియోజకవర్గంలో 36 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు కాగా, ముగ్గురు అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయని ఆయన తెలిపారు. పాలేరు నియోజకవర్గంలో 40 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు కాగా, ఇద్దరి నామినేషన్లు తిరస్కరించబడ్డాయని అన్నారు. మధిర నియోజకవర్గంలో 17 మంది అభ్యర్థులవి చెల్లుబాటు కాగా, ఐదుగురు అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణ అయ్యాయని వివరించారు. వైరా నియోజకవర్గంలో 15 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు కాగా, ఒక అభ్యర్థి తిరస్కరణకు గురయ్యారని తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గంలో 25 మంది అభ్యర్థుల నామపత్రాలు చెల్లుబాటు కాగా, ముగ్గురి నామినేషన్ తిరస్కరించబడ్డాయని ఆయన అన్నారు. స్క్రూటినీ ప్రక్రియ ఎన్నికల సంఘం నియమించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు, అభ్యర్థుల సమక్షంలో చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ నెల 15 వరకు అభ్యర్థుల ఉపసంహరణకు గడువు ఉంటుందని ఆయన అన్నారు. ఉపసంహరణ దరఖాస్తుపై అభ్యర్థి సంతకం ఉండాలని, అభ్యరి నేరుగా గాని, అభ్యరి ప్రతిపాదిత వ్యక్తి గాని అందజేయవచ్చని ఆయన అన్నారు. అదేరోజు సాధారణ ఎన్నికల పరిశీలకుల సమక్షంలో గుర్తుల కేటాయింపు జరుగుతుందని ఎన్నికల అధికారి అన్నారు.

# సిఎం సభలు సక్సెస్

(మొదటి పేజీ తరువాయి)

అవుతుందని చెప్పారు. అనంతరం జరిగిన పినపాక నియోజకవర్గం బూర్గంపాడు మండలం లక్ష్మీపురంలోని ప్రజా ఆశీర్వాద సభలో సిఎం కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. పోడు భూములకు పట్టాలిచ్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. భద్రాచలం డివిజన్‌లో వాగులపై వంతెనలు తమ ప్రభుత్వ హయాంలో నిర్మించినవేన న్నారు. భద్రాచలంలో గోదావరి వరదల ద్వారా ముంపు రాకుండా కరకట్ట నిర్మాణానికి వెయ్యి కోట్లతో పూనుకుంటామని చెప్పారు. పినపాక, భద్రాచలంలో బిఆర్ఎస్‌ను గెలి పిస్తే రెండు చోట్లా దళితబంధును పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి అమలు చేస్తామన్నారు. రెండు రోజులు భద్రాచలంలో ఉండి కరకట్ట నిర్మాణాన్ని ప్రారంభిస్తానన్నారు. మొత్తంగా రెండు చోట్లా కేసీఆర్ ప్రసంగానికి స్పందన లభించింది. ఆయా సభల్లో బిఆర్ఎస్ అభ్య ర్థులు మెచ్చా నాగేశ్వరరావు, రేగా కాంతారావు మాట్లాడుతూ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. జరగాల్సినవి సిఎం కేసిఆర్ దృష్టికి తీసుకొచ్చారు. దమ్మపేట సభ విజయవంతం కావడంతో ఎంపీ నామ నాగేశ్వరరావు కృషి ఎనలేనిది. స్థానిక నాయకులను సమన్వయం చేసుకుని సభను సక్సెస్ చేశారు.

# భట్టి ఎన్నికల ప్రచారానికి జననీరాజనం

**.. బోనకల్లులో అడుగడుగున స్వాగతం పలికిన ప్రజలు**
**.. చింతకాని ఎంపీపీ తో సహా కాంగ్రెస్ లో భారీ చేరికలు**
**.. భట్టి ఎన్నికల ప్రచారంలో జనసంద్రంగా మారిన మోటమర్రి**
**.. భట్టి ఎన్నికల ప్రచారానికి మద్దతుగా కదిలిన కమ్యూనిస్టులు, తెలుగుదేశం శ్రేణులు**





**మధిర, నవంబర్ 13(మనం న్యూస్):** సీఎల్పీ నేత భట్టి విక్రమార్క సోమవారం బోనకల్లు మండలంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి జననిరాజనం లభించింది. అడుగున ప్రజలు ఘనంగా స్వాగతం పలికి తమ మద్దతును ప్రకటించారు. టిఆర్ఎస్ పార్టీకి చెందిన చింతకాని మండల ఎంపీపీ తో సహా పలు గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ చెందిన మండల స్థాయి నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి భట్టి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. మండలంలోని మోటమర్రి, రాయణపేట, అల్లపాడు,గోవిందాపురం, కలకోట, బ్రాహ్మణపల్లి, రాపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచార నిర్వహించడానికి విచ్చేసిన భట్టి విక్రమార్కకు మంగళ హారతులతో మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. భట్టి ఎన్నికల ప్రచారంలో మోటమర్రి రాయనపేట ఆళ్ళపాడు, కలకోట గ్రామాలుజనసంద్రంగా మారాయి.కమ్యూనిస్టులు, తెలుగుదేశం శ్రేణులు భట్టి విక్రమార్క కు మద్దతు ప్రకటించి జై కొట్టారు. భట్టి జిందాబాద్.... భట్టి సీఎం అంటూ హోరెత్తిన నినాదాలతో ప్రచారం చేసిన గ్రామాలు మార్మోగాయి. ఎన్నికల ప్రచార ర్యాలీలో మహిళలు, యువత, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అదేవిధంగా నీ వెంటే మేమున్నామంటూ వృద్ధులు సైతం భట్టి విక్రమార్క ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం విశేషంగా కనిపించింది.మండలంలోని మోటమర్రి అంకమ్మ దేవాలయంలో ఉదయంపూజలు నిర్వహించి సిఎల్పీ నేత భట్టి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించి అలుపెరగకుండా రాత్రి పది గంటల వరకు మండలంలో ఏడు గ్రామాల్లో వాడవాడ, ఇల్లు ఇల్లు తిరుగుతూ ఆరు గ్యారంటీల హామీలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని వివరించారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలను ప్రజలు ఆయన దృష్టికి తీసుకురాగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనకల్ మండలంలో మూలకు విసిరేసి పడేసినట్టుగా ఉన్న మోటమర్రి గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి రోడ్డు వేశానని చెప్పారు. దీంతో ఈ గ్రామం ముఖ్య కూడలిగా మారిందని వివరించారు. మోటమర్రి గ్రామము నుంచి మధిర వరకు ఉన్న రోడ్డును రెండు వర్సల్లో విస్తరణ చేయడం ద్వారా మరింత అభివృద్ధి జరిగే అవకాశం ఉన్నందున రోడ్డు విస్తరణకు కృషి చేస్తానని వెల్లడించారు.గోవిందపురం నుంచి మోటమర్రి వరకు ఉన్న డొంక రోడ్డును కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో బి.టి రోడ్డుగా మారుస్తానని హామీ ఇచ్చారు.

**చింతకాని ఎంపీపీ తో సహా పలువురు కాంగ్రెస్ లో చేరిక**

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క సమక్షంలో మధిర నియోజకవర్గం చింతకాని మండల ఎంపీపీ కోపూరి పూర్ణయ్య టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదేవిధంగా బోనకల్ మండలం మోటమర్రి గ్రామంలో బిఆర్ఎస్ మండల నాయకులు మోదుగు మారతమ్మ, కన్నెపోవు నాగేశ్వరరావు, మోదుగు కృష్ణమూర్తి, వల్లపు కనకయ్య, వల్లపు ఆనసూర్య తదితరులు ఆ పార్టీకి రాజీనామా చేసి ఎన్నికల ప్రచారానికి గ్రామానికి విచ్చేసిన భట్టి విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా భట్టి ఆహ్వానించారు.

## కందాళ, సంభాని ఆత్మీయ కలయిక..



**కూసుమంచి ,నవంబర్ 13 ( మనం న్యూస్ ) :** పాలేరు శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో సంభాని చంద్రశేఖర్ కందాల ఆత్మీయంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సంబాని చంద్ర శేఖర్ మాట్లాడుతూ, 50 ఏళ్లు అంకితభావంతో పనిచేసిన నన్ను కాంగ్రెస్ పార్టీ అవమానించింది.. అని తమ యొక్క ఆవేదన వ్యక్తం చేశారు. నాకు పదవులు లేకున్నా పాలేరు ప్రజల శ్రేయస్సు ముఖ్యం.. అని పునరుద్ఘాటించారు, పాలేరు ప్రజలతో నాకు ఎంతో అవినాభావ సంబంధం ఉంది.. అని ఈ సందర్భంగా తెలిపారు, గత 5 ఏండ్లుగా పాలేరు ప్రజలకు కందాళ ఉపేందర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి,వ్యక్తిగత సహాయం మరెక్కడ లేదు.. అని కొనియాడారు, కందాళ గెలుపుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తా.. అని హామీ ఇచ్చారు, కందాళ గెలుపును ఎవరు ఆపలేరు.. అని తమ ధీమా వ్యక్తం చేశారు, మాజీ మంత్రి సీనియర్ నాయకులు ,పాలేరు ప్రజలకు అత్యంత సుపరిచితులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు సంభాని చంద్రశేఖర రావు కందాల గెలుపు కోసం నిరంతర కృషి చేస్తానని తెలిపారు, పాలేరు నియోజకవర్గమే కాదు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా తిరిగి బి ఆర్ ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ఒంటరిగానే.... ఓట్ల అభ్యర్థన

**సండ్ర గెలుపు కోసం పోట్రు ప్రవీణ్ ప్రచారం**



**కల్లూరు నవంబర్ 13( మనం న్యూస్):** నమ్ముకున్న నాయకుడు కోసం జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆయన గెలుపు కోసం హడావుడి లేని ప్రచారం చేస్తూ ఓట్లు కోసం గ్రామంలో అతి సామాన్య కుటుంబాలలోను, పని ప్రదేశాల్లోని పనిచేస్తున్న కాటా కూలీలను వ్యక్తిగతంగా కలుసుకుంటూ ఓట్లను అభ్యర్థిస్తున్న బిఆర్ఎస్ యువ నాయకులు పోట్రూ ప్రవీణ్. తన స్వగ్రామమైన యర్రబోయినపల్లిలో గత రెండు రోజుల నుండి యువకులను, రైతులను కలుసుకుంటూ సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గెలుపు ఎంత అవసరమో వివరిస్తూ తమ అమూల్యమైన ఓటును వేసి ఆయనని గెలిపించుకుంటే కలిగే ప్రయోజనాలేమిటో వివరిస్తున్నారు. గత ప్రభుత్వాల కంటే గ్రామంలో జరిగిన అభివృద్ధి గమనించాలని కోరారు. వ్యాపార రంగంలో బిజీగా ఉన్నప్పటికీ తను నమ్మిన నాయకుడు కోసం పనిచేయడం సంతోషమన్నారు. ఎన్ని పనులున్నప్పటికీ తెలిసిన బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులను మా నాయకుడికి మద్దతు ఇవ్వాలని కోరుతానని తెలిపారు. గత 15 సంవత్సరాలుగా సండ్రను ఆదరించిన ప్రజలకు ఆయన విలువ తెలుసని నాలుగోసారి కూడా గెలుపు తధ్యమేనని అన్నారు. అధికారం ఉన్న అహంకారం లేని నాయకుడికి ప్రజల అండదండలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. నాయకుని ఎన్నుకోవడంలో ప్రజలకు స్పష్టమైన అవగాహన ఉందని అన్నారు.

# కేసీఆర్ పాలనతో ప్రజలు విసరుగు చెందారు..

**... కాంగ్రెస్ పాలనకోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు**
**... సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క**
**... కాంగ్రెస్,సిపిఐ పొత్తును ప్రజలు స్వాగతిస్తున్నారు**
**... సిపిఐ నేత బెజవాడ రవిబాబు**

**బోనకల్ ,నవంబర్ 13(మనం న్యూస్ ):** రాష్ట్రలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు కృషి చేద్దామని కాంగ్రెస్,సీపీఐ టిడిపి నాయకులను నియోజకవర్గ ప్రజలను సీఎల్పీ నేత కాంగ్రెస్ పార్టీ మధిర ఎమ్మెల్యే అభ్యర్థి భట్టి విక్రమార్క కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బోనకల్ మండలంలోని వివిధ గ్రామాల్లో భట్టి మాట్లాడారు .కేసీఆర్ పాలనతో విసుగు చెందిన రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పాలనకోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు.మధిర నియోజక వర్గంలో కాంగ్రెస్ గెలుపును ఏ శక్తి అడ్డుకోలేదని ప్రజల మద్దతు కాంగ్రెస్ వైపే ఉందని అయన ధీమా వ్యక్తం చేశారు.అనంతరం బెజవాడ రవి మాట్లాడుతూ,సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భట్టి విక్రమార్క గెలుపు ఖాయమైందని గడీల పాలనా సాగించేవారిని ప్రజలు తిరస్కరించనున్నారని అన్నారు.భట్టి ఎన్నికల ప్రచారంలో



కాంగ్రెస్ సిపిఐ టిడిపి శ్రేణులు భారీగా తరలివచ్చి భట్టి విక్రమార్క ఘన స్వాగతం పలికారు.

# పొంగులేటి విజయాన్ని కాంక్షిస్తూ.. సిపిఐ కార్యకర్తల సమావేశం

**తిరుమలాయపాలెం, నవంబర్ 13 (మనం న్యూస్):**

తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో సార్వత్రిక ఎన్నికలలో భాగంగా సిపిఐ పార్టీ బలపరిచిన పాలేరు కాంగ్రెసు అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కాకరవాయి సిపిఐ కార్యకర్తలు మండల రైతు సంఘం నాయకులు బండారు పుల్లారెడ్డి, గ్రామ సిపిఐ కార్యదర్శి భూక్యా శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..జరగబోయే ఎన్నికలలో పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని వారన్నారు .తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా సిపిఐ పార్టీ ముఖ్య భూమిక పోషించనుందని, అందుకొరకు కాకరవాయి గ్రామంలోని ప్రతి ఒక్క సిపిఐ కార్యకర్త శ్రీనివాస్ రెడ్డి విజయంలో భాగస్తులై ముందుకు నడవాలని ఆయన కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో బండారు నారాయణరెడ్డి, కొత్తపెల్లి వెంకన్న ,నల్లగట్టు సామేలు,సలిగంటి వెంకన్న, టి సైదులు, గోపయ్యా, నల్లగట్టు రవి, జీల్ల వెంకన్న, నాకిరికంటి సుధాకర్, అన్నం రెడ్డి, దాసరి వెంకన్న, భూక్యా వీరస్వామి,గుంటి అంజయ్య,భూక్య శ్రావణ్,భూక్య వినయ్, భూక్యా వినోద్ పాల్గొన్నారు.



## నేడు విద్యుత్ అంతరాయం

## : ఏఈ రవికుమార్

**తిరుమలాయపాలెం, నవంబర్ 13(మనం న్యూస్):** మండల పరిధిలోని పాతర్లపాడు, హైదర్ సాయి పేట, పిండిప్రోలు, తిప్పరెడ్డిగూడెం సబ్ స్టేషన్ పరిధిలోగల విద్యుత్ వినియోగదారులకు తెలియజేయునది ఏమనగా లైన్లోపరిధిలో మరమ్మతులు జరుగుచున్నవి ఉదయం 08:00 నుండి మధ్యాహ్నం12:00 వరకు కావున సహకరించగలరని కోరుచున్నాము

# పోరాడేవాళ్లు కావాలి అమ్ముడుపోయేవారు కాదు

- పంటల పరిశోధనలు లేవు, నష్టపోయిన పట్టింపులేదు
- కారేపల్లిలో భూక్యా వీరభద్రం ప్రచారం



**కారేపల్లి, నవంబర్13 (మనం న్యూస్) :** సిపిఎం నాయకులను గెలిపిస్తే సమస్యలపై నిరంతరం పోరాడతారని, ఈ సమాజంలో పోరాడే నాయకుడు కావాలని అమ్ముడుపోయేవారు కాదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం కారేపల్లి మండలంలో సీపీఐ(ఎం) వైరా నియోజకవర్గ అభ్యర్థి భూక్యా వీరభద్రంను గెలిపించాలని కోరుతూ విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. పాటిమీదిగుంపులో ప్రారంభమైన ప్రచారం బాజుమల్లాయిగూడెం, చీమలపాడు, రేలకాయలపల్లి, మాణిక్యారం, ఎర్రబోడు, గాదెపాడు, సీతారాంపురం, ఉసిరికాయపల్లి, బాగ్యనగర్తండా, కారేపల్లిలోలో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా పేదలు భూక్యా వీరభద్రంకు నిరాజనం పట్టారు. ప్రతి గ్రామంలో ఎదురేగి పూల జల్లుతో స్వాగతం పలికారు. ఈసంధర్భంగా జరిగిన సమావేశాల్లో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ మనకు కావల్సిన మన సమస్యలపై పోరాడేవాళ్ల అని అమ్ముడుపోయేవారు కాదన్నారు. పేదల సమస్యలు అసెంబ్లీలో లేవనెత్తి పరిష్కారిస్తాని ఆశిస్తే వైరా నుంచి ఎన్నికైన ప్రజాప్రతినిధులు అమ్ముడు పోతూ ఓటు విలువను దిగజార్చుతున్నారు. సీపీఎం జిల్లా కార్యదర్షి వర్గ సభ్యులు బొంతు రాంబాబు మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు ఎంతో నష్టపోతున్నారన్నారు. పత్తి, మిర్చి రోగాలు భారిన పడి రైతులు అప్పుల పాలతున్నారని, పంటలు కాపాడటానికి ప్రభుత్వం వద్ద ప్రణాళిక లేక పోవటం విచారకరమన్నారు. పంటలపై పరిశోధనలు లేవని, పంటలు పోయిరైతులు దిక్కుతోచకుండా ఉన్న పట్టించుకునే నాధుడు లేడన్నారు. రాష్ట్రంలో కోటి ఎకరాలకు నీళ్లిచ్చామని కేసీఆర్ చెప్పుతున్నారని ఉమ్మడి ఖమ్మం జిల్లాలలో అదనంగా ఒక ఎకరాకైన నీళ్లు ఇచ్చారా అని ప్రశ్నించారు. ఉమ్మడి ఖమ్మంను సస్య శ్యామలం చేసే సీతారామప్రాజెక్టు పేరుతో ఊరిస్తున్నారు. తప్ప ప్రాజెక్టును పనులు సాగటం లేదన్నారు. 2003లో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి దుమ్ముగూడెంలో ప్రాజెక్టుపై పోరాడిన ఫలితంగా 2005 డిసెంబర్ 31న అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్రెడ్డి శంకుస్థాపన చేశారని తర్వాత దాని ఊసు లేదన్నారు. సీఎం కేసీఆర్ దానిని పేరు మార్చి సీతారామ ప్రాజెక్టు అంటూ చేపట్టినా పనులు సాగటం లేదన్నారు. వైరా అభ్యర్ధి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ పోడుపై హక్కు చట్టం తెచ్చింది సీపీఎం అని, అవి పేదలకు అందేలా పోరాటాలు చేస్తుంది సీపీఎం అని అన్నారు. సీపీఎం పోడురైతులను చేరదీసి పోరాటాలు చేసిన ఫలితంగా హక్కుపత్రాలు దక్కాయని, హక్కులున్నా సాగుచేయటానికి పోరాటాలు చేయల్సి ఉంటుందన్నారు. ఇంకా చాలా మందికి గిరిజనులు, గిరజనేతరులు హక్కుల దక్కాల్సి ఉందన్నారు. పోడు పోరాటంలో ప్రభుత్వం తనను హత్యచేయటానికి యత్నం చేసినా పోడు పేదలకు దక్కాలని పోరాటం వీడలేదన్నారు. పేదల గళం చట్ట సభలలో వినపడాలంటే సీపీఎంను గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, కొండెబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర, ఉసిరికాయలపల్లిసర్పంచ్ బానోత్ బన్సీలాల్, ఐద్వా నేత మెరుగు రమణ, సీపీఎం నాయకులు వజ్జా రామారావు, దారావత్ సైదులు, పండగ కొండయ్య, కరపటి సీతారాములు, మాలోత్ రాంకోటి, కుర్సం శ్రీను, బజెడ్ల గోవిందరావు, వరలక్ష్మి, మోకాళ్ల కౌసల్య, ముండ్ల ఏకాంబరం, అన్నారపు కృష్ణ, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## 12వ వార్డు లో ఎమ్మెల్యే సతీమణి మహాలక్ష్మి ఇంటింటి ప్రచారం



**సత్తుపల్లి టౌన్, నవంబర్ 13 ( మనం న్యూస్ ) :** సత్తుపల్లి పట్టణం 12వ వార్డు లో ఎమ్మెల్యే సతీమణి మహాలక్ష్మి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూచంపూడి మహేష్, మున్సిపల్ వార్డు కౌన్సిలర్ సలీమా ఖాతున్ గఫార్, వార్డు అధ్యక్షులు వేల్పుల ప్రసాద్, కారంపూడి విద్యాసాగర్ వేల్పుల ప్రసాద్, జొన్నలగడ్డ విజయ్ , అశోక్ రుద్రాక్షల, అప్పాచారి , టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి రఫీ, చల్లగుల్ల కృష్ణయ్య, మల్లూరి అంకం రాజు, టిఆర్ఎస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తో కలిసి పనిచేస్తాం :టిడిపి

**– రాందాస్ నాయక్ కు పూర్తి మద్దతు**



**ఏన్కూరు, నవంబర్ 13(మనం న్యూస్):** వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాలోతు రాందాస్ నాయక్ గెలుపుకు కలిసి పనిచేస్తామని టిడిపి మండల నాయకులు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. సోమవారం ఏన్కూరులోని కమ్మవారి కల్యాణ మండపంలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా నాయకులు తాళ్లూరి అప్పారావు, ఆరెం రామయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా కాంగ్రెస్, తెలుగుదేశం కలిసి పనిచేసేందుకు అంగీకరించినట్లు తెలిపారు. మండలంలోని టిడిపి కార్యకర్తలు అందరూ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు కొనకంచి రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, నాయకులు జనార్ధన్, తోట రాధాకృష్ణ, కోపెల రామారావు, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# మరో సారి ఆశీర్వదించండి..మంచి చేస్తా

.. పాలేరు బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి



**తిరుమలాయపాలెం, నవంబర్ 13(మనం న్యూస్):** తిరుమలాయపాలేం మండలంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం రోజున హస్నాబాద్, లక్ష్మీదేవిపల్లి తండా,మంగలిబండ తండా, సుద్ధవాగు తండ, ముజాయితీపురం, జల్లేపల్లి, జోగులపాడు, చంద్రు తండా గ్రామాల్లో బిఆరెస్ పాలేరు అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి విస్తతంగా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం ప్రజలకు అందించిన పథకాల గురించి వివరిస్తూ మరొక సారి కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో నన్ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా జరిగిన సభల్లో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రపంచంలో ఎక్కడా లేని పథకాలను రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, దళిత బంధు, బీసీ బంధు, కేసీఆర్ కిట్టు ఇలా ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేసిఆర్ కే దక్కిందన్నారు.బీఆర్ఎస్ ను మరోసారి అధికారంలోకి రాగానే మహిళలకు ప్రతినెల 3 వేల రూపాయకు అందిస్తామని, 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని, ఆసరా పింఛన్లను ఐదువేలకు, వికలాంగుల పింఛను 6వేలకు, రైతుబంధును 16 వేలకు, ఆరోగ్యశ్రీ గరిష్ఠ పరిమితిని 15 లక్షల రూపాయలకు పెంచుతామన్నారు.తెల్ల రేషన్ కార్డు గల ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందించడంతోపాటు ఐదు లక్షల రూపాయల బీమా వర్తింప చేస్తామన్నారు.ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి అసెంబ్లీకి పంపితే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సర్పంచులు, ఆలస్యం నాగేశ్వరరావు, బానోత్ రమేష్ వీరబోయిన మౌనిక శ్రీనివాస్, వాంకుడోత్ చీనా, నీరుడు దేవ భాగ్యమ్మ, భాష బోయిన శైలజ వీరన్న, మట్ట కరుణ శ్రీ కృష్ణారావు, ఎంపీటీసీలు, ధరావత్ శంకర్, రాయపాలెం సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు, మండల అధ్యక్షులు భాష బోయిన వీరన్న, ఉపాధ్యక్షులు ఆర్మీ రవి, గ్రామ శాఖ అధ్యక్షులు కొత్త వెంకన్న, పోలేపొంగు వెంకటేశ్వర్లు, పోలిపొంగు రామచంద్రు, జక్కుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## 14వ వార్డులో బిఆర్ఎస్ నేతల ప్రచారం



**సత్తుపల్లి టౌన్, నవంబర్ 13 ( మనం న్యూస్ )** :సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో 14వ వార్డులో ప్రచారం నిర్వహిస్తూ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య గెలుపు కోసం సండ్ర సతీమణి గడప గడపకు వెళ్లి కారు గుర్తుపై ఓటు వేసి సండ్ర వెంకట వీరయ్య ని గెలిపించాలని, రానున్న ఎన్నికల్లో కెసిఆర్ ప్రభుత్వానికి ప్రతి ఒక్క దళిత కుటుంబం అండగా నిలబడాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుపై ఓటు వేసి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరుకుంటూ, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీతో ఉపయోగపడే పథకాలు తెలియజేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మహేష్, టౌన్ ప్రెసిడెంట్ రఫీ ,కౌన్సిలర్స్, వార్డు అధ్యక్షులు, యూత్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు లో సండ్ర డోర్ టూ డోర్ ప్రచారం

.. బిఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు .. ప్రజలంతా అభివృద్ధి వైపే ఉన్నారు
.. ఓటు అడిగే హక్కు అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ కే ఉంది
.. రాబోయేది కేసీఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వమేః ఎమ్మెల్యే సండ్ర



**కల్లూరు నవంబర్ 13( మనం న్యూస్) :** జరగబోయే ఎన్నికల్లో గెలిచేది బి ఆర్ స్సే, ప్రజలకు సంక్షేమాన్ని, అభివృద్ధిని అందించేది బిఆర్ స్సే అంటూ సత్తుపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ శాసనసభ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని యన్ యస్ పి నందు డోర్ టూ డోర్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోఅభివృద్ధి కేవలం కేసీఅర్ తోనే సాధ్యమని, ఓట్ల కోసం రంగు రంగుల జెండాలతో మీ ఇళ్ళ ముందుకు వచ్చే నాయకులను ఇంత కాలం ఎక్కడ దాక్కున్నారోనని నిలదీయాలని అన్నారు. అభివృద్ధే తెలియని మీకు ఓటు అడిగే హక్కు లేదని ప్రశించాలని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ఏ మారుమూల గ్రామానికి వెళ్లిన జరిగిన అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందిన కుటుంబాలే ఉన్నాయని అన్నారు.జరిగిన అభివృద్ధిని నిర్భయంగా చెప్పలేకపోతే , అబద్ధం వూరంత చుట్టి వస్తుందని అన్నారు. ప్రతి బి అర్ ఎస్ కార్యకర్తలు,నాయకులు వారి వారి గ్రామాల్లో కార్య క్షేత్రంలో ఉండి సైనికుల్లా పనిచేయాలని విజ్ఞాప్తి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర సమక్షంలో పట్టణంలోని శాంతినగర్, మండలంలోని పెద్ద కోరుకొండి గ్రామాలకు చెందిన పలు కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు.ఎమ్మెల్యే సండ్ర బి అర్ ఎస్ కండువాలు కప్పి సాదరంగావారిని ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పట్టణ,మండల ప్రజా ప్రతినిధులు,ముఖ్య నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శాంతి నిలయంలో ఘనంగా దీపావళి సంబరాలు



**వైరా, నవంబర్ 13(మనం న్యూస్ ):** దీపావళి పండుగను పురస్కరించుకుని మానసిక వికలాంగుల శరణాలయం శాంతి నిలయం నందు మార్పు స్వచ్ఛంద అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత ఆదివారం దీపావళి సంబరాలను ఘనంగా నిర్వహించారు. గుడిమెట్ల రజిత మానసిక వికలాంగ పిల్లలతో కలిసి క్రాకర్సు కాల్చుతూ వారికి ఆత్మవిశ్వాసాన్ని, ఆనందాన్ని కల్పించారు. అనంతరం అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుడిమెట్ల రజిత మాట్లాడుతూ శాంతి నిలయంలోని మానసిక వికలాంగుల మధ్య దీపావళి పండుగను జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని, మానవ సేవే మాధవ సేవగా భావిస్తూ పండుగలను అనాథలు, దివ్యంగులు మధ్య జరుపుకోవడం వలన వారుకూడా ఆనందంగా జీవిస్తారని, ప్రతి ఒక్కరి జీవితంలో కష్టసుఖాలు ఉంటాయని వాటిని అధిగమించి సమాజానికి ఉపయోగపడే విధంగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుడిమెట్ల వెంకట రోషన్, శాంతి నిలయం నిర్వాహకులు సిస్టర్స్ ఆల్ ఫీ, ప్రేమ, మేరి, రోసాలియా, విద్యార్థులు సోను, కావ్య, నాగమణి, మేఘన, అంబిక, వెంకటలక్ష్మి, అనూష తదితరులు పాల్గొన్నారు.

# నిత్యం ప్రజాసమస్యలపై పోరాడే నన్ను ప్రజలు ఆశీర్వదించండి

–సిపిఎం అసెంబ్లీ అభ్యర్థి యర్రా.శ్రీకాంత్



**ఖమ్మం, నవంబర్ 13(మనం న్యూస్)ః** ఖమ్మంలో నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే నన్ను ఓటువేసి ప్రజలంతా ఆశీర్వదించాలని సీపీఎం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి యర్రా శ్రీకాంత్ కోరారు. ఖమ్మంలో ప్రశ్నించే గొంతుక సీపీఎంకే ఒట్టేయండి అన్ని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై. విక్రమ్ పిలుపునిచ్చారు.స్థానిక బైపాస్ రోడ్డులోని మెయిన్ కూరగాయల మార్కెట్ లో సీపీఎం టూ టౌన్, ఖానాపురం హవేలీ మండల కమిటీల ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరిగింది. సీపీఎం అభ్యర్థి యర్రా.శ్రీకాంత్ గారికి మార్కెట్ లో ఉన్న సీపీఎం నాయకులు,కార్యకర్తలు పూలవమాలలతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా యర్రా.శ్రీకాంత్ మాట్లాడుతూ ఖమ్మంలో రెండు కార్పొరేట్ శక్తులు ఎన్నికలలో డబ్బుతో గెలవాలని చూస్తున్నారని, వారు ఎప్పుడైన ప్రజా సమస్యలపై పోరాడేరా అన్ని ప్రజలు ఆలోచించి నిత్యం ప్రజల కోసం కార్మికుల కోసం పనిచేస్తున్న నన్ను గెలిపించాలని కోరారు.నేను సామాన్యుడిని అన్ని గత 35 సంవత్సరాలుగా కార్మిక ఉద్యమంలో వారి సమస్యలపై పోరాడుతూ,ఎప్పుడు ఎవరికి ఏ సమస్య వచ్చినా నేను మీకు అందుబాటులో ఉంటానని తెలియజేశారు.గత నలభై ఐదు సంవత్సరాల నుంచి సిపిఎం పార్టీలో ఉంటూనే అనేక పోరాటాలు ప్రజల సమస్యల కోసం కృషి చేశానని తెలిపారు.అందుకనే ఈ ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థిగా నేను పోటీ చేస్తున్నానని,నన్ను గెలిపిస్తే అసెంబ్లీ వేదికగా ప్రజా సమస్యలపై పోరాడుతానని,కావున మీరందరూ నాకు ఓట్లు వేసి గెలిపించగలరని ప్రజలను కోరారు.ఖమ్మంలో ప్రశ్నించే గొంతుక సీపీఎంకే ఒట్టేయండి అన్ని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఎం టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల.సుదర్శన్,హవేలీ మండల కార్యదర్శి దొంగల.తిరుపతిరావు, ఆయా మండలాల నాయకులు పిన్నిటి. రమ్య,సత్తెనపల్లి.శ్రీను, అమరావతి,నర్రా.రమేష్,జే.వెంకన్నబాబు, భూక్యా. ఉపేందర్ నాయక్, యమ్.డి.గౌస్,సి.యచ్. భద్రం, షేక్. హుస్సేన్, పకిర్ సాబ్,బి.ముత్తయ్య, వీరప్ప, స్వామి, లక్ష్మయ్య,గుమ్మడి. బిక్షం,నరపోగు. నాగేశ్వరరావు,వెంకటేశ్వర్లు,తిప్పతి.నర్సింహా, నెలుట్ల.వెంకన్న,పోతురాజు. వెంకటి,జెట్ల .ఆనందరావు, తోట.నాగరాజు, కుర్రి.వెంకటస్వామి, పెద్ది.నగయ్య, దనియకుల.నాగేశ్వరరావు, బొడేపుడి.వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## 8వ వార్డులో బిఆర్ఎస్ నేతల ప్రచారం



**సత్తుపల్లి టౌన్, నవంబర్ 13 ( మనం న్యూస్ ) :** సత్తుపల్లి పట్టణం, ఎన్టీఆర్ నగర్ 8వార్డు లో సత్తుపల్లి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య గెలుపు కోసం గడపగడపకు వెళ్లి గ్రామస్తులను కలిసి, కారు గుర్తుపై ఓటు వేసి సండ్ర వెంకట వీరయ్య ని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ చందపాషా బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సిపిఐ(ఎం)కు ఓట్లు వేసి జీవితాల్లో వెలుగులు నింపండి ....

పార్టీ సింబల్ తో ముగ్గులు వేసి ఎన్నికల ప్రచారం....
ఐద్వా వైరా పట్టణ కార్యదర్శి గుడిమెట్ల రజిత




**వైరా, నవంబర్ 13(మనం న్యూస్ ):** సిపిఐ(ఎం) పార్టీకి ఓట్లు వేసి మహిళల జీవితాల్లో వెలుగులు నింపాలని ఐద్వా వైరా పట్టణ కార్యదర్శి గుడిమెట్ల రజిత విజ్ఞప్తి చేశారు. దీపావళి రోజున సిపిఐ(ఎం) వైరా అసెంబ్లీ అభ్యర్థి భూక్యా వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ పార్టీ సింబల్ తో ఆమె ముగ్గులు వేసి వినూత్నంగా ప్రచారం చేశారు. ఒకవైపు సిపిఐ(ఎం) పార్టీకి ఓట్లు వేయాలని, మరోవైపు దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ సుత్తికొండవలి నక్షత్రం సింబల్ తో గుడిమెట్ల రజిత వేసిన ముగ్గు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నది.పలువురి ప్రశంసలు అందుకున్నది.

## ఐదు నామినేషన్లు తిరస్కరణ

**మధిర,నవంబర్ 13(మనం న్యూస్):** మధిర అసెంబ్లీ స్థానానికి ఎమ్మెల్యేగా దాఖలైన నామినేషన్ పత్రాలను అధికారులు సోమవారం పరిశీలించారు. నామినేషన్ దాఖలు చేసిన వారిలో సరైన పత్రాలు సమర్పించకపోవడంతో, కొన్ని కారణాలతో తిరస్కరించారు. ఈ మేరకు ఎన్నికల అధికారులు అధికారికంగా ప్రకటించారు.

## టిడిపి నాయకులు చేకూరి శేఖర్ బాబుకు పితృవియోగం



**మధిర,నవంబర్13 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహన కార్యదర్శి చేకూరి శేఖర్ బాబు తండ్రి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చేకూరి కిషోర్ బాబు (80) ఆదివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందినారు. జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే మధిర అభ్యర్థి లింగాల కమల్ రాజు కిషోర్ బాబు ప్రార్దేవ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# సీతారామ ప్రాజెక్టుతో ఉమ్మడి జిల్లా సస్యశ్యామలం

**– 24 గంటలు నాణ్యమైన కరెంట్ ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ**
**– అభ్యర్థుల గుణం, వారి పార్టీల చరిత్ర చూసి ఓటెయ్యాలి**
**– ధరణితో గోల్‌మాల్‌కు ఆస్కారం లేదు**
**– దమ్మపేట ప్రజాఆశీర్వాద సభలో సిఎం కేసీఆర్**
**– భద్రాద్రి జిల్లాలో రెండు చోట్లా సభలు సక్సెస్**




**దమ్మపేట, నవంబర్ 13(మనం న్యూస్):** సీతారామ ప్రాజెకు నిర్మాణంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం అవుతుందని సిఎం కేసీఆర్ పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు కట్టాలని ఏ కాంగ్రెస్ నేతా ఆలోచన చేయలేదు. తమ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటికే దీని నిర్మాణం 70 శాతం పూర్తయింది. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం అవుతుందని కేసీఆర్ పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా అశ్వారావుపేట బిఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ దమ్మపేట మండలం మల్లారం గ్రామంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో సిఎం కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఎన్నికలు వస్తూ ఉంటాయి, పోతూ ఉంటాయి, ఆలోచించి ఓటెయ్యాలని ప్రజలను కోరారు. అభ్యర్థుల మంచి చెడుతో పాటు వారి గుణం గురించి ఆలోచించాలి. అంతేగాకుండా అభ్యర్థుల వెనుక ఉన్న పార్టీల చరిత్ర చూడాలి. అధికార మిస్తే వారు చేసే పనులేంటి, పేదల పట్ల, రైతుల పట్ల వారి వైఖరి ఏంటనేది ఆలోచించి ఓటెయ్యాలని కోరారు.

**24 గంటలు కరెంట్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ**

దేశంలో 24 గంటల పాటు నాణ్యమైన కరెంట్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని కేసీఆర్ పేర్కొన్నారు. 24 గంటలు కరెంటు కావాలి అంటే కారు గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. మూడు గంటల కరెంటు సరిపోతుందని, అలాగే ధరణి ఎత్తివేస్తామని కాంగ్రెస్ వాళ్లు చెబుతున్నారని, వారి మాటల్ని ఆలోచించాలన్నారు. ధరణిని ఎత్తివేస్తే రైతుబంధు ఎలా పంపిణీ చేస్తారని ప్రశ్నించారు. తిరిగి తహశీల్దార్ కార్యాలయాల్లో లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. వారు ఎన్ని మాటలు చెప్పినా వారి గెలిచేది లేదు చచ్చేది లేదని ఎద్దేవా చేశారు. అశ్వారావుపేట ఎంఎల్ఏ, బిఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు చాలా మంచి వ్యక్తి అని, వివాదాలకు దూరంగా ఉంటాడని, నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆయన హర్నిశలు కృషి చేస్తాడని, అలాంటి వ్యక్తికి మరొకసారి ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.

**అశ్వారావుపేట అభివృద్ధి గురించి ఆలోచించాలి : మెచ్చా**

తెలంగాణ ఏర్పడకముందు అశ్వారావుపేట ప్రాంతం ఏ విధంగా ఉందో, రాష్ట్రం వచ్చాక నియోజకవర్గం ఏయే రంగాల్లో ఎంత పురోగభివృద్ధి సాధించిందో ప్రజలు ఆలోచించాలని ఎంఎల్ఏ, బిఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు కోరారు. మల్లారంలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడుతూ సభకు వచ్చిన ప్రజానీకాన్ని చూసిన తర్వాత చెప్పలేనంత ఆనందంగా ఉందన్నారు.

**పలువురు బిఆర్ఎస్‌లో చేరిక**

వేలాది మంది సభకు రావడంతో బిఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త జోష్ కనిపించింది. ఈ సభలో కేసీఆర్ సమక్షంలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, ములకలపల్లి జడ్పిటిసి సన్నం నాగమణి, నాయకులు వగ్గెల పూజ, భూక్య ప్రసాద్ టిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. సీఎం కేసీఆర్ స్వయంగా కండువాలు కప్పి బిఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో మొదటిసారి సిఎం రావడంతో భారీగా స్వాగతం పలికారు. అనుకున్న దానికంటే ఎక్కువ సంఖ్యలోనే జనం రావడంతో సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది.

**అలరించిన ధూంధాం..**

తెలంగాణ అంటేనే ఆటా, పాట. అందుకు తగ్గట్లుగానే బీఆర్ఎస్ సాంస్కృతిక విభాగం ఏర్పాటు చేసిన ధూంధాం కార్యక్రమం అలరించింది. గాయని మధుప్రియ పాడిన పాటలకు యువకులు గులాబీ జెండాలు చేతబట్టి ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అశ్వారావుపేట నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి ఉప్పల వెంకటరమణ . రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథిరెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, మధుసూదనాచారి, రైతుబంధు జిల్లా సమితి అధ్యక్షులు రావు జోగేశ్వరరావు, జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, దొడ్డకుల రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# శీనన్న పక్కా లోకల్...!

**– జిల్లాలోనే పుట్టి పెరిగా... ఎంపీగా గెలిచింది ఇక్కడే...**
**– ఎమ్మెల్యేగా గెలవబోయేది ఇక్కడే....**
**– రాజకీయ లబ్దికోసం తిరిగి వస్తే లోకల్ ఎలా అవుతాడు**
**– ఖమ్మం రూరల్ మండల ఎన్నికల ప్రచారంలో పొంగులేటి**

**ఖమ్మం రూరల్, నవంబర్ 13(మనం న్యూస్):** శీనన్నగా మీ అందరికీ సుపరిచితుడిని అయిన నేను.... ఖమ్మంజిల్లాలోనే పుట్టి పెరిగా...రాజకీయాలను కూడా ఇక్కడ నుంచి మొదలుపెట్టి ఖమ్మం ఎంపీగా మీ దీవెనలతో గెలిచా.... ఇప్పుడు జరగబోయే ఎన్నికల్లో కూడా మీ ఆశీస్సులు... దీవెనెలతో ఎమ్మెల్యేగా నేను గెలవబోయేది కూడా ఇక్కడే .... అతని లాగా ఇక్కడ పుట్టి ఎక్కడో స్థిరపడి... రాజకీయ లబ్ధికోసం తిరిగి రాలేదు... అలాంటి వ్యక్తి లోకల్ ఎలా అవుతాడు... ఓడిపోతే మళ్ళీ తట్టబుట్ట సర్దుకుని తిరిగి హైదరాబాద్ కే వెళ్తాడంటూ కందాల ఉపేందర్ పై పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఘాటు విమర్శలు చేశారు. ఖమ్మం రూరల్ మండలంలోని గుర్రాల పాడు, చిన్న వెంకటగిరి, గుదిమళ్ల పంచాయితీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి చోటా స్థానికులు పొంగులేటి పూలతో, కోలాట నృత్యాలతో, డప్పు చప్పుళ్లతో ఘనస్వాగతం పలికారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను వివరిస్తూ... ప్రజలకు అభివాదం చేస్తూ పొంగులేటి ముందుకు సాగారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గానికి ఏం చేశాడో... మళ్లీ గెలిస్తే ఏం చేయబోతాడో చెప్పకుండా స్థానికుడు, స్థానికేతరుడు అనే వివాదానికి తెరలేపింది కందాలనేనని గుర్తు చేశారు. ఎక్కడో డబ్బులు సంపాదించుకుని తాను ఇక్కడకు రాలేదని ఇక్కడే పుట్టి పెరిగి రాజకీయాల్లోకి వచ్చానని ఈ విషయం ఉమ్మడి ఖమ్మంజిల్లా యావత్తు ప్రజానీకానికి తెలుసునన్నారు. ఇందిరమ్మ రాజ్యం కోసం హస్తం గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దినేని బేబి స్వర్ణకుమారి, రాయల నాగేశ్వరరావు, మద్ది శ్రీనివాస రెడ్డి, ధరావత్ రామ్మూర్తి నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు కల్లెం వెంకట్ రెడ్డి, బైరు హరినాథ్ బాబు, మద్ది మల్లా రెడ్డి, కన్నెటి వెంకన్న, గోనె భుజంగ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, బొల్లం వెంకన్న, మెండె వెంకటేష్ యాదవ్, భద్రకాళి, రానేరు మురళి, పేరం శ్రీను, వెంకటేశ్వర్లు, మహేష్, సీపీఐ నాయకులు మహ్మద్ మౌలానా తదితరులున్నారు.

# గడపగడపకు వెళుతూ.. జనంతో మమేకమవుతూ..

**– పొంగులేటి కుటుంబ సభ్యులు..ఆ ఐదుగురి ముమ్మర పర్యటన – నేలకొండపల్లిలో విస్తృత ప్రచారం**









**నేలకొండపల్లి, నవంబర్ 13(మనం న్యూస్):** పాలేరు కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆకాంక్షిస్తూ ఆయన కుటుంబ సభ్యులు సోమవారం నేలకొండపల్లిలో వేర్వేరుగా ముమ్మర ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి, కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను వివరించి.. హస్తం గుర్తుపై ఓటేయాలని కోరారు. ప్రజల నుంచి వీరికి అపూర్వ స్పందన లభించింది.

**ప్రసాద్ రెడ్డి, శ్రీలక్ష్మి దంపతులు..**

ప్రజలందరికీ మీ శీనన్న అండగా నిలుస్తారని, బీఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేలా ఘన విజయం అందిద్దామని ఆయన సోదరుడు, కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. సమస్యలన్నీ పరిష్కరించుకుందాం అని తెలిపారు. ఈయన సతీమణి శ్రీలక్ష్మి ప్రచారం చేస్తూ..పక్కా ఇళ్లు, అన్ని కుటుంబాలకు భరోసా కాంగ్రెస్ తోనే సాధ్యమని అన్నారు.

**పతి కోసం సతి..:**

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సతీమణి మాధురి.. అందరినీ పలకరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. పాలేరు రూపురేఖలు మారాలంటే పొంగులేటికి పట్టం కట్టాలని కోరారు.

**ఓపికగా వివరిస్తూ హర్ష ముందుకు..:**

కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ప్రజలకు పొంగులేటి తనయుడు హర్ష రెడ్డి సవివరంగా వివరించారు. యువకులను ఉత్సాహ పరుస్తూ..వృద్ధుల సమస్యలు ఓపికగా వింటూ ముందుకు కదిలారు. అండగా ఉంటామని అభయం ఇచ్చారు.

**హర్షన్న వెంటే.. లోహిత్ తమ్ముడు..:**

పొంగులేటి హర్ష రెడ్డి గడపగడపకు తిరుగుతూ ప్రచారం చేయగా.. ప్రసాద్ రెడ్డి కుమారుడు లోహిత్ రెడ్డి కూడా.. వెంట తిరిగారు. హర్షన్నకు తోడుగా తన వంతుగా.. జనంలో మమేకమయ్యారు.

# అత్యధిక నిధులు మంజూరు చేశా

**అభివృద్ధిలో ముందు వరుసలో నిలిపిన**
**కోయ చలక, రేగులచలక గ్రామంలో పువ్వాడ రోడ్ షో**



**రఘునాథపాలెం, నవంబర్ 13(మనం న్యూస్):** ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలం కోయచలక, రేగులచలక గ్రామంలో ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2009లో ఇక్కడ తుమ్మల ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మండలానికి చేసింది ఏమీ లేదన్నారు. తాను 2014లో ఎమ్మెల్యేగా గెలిచిన నాడు కనీసం ఒక గ్రామం నుండి ఒక గ్రామం కు సరైన రోడ్డు మార్గం కూడా లేకుండా ఉండేదన్నారు. రఘునాథపాలెం మండలాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో సిడిపి నిధుల నుండి సింహ భాగంలో నిధులు ప్రతి ఏడాది మంజూరు చేసి మట్టి రోడ్డు రహిత గ్రామాలుగా తీర్చిదిద్దానన్నారు. మండలానికి ఒక స్వరూపాన్ని ఇవ్వాలని ఎంత తపన పడ్డానో మీకు తెలుసు.. మీ కోరిక మేరకే, మీ విజ్ఞప్తి మేరకు అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ లు, తాగునీరు అందించామన్నారు. గ్రామాల్లో రైతులకు బిఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న నిరంతర నాణ్యమైన 24 గంటల ఉచిత విద్యుత్, వృద్ధ, రైతు బంధు, రైతు భీమా వికలాంగుల, వితంతు పెన్షన్లు, గృహలక్ష్మీ ఇలా అనేక పథకాలు ప్రతి గడపకు అందేలా చర్యలు తీసుకున్నానని గుర్తు చేశారు. మండలంలో ప్రతి గ్రామానికి హై మాస్ట్ లైట్స్, సీసీ రోడ్లు, సీసీ డ్రెయిన్లు, డొంక రోడ్ల విస్తరణ.. అభివృద్ధి చేసుకున్నామన్నారు. రైతులకు 3గంటల విద్యుత్ చాలని కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అంటున్నాడు.. రైతులకు 3గంటలు సరిపోతదా.. 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కాపాడుకుందామా.. లేకా సంపుకుందామా..? ప్రజలు ఆలోచన చేయాలన్నారు. ఇక్కడ నాపై అధర్మ పోరాటం కొనసాగుతోంది.. నాపై గెలవలేక తప్పుడు మార్గంలో వెళ్తూ నా నామినేషన్ ను తిరస్కరించాలని చెయ్యని ప్రయత్నం లేదన్నారు.అభివృద్ధిని అడ్డుకోవాలని దుష్ట శక్తులు విశ్వప్రయత్నాలు చేస్తున్నారని, వాటన్నిటికీ తగిన సమాధానం చెప్పాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు.గ్రామాల సర్పంచ్ లు, ఎంపిటిసి లు, వార్డు సభ్యులు, గ్రామ కమిటీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏ నాడైనా ఒక్క మజీద్‌కూ రంగులు వేయించావా

**ఆత్మీయ సమ్మేళనంలో ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ..**



**ఖమ్మం, నవంబర్ 13(మనం న్యూస్):** ఖమ్మం ముస్లిం సమాజంపై ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వర రావు దొంగ ప్రేమలు ఒలకబొస్తున్నాడని, ఏనాడైనా నువ్వు ఒక్క మజీద్‌కు కనీసం రంగులు వేయించావా అని ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ ప్రశ్నించారు. ఖమ్మం ముస్తఫా నగర్ నందు 22, 23వ డివిజన్ కార్పొరేటర్లు మక్బూల్, పల్లా రోజ్ లీన, అమరగాని వెంకన్న అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఖమ్మం బిఆర్ ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు.ముస్లిం సోదరుల మీద దొంగ ప్రేమలు వలకబొస్తు తిరుగుతున్నారని, టోపీలు పెట్టుకుని తిరిగితే నిన్ను ఆదరిస్తారా.. ఏనాడైనా ఖమ్మం నగరంలో ఒక్క మజిద్ ను అభివృద్ధి చేశావా.. మజిద్ లకు ప్రహరీలు కట్టించినవా.. కనీసం రంగుకు వేయించవా.. ముస్లిం సోదర, సోదరీమణులు ఆలోచించాలన్నారు. పేద ముస్లిం ఇంట్లో పెళ్ళిళ్ళు అయితే వారి ఇంటికే వెళ్లి షాది ముబారక్ చెక్కులు అందజేసిన విషయం అందరికి తెలుసు.. ముస్లింల కోసం ప్రత్యేకంగా రూ. 4 కోట్లతో రెండు ఎకరాల సువిశాలమైన స్థలంలో షాదిఖన ను నిర్మిస్తున్నామని, అతి త్వరలో అది మీకు అందుబాటులోకి వస్తుందని అన్నారు. ఇది నిజమా కదా ముస్లిం సమాజం నిజానిజాలు తెలుసుకుని నన్ను ఆదరించాలని కోరారు. మీ అజయ్ అన్న ఎమ్మెల్యే గా ఉంటే ఇలాంటి అనేక పనులు మీ కోసం చేసే అవకాశం ఉంటుందని, కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల ను గెలిపిస్తే మిమ్మలని కనీసం పలకరించేందుకు కూడా వారికి సమయం ఉండదు.. అసలు ఇక్కడే ఉండరు.. గండుగులపల్లి పోతారు తస్మాత్ జాగ్రత్త అని సూచించారు. ముస్లిం కుటుంబాల సంక్షేమం, అభివృద్ధిని కాంక్షించి వారి కష్టాల్లో అండగా ఉన్నది నేను.. అది ముస్లిం సమాజం అందరికీ తెలుసు అని స్పష్టం చేశారు. ఖమ్మం నగరం లో అన్ని ప్రధాన రహదారులు విస్తరించి అభివృద్ధి చేశామని పేర్కొన్నారు .ఒకప్పుడు ఇదే ముస్తఫా నగర్ నందు ఒక బస్ వెళ్తే ఇంకో బస్ వెళ్ళేది కాదు, నేడు విశాలమైన రోడ్లు విస్తరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు. నేడు ప్రజల ఆహ్లాదం, ఆరోగ్యం కోసం పార్కులు తీసుకువచ్చినం, ఓపెన్ జిమ్ లు తెచ్చినం, అన్ని గల్లీలో వెతికి మరీ వైట్ టాప్ రోడ్లు వేసినం.. సైడ్ డ్రెయిన్లు వేసినం ఇలా ప్రజలకు కావలసిన అన్ని సదుపాయాలు కల్పించడం జరిగింది అన్నారు. తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో తుమ్మల మంత్రి గా ఉన్నపుడు లకారాన్ని మురికి కూపంలా చేశారు.. మంచినీళ్ళు పారే గోళ్ళపాడు ఛానల్ నీ హయంలో మురుగు పారలేదా అని ప్రశ్నించారు. నేను మంత్రిగా అయినాక కేసీఆర్ చొరవతో ఖమ్మం నగరంలో లకారం ట్యాంక్ బండ్ ను అద్భుతంగా తీర్చిదిద్దినం.. గోళ్ళపాడు ను అభివృద్ధి చేసి సుందరీకరణ చేశామని చెప్పారు. కేసీఅర్ లేకుంటే మనకు ఇన్ని కోట్ల నిధులు వచ్చేవా అని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ఖమ్మం అభివృద్ధి మొత్తం నేనే చేశానని చెప్పడం చూస్తుంటే.. పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారని అనిపిస్తుందన్నారు. అభివృద్ధి ప్రదాత ఎవరు.. అభివృద్ధి నిరోధకుడు ఎవరు గమనించి మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, టౌన్ ప్రెసిడెంట్ పగడాల నాగరాజు, ఇల్లియాస్, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు తాజ్ ఉద్దీన్, ఇస్సాక్, శంషుద్దిన్, అల్లం దుర్గా రావు, రెహమాన్, సిద్దా సాహెబ్, షకీన, వరద నర్సింహారావు, వేముల శ్రీనివాస్, నర్సింహారావు, జమల్, లాలా, మోహమ్మద్ అలీ, ఝాన్సీ, జయప్రకాష్, అజ్జు, కరిముల్లా తదితరులు ఉన్నారు.



# ఖమ్మం ఎన్నికలపై పందేలు కాస్తున్నారు...

**మద్దతుగా నిలిచిన టిడిపి శ్రేణులకు ధన్యవాదాలు**
**ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు**

**ఖమ్మం, నవంబర్ 13(మనం బ్యూరో):** నా రాజకీయ జీవితం లో ఇంత రసవత్తర పోటీ, ఇంత కసి, పట్టుదల ఉన్న ఎన్నికలు చూడలేదు. రాష్ట్రం అంతా ఓ పక్క, ఖమ్మం జిల్లా ఓ పక్క. పొరుగు రాష్ట్రం భీమవరం లో ఖమ్మం ఎన్నికలపై పందాలు కాస్తున్నారు.....పందాలు మంచి సంస్కృతి కాదని ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్స్‌లో సోమవారం జరిగిన నియోజకవర్గ సమన్వయ సమావేశం లో తుమ్మల మాట్లాడారు. ఖమ్మం పాలేరు పై వందల కోట్లు కుమ్మరించి నాయకులను అధికార పార్టీ కొనుగోళ్లు చేస్తోందని, నన్ను.. పొంగులేటి నీ ఓడించాలని అధికార యంత్రాంగం అంతా వాడుతున్నారని విమర్శించారు. రెండు వందల కోట్ల కు పైగా భీమవరం లో పందాలు కడుతున్నారంటే మీ పాలన పనై పోయిందన్నారు. మీ అరాచకాలు చక్ర వడ్డీ తో సహా తిరిగి చెల్లిస్తామన్నారు. మణులు మాణిక్యాలు అడగలే, ఖమ్మం జిల్లా ఆత్మ గౌరవం ముఖ్యమని అన్నారు. ఖమ్మం పౌరుషాల గడ్డ...నలబై ఏళ్ల రాజకీయ జీవితం మీ పరువు ప్రతిష్ట కోసం పనిచేసా, మత విద్వేషాలు లేకుండా భారత్ జోడో యాత్ర తో దేశం ఐక్యం చేసిన రాహుల్ గాంధీ నాయకత్వం కు మద్దతుగా నిలవాలన్నారు. ఈ ఎన్నికల్లో తనకు మద్దతు గా నిలిచిన తెలుగుదేశం శ్రేణులకు ధన్య వాదాలు తెలుపుతున్నానన్నారు. గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్య శ్యామలం కోసం నాడు టీడీపి నుంచి టీ.అర్.ఎస్ పార్టీలో చేరానన్నారు. టీ.అర్.ఎస్ ఎమ్మెల్యే లు గత ఎన్నికల్లో ఎందుకు ఓడి పోయారో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నీ అడిగితే చెబుతారన్నారు. చారిత్రకమైన ఈ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది స్థానాల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలన్నారు. ఖమ్మం లో అరాచక అవినీతి అక్రమ కేసులు లేకుండా ప్రశాంత ఖమ్మం కోసం కాంగ్రెస్ పార్టీ నే గెలిపించాలని కోరారు.

**కేసీఆర్ పాపం పండింది : కూనంనేని**

కేసీఆర్ పాపం పండిందని, పాపం లో పాలు పంచుకున్న వారు భాద్యులవుతారని, ఖమ్మం లో తుమ్మల నాగేశ్వరరావు గెలుపు కోసం సీపీఐ శ్రేణులు ఐక్యం గా పనిచేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. పొత్తు ధర్మం కోసం కాంగ్రెస్ పార్టీ కి సీపీఐ కట్టుబడి పనిచేయాలన్నారు. తమకు వ్యక్తులు ముఖ్యం కాదని, పార్టీ ముఖ్యమని, కొత్తగూడెం లో నా గెలుపు కోసం తుమ్మల పొంగులేటి ప్రచారం చేస్తూన్నారని అన్నారు. బీ.అర్.ఎస్ ప్రభుత్వం పోవడం ఖాయమని, కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయమని అన్నారు. సీపీఐ మద్దతు తో కాంగ్రెస్ 70 స్థానాల్లో విజయం సాధించబోతోందన్నారు.

# 10వ డివిజన్ లో పువ్వాడ రోడ్ షో



**ఖమ్మం, నవంబర్ 13(మనం న్యూస్):** ఖమ్మం నగరం 10వ డివిజన్ నందు ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ రోడ్ షో నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున జై తెలంగాణ.. జై అజయ్ అన్నా.. అంటు నినాదాలు చేస్తూ.. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేస్తూ ముందుకు కదిలారు. ఖమ్మంలో తాను చేసిన అభివృద్ధి చూసి ఓర్వలేక ఓటమి భయంతో ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి నా నామినేషన్ ను తిరస్కరించాలని ప్రెస్ మీట్ పెట్టీ మరి పోరాడుతున్నాడని అన్నారు. నాపై ధర్మ పోరాటం చేయాల్సిన వ్యక్తి వెన్నుపోటు పొడవాలని చుసున్నాడని ధ్వజమెత్తారు. గడచిన 40ఏళ్ళలో ఆయన చేసిన నీచమైన రాజకీయాలు ఇంకా కొనసాగిస్తూనే ఉన్నారని దమ్ముంటే ధర్మ పోరాటం చేయాలని హితువు పలికారు. ఎవరెన్ని కుట్రలు చేసినా, ఎన్ని మోసాలు చేసిన చివరికి ధర్మమే గెలుస్తుందని గుర్తుంచుకోవాలన్నారు. తానెప్పుడూ ధర్మం వైపే నిలబడతానని, ధర్మమే నన్ను గెలుపిస్తుందని అన్నారు. తాను ఇక్కడ చేసిన మంచిని ప్రతి ఒక్కరికీ చెప్పి ఓట్లు అడుగుతుంటే కాంగ్రెస్ అభ్యర్థి మాత్రం నన్ను, నా నామినేషన్ ను రిజెక్ట్ చేయాలని చాలా కష్టపడుతున్నాడు అని అన్నారు. ఇక్కడ అభివృద్ధి చేసింది ఎవరు.. చేసేది ఎవరో ప్రజలకు బాగా తెలుసు.. వాళ్లకు నాకు ఉన్న అభిమానమే నన్ను విజయ తీరాలకు చేర్చుతుందని, అది చూసి తట్టుకోలేకే ఇలాంటి గోబెల్స్ ప్రచారం చేసి గెలవాలని అని చూస్తున్నారని విమర్శించారు. ఖమ్మం ప్రజలు మళ్ళీ నన్ను ఆశీర్వదించి కారు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నానన్నారు.

# బీఎస్పీ గెలుపు ప్రజల నిర్ణయం

## బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్

**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 13 (మనంప్రతినిధి) :** కుట్రలు, కుతంత్రాలతో అడుగడుగునా బీఎస్పీ గెలుపును అడ్డుకోవాలని చూస్తున్నారని కానీ బీఎస్పీ గెలుపుని ప్రజలు ఎప్పుడో నిర్ణయించారని పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్ అన్నారు. మన కామేష్-మన కొత్తగూడెం కార్యక్రమంలో భాగంగా పాల్వంచ పట్టణంలోని బొల్లోరి గూడెం, గట్టాయిగూడెం, కొమ్ముగూడెం,అంబేద్కర్ సెంటర్,ఇందిరా నగర్ కాలనీ,హమాలీ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో రాజకీయాలకు వచ్చినప్పుడే కుల అహంకారంతో ఎన్నో రకాల ఇబ్బందులను ఎదుర్కొన్నానని తెలిపారు.ప్రజలకు సేవ చేయాలంటే దృఢ సంకల్పం గుండె ధైర్యం ఉండాలని అవి రెండు పుష్కలంగా ఉన్నాయని స్పష్టం చేశారు.గెలిస్తే పదవిని అనుభవించి,ఓడిపోతే ప్రజలకు మొఖం కూడా చూపించకుండా తప్పించుకు తిరిగే నాయకుడిని కాదని అన్నారు.గెలిచిన ఓడిన ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ముందుకు సాగుతానని స్పష్టం చేశారు.గెలుపు ఓటములు ఒక ఒకరిద్దరు నిర్ణయించేవి కావని అది ప్రజా నిర్ణయం అని అన్నారు



ప్రజల నిర్ణయాన్ని శిరసావహిస్తూ ముందుకు సాగాలని అన్నారు.శకొత్తగూడెం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలంటే దానికి తగ్గ ప్రణాళికలు ఉండాలని తెలిపారు.నియోజకవర్గ ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ ముందుకు సాగడమే తన ధ్యేయమన్నారు.రానున్న ఎన్నికల్లో బీఎస్పీకి మద్దతు ఇచ్చి ఏనుగు గుర్తుకే ఓటు వేయాలని కోరారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్,అసెంబ్లీ మహిళ అధ్యక్షురాలు కేతినీ కుమారి,కోలా మల్లికా, వసుంధర, మర్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారం లో పాల్గొన్న ఎమ్మెల్యే వీరయ్య

**భద్రాచలం, నవంబర్ 13 ( మనం న్యూస్ ) :** అసెంబ్లీ ఎన్నికలకు జరుగుతున్న ప్రచారంలో భాగంగా యూత్ అసెంబ్లీ అధ్యక్షులు చింతరాల సుధీర్, ప్రదీప్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఇంటింటి ప్రచార కార్యక్రమనికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు పోదెం వీరయ్య విచ్చేసి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 6 గ్యారంటీ కచ్చితంగా అమలు చేస్తాం అని పథకాలను 141 బూతులో ప్రజలకు వివరించడం జరిగింది . ఈ కార్యక్రమంలోటీ పీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్ ఎస్సీ సెల్ చైర్మన్ చింతిరాల రవి, భోగాల శ్రీనివాస రెడ్డి, బ్లాక్ ప్రెసిడెంట్ సతీష్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు రాంప్రసాద్, ఎన్ ఎస్ యు ఐ డివిజన్ అధ్యక్షుడు.సరెళ్ళ వెంకటేష్. బంధం శ్రీనివాస్ గౌడ్.కొమ్మనానపల్లీ వెంకట రమణగారు.ఆది నారాయణ. టీవీ .యూత్ కాంగ్రెస్ టౌన్ వైస్



ప్రెసిడెంట్ శ్యామ్. ఏసురెడ్డి .కొత్త మహేష్ టిడిపి నాయకులు.కుంచాల రాజారాం .అజీమ్, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# వార్డు కౌన్సిలర్ల చుట్టూ కొత్తగూడెం రాజకీయం ఎందుకు ?

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ అధికార ప్రతినిధి జెవిఎస్ చౌదరి
- బిఆర్ఎస్ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదా?
- బ్లాక్ మెయిల్ రాజకీయాలకు తలొగ్గాలా?
- ఎంపి వద్దిరాజు ఎంఎల్ఏ వనమా ప్రజల్లోకి వెళ్లే ప్రణాళిక రచించాలి

**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 13 (మనంప్రతినిధి):** కొత్తగూడెం రాజకీయం మొత్తం కొత్తగూడెం మున్సిపల్ కౌన్సిలర్ల చుట్టూ తిరుగుతోందా? వారికెందుకు అంత ప్రాధాన్యత ఇస్తున్నారు? కౌన్సిలర్ల బ్లాక్ మెయిల్ రాజకీయాలకు తలొగ్గితే భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెంలో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని భద్రాద్రి కొత్తగూడెం బిఆర్ఎస్ జిల్లా ప్రతినిధి జెవిఎస్ చౌదరి సోషల్ మీడియాలో ఒక సంచలన వీడియో విడుదల చేశారు. కొత్తగూడెం మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు కొద్ది రోజుల క్రితం తమను ఎంఎల్ఎ వనమా తనయుడు వనమా రాఘవ దూషించాడని, ఆ మాటలు కొందరు విని తమకు చెప్పారని ఆరోపించిన నాటినుండి మున్సిపల్ కౌన్సిలర్ల చుట్టూ రాజకీయం తిరుగుతోందని చెప్పుకోవచ్చు. అనంతరం కొత్తగూడెం నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జ్ ఎంపి వద్దిరాజు రవిచంద్ర కౌన్సిలర్లతో "సంప్రదింపు"లు



జరిపి పరిస్థితిని చక్కదిద్దారు. అప్పటి నుండి కౌన్సిలర్లకు ఎందుకు అంత ప్రాధాన్యత ఇస్తున్నారని, ఎంపి, ఎంఎల్ఎ లు అనుసరిస్తున్న తీరు వలన చుట్టు పక్కల ఉన్న సర్పంచులు, ఎంపిటిసిలు, జెడ్పీటీసీలు కార్యకర్తలు అందరూ మనోవేదనకు గురవుతున్నారని, బిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి జెవిఎస్ చౌదరి వ్యాఖ్యానించారు. వార్డు కౌన్సిలర్లు బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నారని, వీరి బ్లాక్ మెయిల్ రాజకీయాలకు ఎంపి వద్దిరాజు, ఎంఎల్ఎ వనమాలు పూర్తి స్థాయిలో వారికి లొంగి ప్రవర్తిస్తున్నారని, ఇలాంటి చర్యల వలన సామాన్య కార్యకర్తలకు ఎలాంటి సందేశం వెళు తుందని జెవిఎస్ చౌదరి ప్రశ్నించారు. ఎంపి వద్దిరాజు రవిచంద్ర కొత్తగూడెం వస్తే వార్డు కౌన్సిలర్లను కలవడం, ఎంఎల్ఎ వనమా దగ్గరకు వెళ్ళడం, లేదా వనమా దగ్గరకు వెళ్ళడం తిరిగి వార్డు కౌన్సిలర్లను కలవడం తప్ప మరొకటి చేయడంలేదని తెలిపారు. కార్యకర్తలు నిరుత్సాహంగా ఉన్నారని, వారినే అక్కున చేర్చుకునే పరిస్థితి ఉందా అంటూ ప్రశ్నించారు. ఎంపి వద్దిరాజు కానీ ఎంఎల్ఎ వనమా బిఆర్ఎస్ పార్టీ పరిస్థితి ఎట్లుందని అడిగిన దాఖలాలు లేవని, పరిస్థితి ఇదే రకంగా కొనసాగితే బిఆర్ఎస్ పార్టీ భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని జెవిఎస్ చౌదరి వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా "ఛాయ్"ముచ్చట్లు బంద్ చేసి వార్డు కౌన్సిలర్లకు పని అప్పచెప్పి పని చేయించుకోవాలని సూచించారు. వార్డు కౌన్సిలర్లు చేసే చర్యలను ప్రజలు గమనిస్తున్నారని, ప్రజలు కూడా అమాయకులు కారని వారు కూడా సమాధానం చెపుతారని జెవిఎస్ చౌదరి వ్యాఖ్యానించారు. ఇప్పటికే ఎంపి వద్దిరాజు పదుల సంఖ్యలో కౌన్సిలర్లతో భేటీ అయ్యారని, దీనివల్ల ఉపయోగం ఏమీ లేదని, దీనివల్ల బిఆర్ఎస్ పార్టీకి దీర్ఘ కాలిక నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని జెవిఎస్ వ్యాఖ్యానించారు. మున్సిపల్ కౌన్సిలర్లతో భేటీల వలన ఉపయోగం ఏమీ ఉండదని, ప్రజల్లోకి వెళితేనే బిఆర్ఎస్ పార్టీ బలోపేతం అవుతుందని, ఇప్పటికైనా మంత్రి కేటీఆర్ కల్పించుకుని తగు చర్యలు తీసుకుని పరిస్థితిని చక్కదిద్దాలని కోరుతున్నట్లు బిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి జెవిఎస్ చౌదరి తెలిపారు.

# కాంగ్రెస్, సిపిఐ పార్టీల సమన్వయ ప్రచార కమిటీ సమావేశం



**ఆళ్లపల్లి నవంబర్ 13 (మనం న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామ నరసయ్య అధ్యక్షతన మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ, సిపిఐ పార్టీ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా డీసీసీ చైర్మన్ తుళ్లూరు బ్రహ్మయ్య, సిపిఐ రాష్ట్ర నాయకులు అయోధ్య హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మండలంలో పార్టీకి ఈరోజు జరిగిన ఆళ్లపల్లి మండలంలోని కాంగ్రెస్ పార్టీ మరియు సిపిఐ సమన్వయ ప్రచార కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన వారు డిసిసి చైర్మన్ తుళ్లూరు బ్రహ్మయ్య గారు సిపిఐ రాష్ట్ర నాయకులు అయోధ్య గారు హాజరు కావడం జరిగింది. రాబోయే ఎన్నికలలో పార్టీ తీసుకోవాల్సిన కార్యాచరణాల గురించి మండలంలో పార్టీలకు సంబంధించిన వివరాలను చర్చించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామ నరసయ్య, ప్రధాన కార్యదర్శి సదానంద చారి, కిసాన్ సేల్ జిల్లా ఉపాధ్యక్షులు పడిగ సమ్మయ్య, మండల కోశాధికారి ముత్తిలింగం, వాసం శ్రీకాంత్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ ఆతార్, బుర్ర ఎంకన్న, కొరస నాగేశ్వరావు, చిరునోముల శ్రీనివాస్, పోకల శ్రీనివాస్, జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి రేసు ఎల్లయ్య, మండల యువజన నాయకులు సుతారి కృష్ణ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ , కిసాన్ సెల్ అధ్యక్షులు మోకాళ్ళ శేఖర్, మర్కోడు గ్రామపంచాయతీ అధ్యక్షులు తాళ్లపల్లి చిరంజీవి, మహిళా నాయకురాలు ప్రవీణ , మడత కుమారి, ఆలపల్లి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఇరుప నాగేష్, మర్కొడ్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కీసరి అశోక్, సోషల్ మీడియా దొడ్డి సాయి, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవిపల్లి బీఆర్ఎస్ ముఖ్యులతో ఎంపీ వద్దిరాజు ఇష్టాగోష్టి

## - కలిసికట్టుగా ముందుకు సాగుతూ వనమాను భారీ ఓట్ల మెజారిటీతో గెలిపిద్దాం



**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 13 (మనం ప్రతినిధి) :** కొత్తగూడెం నియోజకవర్గం లక్ష్మీదేవిపల్లి బీఆర్ఎస్ ముఖ్యులతో ఎంపీ వద్దిరాజు ఇష్టాగోష్టిలో పాల్గొన్నారు. కొత్తగూడెం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, సీనియర్ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావును భారీ ఓట్ల మెజారిటీతో గెలిపించేందుకు అందరం కలిసికట్టుగా ముందుకు సాగుదామని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. ఎంపీ రవిచంద్ర సోమవారం ఉదయం లక్ష్మీదేవిపల్లి బీఆర్ఎస్ ముఖ్యులతో సుమారు గంటన్నరసేపు ఇష్టాగోష్టి జరిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తమ మధ్య నెలకొని ఉన్న అభిప్రాయబేధాలను పక్కనబెట్టి పార్టీ కోసం, కేసీఆర్ గురించి అంకితభావంతో పనిచేద్దామన్నారు. మీ కష్టనష్టాలలో పాలు పంచుకుంటానని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, తక్షణ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎంపీ రవిచంద్ర వారికి భరోసానిచ్చారు.ఎంపీ వద్దిరాజుతో సమావేశమైన వారిలో జేవీస్ చౌదరి,అన్వర్, లగడపాటి రమేష్, తాండ్ర కృష్ణార్జునులు, ఐకి సత్యనారాయణ, మహేష్, కొల్లి పద్మ తదితర ప్రముఖులు ఉన్నారు.



# ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తథ్యం

## డిసిసిబి చైర్మన్ బ్రహ్మయ్య



**పినపాక, నవంబర్ 13 (మనం న్యూస్)** : ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తాచాటడం ఖాయమని డిసిసిబి చైర్మన్ తుళ్లూరు బ్రహ్మయ్య అన్నారు. సోమవారం పినపాక మండల పరిధిలోని జివిఆర్ ఫంక్షన్ హాల్ లో మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బూత్ కమిటీల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బాయ వెంకటేశ్వర్లు అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. ప్రజల గుండెల్లో కాంగ్రెస్ స్థానం పదిలంగా ఉందన్నారు. సిపిఐ పార్టీ మద్దతుతో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరిందని తెలియజేశారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అయోధ్య మాట్లాడుతూ బిజెపి బీఆర్ఎస్ లు తోడుదొంగలని మండిపడ్డారు. బీఆర్ఎస్ కు ఓటేస్తే కేంద్రంలో ఉన్న బిజెపికి ఓటు వేసినట్టే అని తెలిపారు . పినపాక నియోజకవర్గం లో చేతి గుర్తుపై ఓటేసి కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీ శ్రేణులను కోరారు. అనంతరం కాంగ్రెస్ టిపిసిసి సభ్యులు చందా సంతోష్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై ఉన్న నమ్మకంతో ఇతర పార్టీల నేతలు కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. పార్టీలో చేరిన నాయకులకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. బూత్ స్థాయి నాయకులు గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే సంక్షేమ పథకాలను వివరించాలని కోరారు. బీఆర్ఎస్ మాయమాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు, ప్రజా ప్రతినిధులు, బూత్ కమిటీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వాములకు భిక్ష అల్పాహారం ఏర్పాటుచేసిన ముస్లిం సోదరుడు

## షేక్ మొహమ్మద్ పాషా



**ఆళ్లపల్లి, నవంబర్ 13 (మనం న్యూస్)** : జాకరం ఎంపీపీ ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మొహమ్మద్ పాషా మార్కోడు గ్రామంలో అయ్యప్ప మాల ధరించిన 32 మంది అయ్యప్ప స్వాములకు కులమతాలకు అతీతంగా సొంత ఖర్చుతో ఆదివారం బిక్ష, అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం నుండి అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్ని అన్నారు ఈ కార్యక్రమంలో గురుస్వామి రణం మల్లికార్జున్ , పొదిల రాము, మన్యం సుబ్బారావు,యసరపు శ్రీను, గద స్వాములు తాళ్లపల్లి రవి, కోనేటి వీరభద్రం, గంట స్వామి దయాకర్, కత్తి స్వాములు తళ్లపల్లి నవజీవన్, వగలబోయిన అశోక్, సిలువెరు సతీష్, కోరుకొప్పుల సాగర్, సద్గుణ చారి, నాగేష్, సిద్దు, సుతారి అజయ్, కన్య స్వాములు తాళ్లపల్లి శేఖర్ తాళ్లపల్లి అఖిల్ తాళ్లపల్లి వినయ్ ఆరేళ్ల లక్ష్మీనారాయణ, ఆరేళ్ల వేణు, చామకూరి నరేష్, యాసారపు సాగర్, విగే ద్ర చారి , బిజ్జా శంకర్, కొమరం సుధాకర్ తదితర స్వాములు పాల్గొన్నారు.

# పురిటి నొప్పులతో 108 వాహనంలో ప్రసవం



**ఆళ్ళపల్లి, నవంబర్ 13 (మనం న్యూస్):** మండల పరిధిలోని గర్భిణీ స్త్రీ నొప్పులు రావడంతో 108 వాహనంలో తీసుకెళ్తుండగా మార్గమధ్యలో ప్రసవం అయిన ఘటన ఆదివారం మండలంలో చోటు చేసుకుంది. 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని బండారుగూడెం గ్రామానికి చెందిన నక్క సుమలత అనే నిండు గర్భిణీకి నొప్పులు తీవ్ర కావడంతో భర్త రమేష్ 108 వాహన సిబ్బందికి సమాచారం ఇచ్చాడు. సమాచారం అందుకున్న పైలట్ శ్రీహర్ష దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి తెరిచి ఉండకపోవడంతో వెంటనే వచ్చి 108 వాహనంలో కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు బయలు దేరాడు. నొప్పులు తీవ్ర తరం కావడంతో సిద్దారం గ్రమ సమీపంలో మార్గమధ్యలోని అడవిలో రోడ్డు పక్కనే వాహనాన్ని ఆపి ఈ.ఎం.టి పి.భాగ్యమ్మ ఈఆర్ సీపీ డాక్టర్ శ్రీకాంత్ సహజ కాన్పుకు ఇచ్చిన సూచనలతో పండంటి బిడ్డను జన్మనిచ్చేలా చేసింది. తల్లి బిడ్డ క్షేమంగా ఉండటంతో తదుపరి చికిత్స నిమిత్తం కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి 108 వాహనంలోనే తీసుకెళ్లారు. సకాలంలో 108 సిబ్బంది సహజ కాన్పుకు సహకరించినందుకు సుమలత భర్త రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఎర్రజెండాని క్రింద పడనీయం..

## నియోజకవర్గ సమావేశంలో నాయకుల ప్రతిజ్ఞ

## సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంత రావు



**భద్రాచలం, నవంబర్ 13 (మనం న్యూస్) :** తుది శ్వాస వీడేంతవరకు ఎర్రజెండాతోనే ఉంటామని నియోజకవర్గ సమావేశంలో నాయకులు ప్రతిజ్ఞ చేశారు .ఈ సందర్భంగా సోమవారం నూప పోతయ్య అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగా హేమంతరావు పాల్గొని మాట్లాడారు .గొంతులో ప్రాణం ఉన్నంత సేపు ఎర్రజెండా కింద పడ నీయమని పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ఆయన అన్నారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరు పొత్తు ధర్మాన్ని పాటించాలని ఆయన కోరారు.ఈ రాష్ట్రలో బిఆర్ఎస్ చేస్తున్న అవినీతి అరాచక పాలను.దేశంలో బిజెపి చేస్తున్న మతోన్మాద శక్తులు ఓడించడానికి,ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకోవడం జరిగిందన్నారు. ఈ ఎన్నికలను ప్రామాణికంగా తీసుకొని దేశంలో బిజెపిని రాష్ట్రంలో బి ఆర్ ఎస్ సాగనంపేందుకు సిపిఐ పోరాటం ఉదృతంగా చేస్తున్నారు. అవసరానికి కమ్యూనిస్టులను వాడుకొని అవసరాలు తీరాక వదిలేసిందని ఆయన మండిపడ్డారు .దేశ రాష్ట్ర రాజకీయాల్లో మార్పులు రావడం కోసం ఈ పొత్తు జరుగుతుందని కొత్తగూడెం ఎమ్మెల్యే అభ్యర్థిగా సిపిఐ పార్టీకి కూనం నేనీ సాంబశివరావు పోటీలో ఉన్నారని మన సమస్యల పట్ల అసెంబ్లీలో గొంతు వినిపించేందుకు మన నాయకుడిని గెలిపించుకోవడం కోసం అక్కడ కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. ఈ క్రమంలో భద్రాచలంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పొందేం వీరయ్య ను గెలిపించేందుకు సిపిఐ ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన కోరారు. పార్టీ వీడడం బాధాకరం సిపిఐ సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావులపల్లి రాం ప్రసాద్ పార్టీని వీడడం బాధాకరంగా ఉందని ,ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఇటువంటి సందర్భంలో పార్టీ కార్యకర్తలకు అన్యాయం చేసి వెళ్ళటం బాధాకరమన్నారు. కార్యక్రమంలో రావులపల్లి రవికుమార్, కల్లూరి వెంకటేశ్వరరావు ,ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు ,ములుగు జిల్లా సమితి సభ్యులు నల్లబోయిన రవికుమార్ ,ఆసంటి ప్రసాద్, కిలిమి ఎల్లారెడ్డి ,నోపా తిరుపతిరావు ,పాల్వంచ రామారావు ,నాని ,పల్లి భద్రం ,ఉప్పులూరి వెంకట నరసమ్మ, కనితి మంగమ్మ ,కారం రమణమ్మ ,బొల్లోజు వేణు ,కరుణాకర్ రెడ్డి ,తాటిపూడి రమేష్, ఎస్ వి ఎస్ నాయుడు, మీసాల భాస్కరరావు, రాములు గంగాధర్, మహేష్, కుమారి అడ్డగర్ల తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

# బాసుదేవ్ ఆచార్య మృతి కార్మికోద్యమానికి తీరని లోటు

## కార్మిక నేత బాసుదేవ్ ఆచార్య అనారోగ్యంతో మృతి



**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 13 (మనం న్యూస్ ) : –** కార్మికోద్యమ నేత, సిఐటియు ఆలిండియా నాయకులు, ఆల్ ఇండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ ( ఎఐసిడబ్ల్యుఎఫ్) అధ్యక్షులు, మాజీ పార్లమెంటు సభ్యులు కామ్రేడ్ బాసుదేవ్ ఆచార్య ( 81 ) సోమవారం హైదరాబాద్ లో అనారోగ్యంతో మృతి చెందారు. ఆయనకు కుమారుడు వెంకట్ , ఇద్దరు కూతుర్లు జయశ్రీ, తనుశ్రీ వున్నారు. వారి సతీమణి రాజలక్ష్మి ఆచార్య గత నెల అక్టోబర్ 10న అనారోగ్యంతో మరణించారు. బాసుదేవ్ ఆచార్య మృతికి సీఐటీయూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సంతాపాన్ని ప్రకటిచింది. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తున్నది. ఈ మేరకు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజె రమేష్, అధ్యక్షులు కె బ్రహ్మాచారి ఒక ప్రకటన విడుదల చేశారు. కామ్రేడ్ వాసుదేవ ఆచార్య మృతి భారత కార్మికో ద్యమానికి తీరని లోటు. బెంగాల్ ప్రజలు, కార్మికులు బాసుదా అని ప్రేమగా పిలుచుకునే కామ్రేడ్ బాసుదేవ్ ఆచార్య 1942 జూలై 11న పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని పురీలియ జిల్లా బెరో గ్రామంలో జన్మించారు. బాసుదేవ్ ఆచార్య తన జీవితాంతం పేద ప్రజల అభ్యున్నతి కోసం పనిచేశారు. 1989 నుండి 2014 వరకు 7 సార్లు పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికై దేశ ప్రజలకు, కార్మిక వర్గానికి సేవలందించారు. అనేక కార్మిక పోరాటాలను, కార్మికోద్యమాలను నిర్మించారు. ఆల్ ఇండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎఐసిడబ్ల్యుఎఫ్) అధ్యక్షుడిగా నేడు బొగ్గు రంగంలో కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందాలను సాధించడంలో , కాంట్రాక్ట్ కార్మికుల ప్రత్యేక వేతనాలను నిర్ణయించడంలో తన వంతు కృషిని చేశారు. బొగ్గు బ్లాక్ ల ప్రైవేట్ కి వ్యతిరేకంగా, నిర్వాసితుల సమస్యల మీద అనేక పోరాటాల నిర్వహించారు. ఆయనా పెద్ద నాయకుడిగా వున్నా, పార్లమెంటు సభ్యుడిగా వున్నా అతి నిరాడంబరంగా సామాన్యమైన జీవితం గడిపాడు. నిరంతరం సామాన్యుడిగా కార్మికులలో కలిసి వుండేవాడు.ఏ మాత్రం అహం ,గర్వంలేని నాయకుడు. 1970 లో సిఐటియు ఏర్పడిన నాటినుండి నేటి వరకు వివిద స్థాయి లలో బాధ్యతలు నిర్వహించారు. అనేక సంఘాలను, పోరాటాలను నిర్మించారు. సెంటర్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ ( సిఐటియు )ఆల్ ఇండియ ఉపాధ్యక్షుడిగా 2020వారకు పనిచేసారు. ప్రస్తుతం సిఐటియు ఆల్ ఇండియా కార్యదర్శివర్గ శాశ్వత ఆహ్వానితుడిగా మరియు ఆల్ ఇండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ ( ఎఐసిడబ్ల్యుఎఫ్) అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు.

# ఈ నెల 17న ఉచిత నేత్ర వైద్య శిబిరం

**భద్రాచలం, నవంబర్ 13 (మనం న్యూస్) :** ఈనెల 17న శుక్రవారం ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు భద్రాచలం పాత ఎల్ఐసి ఆఫీస్ ఎదురుగా గల ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయంలో శరత్ మ్యాక్సీవిజన్. ఐ ఆసుపత్రి వైద్యులచే ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తారు. ఈ కేంద్రంలో ఉద్యోగులకు. ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులకు కోల్ మైన్స్ పెన్షనర్లకు హెల్త్ కార్డు కలిగిన వారందరూ అర్హులు. పరీక్షల అనంతరం శుక్లాలు కలిగిన వారిని ఆసుపత్రి వారి వాహనంలో వరంగల్ తీసుకువెళ్లి ఆపరేషన్ చేసి తిరిగి మన కార్యాలయం వద్ద దింపుతారు. వీరికి ఉచిత భోజన వసతి సౌకర్యం కల్పించి ఉచితంగా మందులు కూడా ఇస్తారు. ఈ కేంద్రముకు వచ్చినప్పుడు తప్పనిసరిగా హెల్త్ కార్డు తీసుకు రావాల్సి ఉంటుందని ఆల్ పెన్స్ నర్స్ అసోసియేషన్ భద్రాచలం అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్. గౌరవ అధ్యక్షులు వై మంగయ్య. కోశాధికారి డి కృష్ణమూర్తి. సహాయ కోశాధికారి నాళం సత్యనారాయణ. మాదిరెడ్డి రామ్మోహనరావు. గోర్స మురళీకృష్ణ. చుక్కా రాంబాబు. యాట కానీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి








**మండల కాంగ్రెస్, సీపీఐ పార్టీల కోఆర్డినేషన్ సమావేశం..**

**డాక్టర్.చందా సంతోష్ కుమార్,తుళ్ళూరి బ్రహ్మయ్య, బొల్లోజు అయోధ్య, పుల్లారెడ్డి..**

**కరకగూడెం, నవంబర్ 13 (మనం న్యూస్) :** కరకగూడెం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ అధ్యక్షతన మండల కాంగ్రెస్, సిపిఐ పార్టీల కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ సభ్యులు, పినపాక నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ చందా సంతోష్ కుమార్, ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పుల్లారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు గెలుపే లక్ష్యంగా 6 గ్యారంటీలతో గడప గడపకి ప్రచారం చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ. కాంగ్రెస్, సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా ఉండి ఐక్యమత్యంతో ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలంటే కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. తెలంగాణ ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీ ప్రకటించినటువంటి 6 గ్యారంటీలను గడప గడపకు తె లి య ం జే య ం ల ని సూచించారు. కాంగ్రెస్ పార్టీ కంచుకోట లాంటి పినపాక నియోజకవర్గ గడ్డమీద అందరూ కష్టపడి గతంలో లాగానే మళ్లి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన అరాచకపాలన, నియంత పాలనను ప్రజలు గమనించారని, కాంగ్రెస్ పార్టీకే ప్రజల మద్దతు ఉందని అటు దేశంలో ఇక్కడ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీతోనే పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు, రైతులకు, నిరుద్యోగ యువతకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ నాయకులు బట్టుపల్లి సర్పంచ్ తోలెం నాగేశ్వరరావు, రేగళ్ల సర్పంచ్ కుంజా వసంతరావు, ఉపసర్పంచ్ బాడిష లక్ష్మీనారాయణ, చిరుమల్ల ఉప సర్పంచ్ కొమరం వెంకటేశ్వర్లు, కరకగూడెం ఉప సర్పంచ్ రావుల రవి, మాజీ సర్పంచ్ పోలేబోయిన తిరుపతయ్య, నియోజకవర్గ మైనార్టీ ప్రెసిడెంట్ బషీరుద్దీన్, నియోజకవర్గ యూత్ జనరల్ సెక్రటరీ మిట్టపల్లి నితిన్, మండల సీనియర్ నాయకులు ఏట్టి నరసయ్య, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు, మండల సిపిఐ పార్టీ కార్యదర్శి వంగరి సతీష్, మండల యువజన అధ్యక్షులు కునుసోత్ సాగర్, మండల మహిళా అధ్యక్షురాలు చంద వెంకటరత్నమ్మ, మండల కార్యదర్శులు షేక్ రఫీ, మండల నాయకులు ఎర్ర సురేష్,జలగం కృష్ణ, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**తెలంగాణ ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు**

| | |
|---|---|
| 1. | మహాలక్ష్మి |
| 2. | రైతు భరోసా |
| 3. | గృహజ్యోతి |
| 4. | ఇందిరమ్మ ఇండ్లు |
| 5. | యువ వికాసం |
| 6. | చేయూత |

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 5 నియోజకవర్గాలలో 16 నామినేషన్ల తిరస్కరణ

**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 13 (మనం ప్రతినిధి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న ఐదు నియోజకవర్గాలకు సంబంధించి ఈనెల మూడవ తేదీ నుండి పదవ తేదీ వరకు జరిగిన నామినేషన్ల ప్రక్రియ ముగింపు అనంతరం సోమవారం నిర్వహించిన పరీక్షలలో 16 నామినేషన్లు తిరస్కరణకు గురైనట్లు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. జిల్లాలోని ఆరు నియోజకవర్గాలకు మొత్తం 136 మంది అభ్యర్థులు 2001 సెట్లు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఆమె తెలిపారు ఈ నెల



15వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని అనంతరం తుది జాబితాను ప్రకటించనున్నట్లు ఆమె తెలిపారు. పినపాక నియోజకవర్గంలో దాఖలైన మొత్తం నామినేషన్లు 25, తిరస్కరణ 3, ఇల్లందు నియోజకవర్గంలో దాఖలైన మొత్తం నామినేషన్లు 34 కాగా తిరస్కరణ 4, కొత్తగూడెం నియోజకవర్గంలో దాఖలైన మొత్తం నామినేషన్లు 36 తిరస్కరణ 2, అశ్వరావుపేట నియోజకవర్గంలో దాఖలైన మొత్తం నామినేషన్లు 23 తిరస్కరణ 2, భద్రాచలం నియోజకవర్గంలో దాఖలైన మొత్తం నామినేషన్లు 18 తిరస్కరణ 5 భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాలలో మొత్తం 136 నామినేషన్లు దాఖలు కాగా 16 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి దీంతో అర్హత కలిగిన నామినేషన్లు 120 గా ఉన్నాయి.

## వనమాకు మద్దతుగా ముస్లింల ప్రచారం

**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 13 (మనం ప్రతినిధి) :** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు కేటీఆర్ ఆదేశాలతో, ఎంఏ. ముజీబ్ ముస్లిం మైనార్టీ స్టేట్ లీడర్ మరియు సామాజిక కార్యకర్త మరియు బి ఆర్ఎస్ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో ఎంఏ ముజీబ్ సన్నిహితులు, రాష్ట్రంలో



ఉన్నటువంటి నియోజకవర్గంలో బి ఆర్ఎస్ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నటువంటి అభ్యర్థుల దగ్గరికి వెళ్లి ముస్లింలకి బి ఆర్ఎస్ ప్రభుత్వం ఎటువంటి లాభాలు చేకూర్చిందో చెప్పుకుంటూ అక్కడున్నటువంటి ముస్లింలకి బి ఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసిందో చెప్పుకుంటూ ప్రచారం చేస్తున్నారు. కొత్తగూడెం ఎమ్మెల్యే బి ఆర్ఎస్ అభ్యర్థి కొత్తగూడెం ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావు ఆయన నివాసంలో కరపత్రం విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో ఎండీ ఖాజా బక్ష్ ఆధ్వర్యంలో కలిసి మైనార్టీలకు చేస్తున్నటువంటి బి ఆర్ఎస్ పార్టీ అభివృద్ధి గురించి చర్చించి వార్డులలో మండలాల్లో ముస్లింలకి బి ఆర్ఎస్ ప్రభుత్వం చేసినటువంటి అభివృద్ధిని చెప్పుకుంటూ, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని ముస్లిం నాయకులని కోరారు. ఈ కార్యక్రమంలో రామవరం టౌన్ ప్రెసిడెంట్ ఎండి గౌస్, ఎండి షఫీ సోహెల్ ఉస్మాన్ ఖాజా అల్లాబక్ష గౌసుద్దీన్ తదితర ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

### నాడు తెలంగాణ కోసం పోరాటం...

# నేడు స్వరాష్ట్రంలో అవమానాలు

**ఇతర పార్టీల నుంచి వచ్చినోళ్లకే పదవుల్లో పెద్దపీట**

**ఉద్యమకారులని పట్టించుకోని బిఆర్ఎస్ నాయకులు**

**చర్ల, నవంబర్ 13 ( మనం న్యూస్ ) :** తెలంగాణ ఉద్యమంలో తమదైన పాత్ర పోషించిన ఉద్యమకారులు బిఆర్ఎస్ పార్టీపై అసంతృప్తితో ఉన్నారు. తెలంగాణ సాధించుకునేందుకు తమ భార్య బిడ్డలను కుటుంబాలను వదిలి ఎన్నో కేసులలో ఇరుక్కొని ఆర్థికంగా నష్టపోయి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుంటే, తమ పిల్లల భవిష్యత్తు తమ భవిష్యత్తు బంగారుమాయమామైతుందనే ఆశతో ఎన్ని కష్ట నష్టాలు వచ్చినా ఉద్యమకారులుగా ఎదుర్కొన్నామని,కానీ నేడు భద్రాచలం నియోజకవర్గం వ్యాప్తంగా ఉద్యమకారులు ఎవరూ లేని అనాథలుగా మిగిలిపోయారని ఉద్యమకారుడు పటేల్ వెంకటేశ్వర్లు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. త్యాగాలు ఉద్యమకారులు చేస్తే... భోగాలు ఉద్యమ ద్రోహులు అనుభవిస్తున్నారని తెలంగాణ రాష్ట్రం సిద్ధించి పది సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ ఉద్యమ కారులకు సరైన గుర్తింపు లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నాయకుల ఒంటెద్దు పోకడతో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న మండలాల్లో ఉద్యమకారుల వల్ల ఓట్లు చీలే అవకాశం లేకపోలేదని రాజకీయ విశ్లేషకుల అంచనా. ఇదే నిజమైతే భద్రాచలంలోని బిఆర్ఎస్ ఓటు బ్యాంకుకు భారీగా గండి పడే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆనాటి ఉద్యమ నేత కేసీఆర్ పిలుపు మేరకు పురుషులతో సమానంగా స్త్రీలు కూడా ఉద్యమం చేసి రాష్ట్రాన్ని సాధించామని. సాధించిన తెలంగాణలో ఉద్యమకారులకు స్థానం లేకపోవడం బాధాకరమన్నారు. నాడు తెలంగాణ ఉద్యమ పార్టీగా నేడు బీఆర్ఎస్ రాజకీయ పార్టీగా ఆవిర్భవించాక పదేళ్ల తెలంగాణ ప్రభుత్వ పాలనలో ఉద్యమకారులకు అధికార బీఆర్ఎస్ పార్టీలో ఆది నుంచి అవమానలే ఎదుర్కొనే దుస్థితి నెలకొందని పలువురు వాదనలు వినిపిస్తున్నాయి. నాటి ఉద్యమం నుంచి నేటివరకు ఉద్యమకారులకు టీ అర్ ఎస్ పార్టీలో సముచిత స్థానం,గౌరవం



లభించలేదని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పక్క పార్టీల నుంచి వలసలు వచ్చిన వారికి పదవులు ఇచ్చారని వారికే గౌరవం ఇచ్చారు తప్ప పార్టీ కోసం పనిచేసిన వారికి ప్రాధాన్యత కల్పించలేదని కొందరు ఆరోపించారు. పదేళ్లగా అధికార టీఆర్ఎస్ పార్టీలో పని చేసిన తమకు కనీసం గుర్తింపు ఇవ్వలేదని పార్టీలో అవమానాలు ఎదుర్కొని కేవలం కార్యకర్తలు లాగే బిఆర్ఎస్ లో కొనసాగామే తప్ప ఏనాడు ఎలాంటి పదవులను ఆశించలేదని అన్నారు. పార్టీ కోసం పనిచేసిన వారికి కాకుండా వ్యక్తిగత వ్యక్తులను పొగిడిన వారికే పదవులని కట్టబెట్టారని కొందరు ఆరోపిస్తున్నారు.

### ఉద్యమకారులతో కాంగ్రెస్ మంతనాలు...

నాడు తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన ఉద్యమకారులతో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంతనాలు ప్రారంభించారు. బిఆర్ఎస్ నాయకులు గత పదేళ్లుగా తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారులను విస్మరించడంతో ఉద్యమకారుల ఓటు బ్యాంకును సాధించటం కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉద్యమకారులతో రహస్యమంతానాలు చేస్తున్నట్టు సమాచారం. ఉద్యమకారులతో పాటు వారి కుటుంబ సభ్యులతోపాటు బంధువుల ఓట్లను సైతం సాధించుకునేందుకు ఉద్యమకారులను కలుస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ తెలంగాణ కోసం ఉద్యమం చేసిన ఉద్యమ కారులను బిఆర్ఎస్ నాయకులు విస్మరించడం వల్ల ఆ పార్టీకి తీవ్ర నష్టం లేకపోలేదు.

# టూరిస్టును గెలిపిస్తే... గేటు ముందు నిలబడాలి

## మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి

## వనమా గెలుపునకై ...మహాలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు





**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 13 (మనం ప్రతినిధి):** కొత్తగూడెం నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు గెలుపుకై మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ప్రచారాన్ని ప్రారంభించారు. సోమవారం పాత కొత్తగూడెంలో 200 సంవత్సరాల చరిత్ర గల మహాలక్ష్మి ఆలయంలో మున్సిపల్ కౌన్సిలర్లతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. వార్డుల్లో పర్యటిస్తూ టిఆర్ఎస్ ప్రభుత్వ యొక్క అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అంటే అభివృద్ధికి సంక్షేమ పథకాలకు చిరునామా అని అన్నారు. కొత్తగూడెం లోనే కాదు మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా గత 75 సంవత్సరాలలో ఎన్నడూ జరగని రీతిగా 10 సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి చేసిందని అన్నారు. కొత్తగూడెం పట్టణంలో దాదాపు 200 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేసుకున్నామని అన్నారు సెంట్రల్ లైటింగ్ డివైడర్ వైకుంఠధామాలు పార్కులు ఓపెన్ జిమ్ము డంపింగ్ యార్డులు టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక వచ్చాయని గుర్తు చేశారు. కొత్తగూడెం నియోజకవర్గం టూరిస్టులుగా వచ్చే వెళ్ళిపోయే వారిని ప్రజలు నమ్మవద్దని పిలుపునిచ్చారు, వనమాను గెలిపించుకుంటే మన ఇంట్లో జరిగే మంచికి చెడుకి మన వెంటే ఉంటారని టూరిస్టును గెలిపించుకుంటే వారి ఇంటిముందు గంటలకు వద్దే క్యూ లైన్ లో ఉండాల్సి వస్తుందని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో అర్హులైన ప్రజలకు ఇంటి పట్టాలు, డబుల్ బెడ్ రూం లు ,షాదీ ముబారక్ ,కళ్యాణ లక్ష్మి , ఆసరా పెన్షన్ వంటి అనేక సంక్షేమ పథకాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చెందాయని గత ఎమ్మెల్యే హయాంలో ఇంటి నెంబర్లు తొలగించిన చరిత్ర ఉందని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కొత్తగూడెం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కారు గుర్తుపై ఓటు వేసి వనమా వెంకటేశ్వరరావు గెలిపించాలని కోరారు.

# పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి

## కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గ సాధారణ ఎన్నికల పరిశీలకులు కమల్ కిషోర్



**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 13 (మనం ప్రతినిధి) :** ఎన్నికల సంఘ నియమావళి మేరకు పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గ సాధారణ ఎన్నికల పరిశీలకులు కమల్ కిషోర్ తెలిపారు. సోమవారం కొత్తగూడెం నియోజక వర్గ పరిధిలోని 91 నుండి 99, 153 నుండి 167 పోలింగ్ కేంద్రాల్లో విస్తృత పర్యటనలు నిర్వహించి ఏర్పాట్లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల కోసం సురక్షిత మంచినీరు, మరుగుదొడ్లు, విద్యుత్, దివ్యాంగులు, వయోవృద్ధుల కోసం ర్యాంపులు, దివ్యాంగుల సహాయార్థం వీల్ చైర్లు సిద్ధంగా ఉంచాలని బూత్ స్థాయి అధికారులను ఆదేశించారు. నూతన ఓటర్లకు ఓటు హక్కు వినియోగంపై సులభంగా అర్థమయ్యే విధంగా ఈవీఎం వినియోగంపై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. ఏర్పాట్లు పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ బూతు స్థాయి అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో లైజన్ అధికారి జినుగు మరియన్న, డిటి అంజద్ పాషా తదితరులు, బుతుస్తాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యతరగతి వ్యాపార వర్గాలలో దూసుకుపోతున్న సుత్తి కొడవలి చుక్క



**భద్రాచలం, నవంబర్ 13 (మనం న్యూస్) :** భద్రాచలం పట్టణ వ్యాప్తంగా మధ్యతరగతి వ్యాపార వర్గాలలో సిపిఐఎం ఎన్నికల గుర్తు సుత్తి కొడవలి చుక్క దూసుకుపోతుందని సిపిఎం నాయకులు పేర్కొన్నారు. యువకుడు సంస్కారవంతుడైన కారం పుల్లయ్య అభ్యర్థిని పట్టణంలోని వ్యాపార మధ్యతరగతి వర్గాలు పూర్తిస్థాయిలో బలపరుస్తున్నట్టుగా కొట్టచిన్నట్టు కనబడుతుంది. ప్రధానంగా పట్టణంలోని నాలుగో వార్డు పరిధిలో గొల్ల బజార్ ఇందిరా మార్కెట్ సూపర్ బజాజ్ సెంటర్ తోపాటు కూరగాయల మార్కెట్ పరిసర ప్రాంతాలలో వ్యాపార మధ్య తరగతి సెక్షన్ల ఎన్నికల బాధ్యులైన పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు భీమవరం వెంక రెడ్డి నాలుగో వార్డ్ మాజీ వార్డ్ మెంబర్ బండారు శరత్ బాబు నేతృత్వంలో అభ్యర్థి కారం పుల్లయ్య డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. భద్రాచల ప్రజల ఐక్యతను కేసీఆర్ కు రుచి చూపిస్తామని స్పష్ట చేస్తున్నారు. ముక్తకంతో ఆ పార్టీ నాయకత్వ బృందానికి హామీ ఇచ్చి ప్రోత్సహిస్తున్నారు. సిపిఐఎం పార్టీకి ఆదరణను చూపిస్తున్న ప్రజలకు కారం పుల్లయ్య ధన్యవాదాలు తెలుపుతూ తనను గెలిపిస్తే భద్రాచల సమగ్ర అభివృద్ధికి నిర్దిష్టమైన ప్రణాళికతో ప్రజలందరూ భాగస్వామిని చేసి అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, ఏజే రమేష్ ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి ,పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా సోషల్ మీడియా బాధ్యులు బి రమేష్ ,కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట రామారావు, తదితరులు పాల్గొన్నారు

# రామయ్య మీద అలిగిన కేసీఆర్...

## పది కిలోమీటర్ల దూరంలో ఎన్నికల సభకు వస్తావ్, రామయ్యను దర్శించుకోవాలన్న సోయిలేదా కేసీఆర్..

## భద్రాచలానికి వస్తే ప్రజలు గల్లాపట్టి నిలదీస్తారన్న భయమా.....

## భద్రాచలం శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ పొదెం వీరయ్య...



**భద్రాచలం, నవంబర్ 13 (మనం న్యూస్ ) :** దక్షిణ అయోధ్య అయిన భద్రాచలం ప్రాంతం అంటే నీకెందుకు అంత చిన్నచూపు కెసిఆర్ ,గత 15 రోజుల్లో మూడుసార్లు జిల్లా పర్యటనకు వచ్చిన నీకు రామయ్యను దర్శించుకోవడానికి సమయం లేదా భద్రాచలం మీద ఉన్న ప్రేమ ఇదేనా,భద్రాచల రామయ్య మీద ఉన్న నిబద్ధత ఇదేనా,రామయ్య నే పట్టించుకోని వాడు,ఈ ప్రాంత ప్రజలను ప్రాంత సమస్యలను పట్టించుకుంటాడా ఒక్కసారి ఆలోచించండి అని ప్రజలను భద్రాచలం ఎమ్మెల్యే వీరయ్య కోరారు.భద్రాద్రి రాముడు, తెలంగాణ దేవుడు అంటూ ఆనాటి తెలంగాణ ఉద్యమంలో ప్రతి గొంతుక నినాదంగా రామయ్య పేరుని ఉచ్చరించారు.భద్రాద్రి రామయ్య లేనిది తెలంగాణ మాకు అవసరం లేదనే కదా తెలంగాణ ప్రజలందరం కొట్లాడి తెచ్చుకున్నాం అలాంటి భద్రాచలంపై ముఖ్యమంత్రి కేసీఆర్ వివక్ష చూపుతున్నారని ఆయన విమర్శించారు.భద్రాచలం ప్రజలు మీ దగ్గరికి ఓట్లు అడగటానికి వచ్చే బిఆర్ఎస్ నాయకులను ఈ విషయంపై నిలదీయండి అని ప్రజలను ఎమ్మెల్యే కోరారు.భద్రాచలానికి కేవలం 5 కిలోమీటర్ల దూరంలో జరిగే ఎన్నికల సభకు కేసీఆర్ ను తెచ్చుకోవడం చేతనవుతుంది కానీ, అదే కేసీఆర్ ని రామయ్య పాదాల దగ్గరకు ఎందుకు తీసుకురాలేకపోతున్నారు అని ఓట్ల కోసం వచ్చే బీఆర్ఎస్ నాయకులను నిలదీసి అడగండి ,నియోజకవర్గ ప్రజలు ఈ విషయాన్ని గమనించండి టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి ఎన్ని సంవత్సరాలలో రామయ్య కి పట్టు వస్త్రాలు సీఎం హోదాలో తీసుకురాని కేసీఆర్, కనీసం ఎన్నికల టైం లో కూడా భద్రాచల ప్రాంతానికి రాలేదంటే, రేపు మరలా గెలిస్తే భద్రాచల ప్రాంతాన్ని కన్నెత్తైనా చూస్తాడా అని ప్రశ్నించారు. మాయ మాటల దొర కేసీఆర్ కు,దొర బానిసగా మన దగ్గరికి వస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావుకు ఈ ఎన్నికల్లో ఓడించి సరైన బుద్ధి భద్రాచలం ప్రజలు చెప్పాలని కోరుకుంటున్నాను.

# అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తాం

## భద్రాచలం అసెంబ్లీ కో కన్వీనర్ క్రాంతికుమార్



**చర్ల, నవంబర్ 13 (మనం న్యూస్) :** భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కుంజా ధర్మా ని గెలిపించాలని సోమవారం చర్ల మండలం లోని పాత చర్ల లో ప్రచారం చేయడం జరిగింది.భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కుంజా ధర్మా గెలుపు ను కాంక్షిస్తు సోమవారం చర్ల మండలం లో పాత చర్ల లో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది..ఈ సందర్భం గా భారతీయ జనతా పార్టీ భద్రాచలం అసెంబ్లీ కో కన్వీనర్ బిట్రగుంట క్రాంతి కుమార్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు గత 10సంవత్సరాల నుంచి రేషన్ కార్డులు ఇవ్వలేని అధికార పార్టీ కి ప్రభుత్వాన్ని నడిపే అరత లేదని అన్నారు. దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడు ఎకరాల భూమి, నిరుద్యోగ భృతి, రైతులకు ఉచిత ఎరువులు అంటూ దొంగ హామీలతో గద్దె ఎక్కిన కెసిఆర్ అన్ని వర్గాలను మోసం చేసారని అన్నారు.దళిత బందు పేరుతో దళితుల నుండి కమీషన్ల కై పోటీపడి అటు కాంగ్రెస్ ఇటు బిఆర్ఎస్ కోట్ల రూపాయలు దండుకున్నారని అన్నారు.గిరిజన మహిళను రాష్ట్రపతి గా చేసిన ఘనత మోడీ దే నని అలాగే ములుగులో గిరిజన యూనివర్సిటీని ప్రకటించటం, మహిళలకు 33%రిజర్వేషన్ బీజేపీ ప్రభుత్వానికే సాధ్యమని అన్నారు.తెలంగాణాలో బీసీ ముఖ్యమంత్రి హామీతో వస్తున్న భారతీయ జనతా పార్టీకి అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలపాలని కోరారు.కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బీజేపీ అభ్యర్థి కుంజా ధర్మ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముత్తారం రత్తయ్య ,యడవల్లి శేషగిరి రావు,మండల ప్రధాన కార్యదర్శులు ఆలెం సమ్మయ్య,పగడాల శ్రీధర రావు, కార్యదర్శి చిడెం జగన్ మోహన రావు,బందా మధు, తదితరులు పాల్గొన్నారు..

# నేను సైతం స్వచ్ఛంద సేవా సంస్థ 11వ వార్షికోత్సవ వేడుక



**భద్రాచలం, నవంబర్ 13 ( మన న్యూస్ ) :** పట్టణంలోని చర్ల రోడ్డులో గల నేను సైతం స్వచ్ఛంద సేవా సంస్థ ఆఫీస్ నందు సోమవారం వృద్ధులకు, దివ్యాంగులకు 11వ వార్షికోత్సవ సందర్భంగా బట్టల పంపిణీ కార్యక్రమం జరిగినది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ఐటీసీ బిపిఎల్ కాంట్రాక్టర్ పాకాల దుర్గ ప్రసాద్ చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం జరిగినది. ఈ యొక్క పంపిణీ కార్యక్రమం గురించి దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ గత 11 సంవత్సరాల నుండి భద్రాచలంలో వృద్ధులను దివ్యాంగులను చేరదీసి వారికి ఆసరాగా నిలిచి ఆదుకుంటున్న విషయం విధితమే, ఈరోజు 100 మంది వృద్ధులకు, దివ్యాంగులకు బట్టల వితరణ అందజేసి సహాయం చేయడం జరిగింది, ఈ యొక్క కార్యక్రమంలో భద్రాచలంలో ప్రముఖులైన టువంటి పాకాల దుర్గా ప్రసాద్, డాక్టర్ ఉదయ్ నేను సైతం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు భీమపాక పెదరాజు, రిటైర్డ్ రోటరీ క్లబ్ అధ్యక్షుడు నాగేశ్వరరావు, ఈటే రాజేశ్వరరావు, సంస్థ నిర్వాహకులు కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో నిశ్శబ్ద విప్లవం రాబోతుంది

యశస్వినిని గెలిపించుకోవాలి

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి

బీఆర్ఎస్, బీజేపీల నుంచి కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు




**తొర్రూరు, నవంబర్ 13 (మనం న్యూస్):** తెలంగాణలో నిశ్శబ్ద విప్లవం రాబోతుందని, దానిలో బీఆర్ఎస్ కొట్టుకుపోవడం ఖాయమని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ హనుమాండ్ల ఝూన్సీరెడ్డి సమక్షంలో మాజీ మంత్రి యతి రాజా రావు తనయుడు వద్దె కొత్తపల్లి సర్పంచ్ నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు, దేవరుప్పుల మండలంలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ ఉప సర్పంచ్ కేతువుల రేణుక – కొండయ్య, రాయపర్తి మండలనికి చెందిన బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకులు గోపాల్ రెడ్డి, బురహాన్ పల్లి ఎంపీటీసీ బిజ్జాల సంధ్యా సోమనాథం, నాయకులు చిలువేరు జగదీష్,సత్యనారాయణ, కిశోర్, పసునూరి సోమిరెడ్డి, మహేష్ రెడ్డి, తొర్రూరు మండలం నుండి చిన్నల కిషన్ యాదవ్, కొనగంటి కృపాకర్ రాజు, చిన్నాల అశోక్, పసులాది యాకస్వామి వారితో పాటు సుమారు 200 మంది కాంగ్రెస్ లో చేరారు. సోమవారం హైదరాబాదులో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభంజనం కొనసాగుతుందని, గెలిచేది నిలిచేది కాంగ్రెస్ నే అని తెలిపారు. డిసెంబర్ 3న కాంగ్రెస్ అధికారంలోకి రావడాన్ని ఏ శక్తి అడ్డుకోలేదన్నారు. అందరం ఐక్యంగా ఉంటేనే విజయం సాధ్యమని, చీలిపోతే కూలిపోతామని... కూలి పోతే జీవితాలు నాశనం అవుతాయన్నారు. పదేళ్ల తెలంగాణ రాష్ట్రంలో నీళ్లు నిధులు నియామకాలు ఎక్కడికి పోయాయో తెలియదని, సీఎం కేసీఆర్ ఇచ్చిన ఏ హామీలను అమలు చేయలేదన్నారు. ప్రజల ఆకాంక్షలు నెరవేరాలంటే రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రావాలన్నారు. అందుకే తెలంగాణ ప్రజల కోసం సోనియమ్మ ఆరు గ్యారంటీలను ప్రకటించారన్నారు. అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. పాలకుర్తిలో ఎర్రబెల్లి అరాచకాలు పెరిగాయని, ఆయన వ్యవహారంతో మోసపోయిన వారంతా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుంటున్నారని స్పష్టం చేశారు. మరో మారు ఎర్రబెల్లి గెలిస్తే పాలకుర్తిలో ఆగడాలకు అడ్డు ఉండదన్నారు. ఎంతో భవిష్యత్తు ఉన్న ఆడబిడ్డ యశస్విని రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఝూన్సీ రెడ్డి మాట్లాడుతూ దయలేని దయాకర్ రావు మాటలు మరోసారి నమ్మి మోసపోతే గోసపడక తప్పదని, దయాకర్ రావు జిమ్మిక్కులు, తాయిలాలకు ఆశపడితే మరో ఐదేళ్లు గోసపడక తప్పదని ఆమె అన్నారు.

# బిఎస్పి అభ్యర్థులపై దాడులకు ప్రయత్నిస్తున్న వారిని ఖండించండి

బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్



**మహబూబాబాద్, నవంబర్ 13 (మనం న్యూస్ ) :** బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థులపై దాడులకు ప్రయత్నిస్తున్న వారిని ఖండించాలని బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి ధారణ శివరాజ్ సోమవారం మహబూబాద్ జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దార్ల శివరాజ్ మాట్లాడుతూ. బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అడిషనల్ డీజీపీ వి ఆర్ ఎస్ పైన సిర్పూర్ కాగజ్నగర్ కోనేరు కోనప్ప అనుచరులు దాడులకు ప్రయత్నించడం బి ఆర్ఎస్ పార్టీ గుండా రాజకీయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అదేవిధంగా ఆటో వారిని మరియు బీఎస్పీ కార్యకర్తలను బెదిరించడం బి ఆర్ఎస్ పార్టీ పతనాన్ని జీర్ణించుకోలేక దాడులకు పాల్పడుతున్నారని ఆయన అన్నారు. చట్టాలు తెలిసిన పోలీస్ డిపార్ట్మెంట్ ఐపీఎస్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్నే. ఇలా ఇబ్బందులకు గురి చేయడం మరి సామాన్యుల పరిస్థితిని ఒకసారి. ప్రజలు అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. కోనేరు కొనప్ప మీయొక్క దౌర్జన్యాలు ,దాడులు మానుకోవాలని లేదంటే తగిన మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి శేఖర్ నాయక్ మాట్లాడుతూ బి ఆర్ఎస్, కాంగ్రెస్ ,బిజెపి పార్టీలు ప్రజలను ప్రలోభాలకు, భయభ్రాంతులకు గురి చేస్తూ ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని కానీ ప్రజలు ఇవ్వాలా విజ్ఞాన వంతులు మీ ఆటలు ఇక సాగవు అని హెచ్చరించారు. సామాజిక న్యాయం పేద, ప్రజల అభివృద్ధి స్త్రీల రక్షణ, నిరుద్యోగులకు ఉద్యోగ భద్రత కలగాలంటే ఏనుగు గుర్తుకు ఓటు వేసి బి ఎస్పీని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ దారా ప్రసాదరావు, జిల్లా కోశాధికారి జింక లక్ష్మణ్, జిల్లా ఈసీ మెంబర్ తప్పెట్ల చాణక్య, మండల నాయకులు నరేష్, విష్ణు, సాగర్, వినయ్, రామ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ కాంగ్రెస్ అభ్యర్థికి సంపూర్ణ మద్దతు

ఓమా బిక్షపతి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు

**తొర్రూరు, నవంబర్ 13 (మనం న్యూస్ ):** భారత కమ్యూనిస్టు పార్టీ పాలకుర్తి నియోజకవర్గ స్థాయి సమావేశం ఈనెల 16వ తేదీ గురువారం ఉదయం 10:30 గంటలకు తొరూరులోని లయన్స్ భవనంలో ఏర్పాటు చేయనైనది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ విజయ సారధి, సిహెచ్ రాజారెడ్డి జనగాం జిల్లా కార్యదర్శి పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి ,భారత కమ్యూనిస్టు పార్టీ బలపరుస్తున్న శ్రీమతి యశస్వినీ రెడ్డి పాల్గొంటారు. కావున అన్ని శాఖల కార్యదర్శులు, మండల కార్యదర్శులు, జిల్లా సమితి సభ్యులు, ప్రజాసంఘాల బాధ్యులు ,పార్టీ ముఖ్యులు, మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు ,తప్పక పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేయగలరని కోరుచున్నాము.

# ఎస్సీ, ఎస్టీ అధ్యాపకుల సంఘం సంయుక్త కార్యదర్శులుగా నర్సయ్య, శివరామకృష్ణలు



**తొర్రూరు, నవంబర్ 13 (మనం న్యూస్):** ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధ్యాపకుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా సంయుక్త కార్యదర్శులుగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు ఉబ్బని నర్సయ్య, చెన్నమల్ల శివరామకృష్ణలు నియమితులయ్యారు. ఈ మేరకు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు బరిగెల నారాయణ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమం కోసం, వారి సమస్యల పరిష్కారం కొరకు చిత్తశుద్ధితో పనిచేస్తామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. మాపై విశ్వాసం ఉంచి వరంగల్ ఉమ్మడి జిల్లా సంయుక్త కార్యదర్శులుగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు నారాయణ, ఇతర రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# జాతీయ స్థాయి బాస్కెట్ బాల్ కు సెలక్ట్ అయిన ఉప్పరి సిద్ధార్థ





ఉప్పరి శ్రీవేక్ సిద్ధార్థ

**గార్ల, నవంబర్ 13 (మనం న్యూస్) :** నవంబర్ 11 12 తేదీలలో మెహబూబా నగర్ లో జరిగిన రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ క్రీడలో గార్ల పట్టణం జీవన్ పల్లి గ్రామానికి చెందిన ఉప్పరి శ్రీ వివేక్ సిద్ధార్థ ఖమ్మం జిల్లా జట్టు క్యాప్టెన్గా వ్యవహరించి జాతీయస్థాయి బాస్కెట్ బాల్ క్రీడలకు ఎంపిక అయినట్లు గార్ల బాస్కెట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి సూత్రపు జయశంకర్ సోమవారం ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. అదేవిధంగా రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ క్రీడలలో మహబూబాబాద్ జిల్లా జట్టు తరఫున గార్ల మండలానికి చెందిన ఉప్పరి ధనుష్ సిద్ధార్థ ముంగి ఆదిత్ రామ్ లు ద్వితీయ స్థానంలో నిలిచి సిల్వర్ మెడలను గెలుచుకున్నారు. పుట్టిన ఊరికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకొచ్చిన ఉప్పరి శ్రీ వివేక్ సిద్ధార్థ ఉప్పరి ధనూష్ సిద్ధార్థ ముంగి ఆదిత్ రామ్ లను గార్ల ఎస్ఐ బానోత్ వెంకన్న, సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, ఎంపిపి మూడు శివాజీ చౌహాన్ ఎంపిటీసి శీలంశెట్టి రమేష్ గార్ల మండల బాస్కెట్ బాల్ అసోసియేషన్ చైర్మన్ విశ్రాంత క్రీడా ఉపాధ్యాయులు వంగ రామన్న ప్రెసిడెంట్ చలమల నటేష్ సెక్రటరీ సూత్రపు జయశంకర్ వైస్ ప్రెసిడెంట్ తోడేటి రాము కత్తుల ప్రశాంత్ జాయింట్ సెక్రెటరీ ఉప్పరి శ్రీనివాస్ రెడ్డిమల్ల ఉమేష్ బూర్ల చంద్రశేఖర్ ట్రెజరర్ రావుక ఆశిష్ జైన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ అలవాల పవన్ సుమంత్ గాద్దెపాటి నరసింహారావు మహేష్ ఏసుమళ్ళ రాజశేఖర్, ఇజాస్ లు అభినందించారు.

# విద్యార్థుల మధ్యాహ్న భోజనం పరిశీలన

పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్

మధ్యాహ్న భోజనానికి అధిక నిధులు కేటాయించాలి



**కురవి, నవంబర్ 13 (మనం న్యూస్) :** కురవి మండలం (విలేజ్) గుండ్రాతి మడుగు సెకండరీ పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ... ప్రభుత్వం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు చాలీచాలని నిధులతో మధ్యాహ్న భోజనం పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల మధ్యాహ్న భోజనానికి అధిక నిధులు కేటాయించి నాణ్యమైన భోజనం అందించాలని కోరారు. విద్యార్థుల సంఖ్యతో సరిపడా మరుగుదొడ్లు మంచినీటి సౌకర్యం విద్యార్థులకు సరిపడా ఫర్నిచర్, గదులు సరిపడ లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు.

# టిఆర్ఎస్ లో చేరికలు



**మహబూబాబాద్, నవంబర్ 13 (మనం న్యూస్) :** మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డు లో స్థానిక కౌన్సిలర్ రాష్ట్ర నాయకులు మార్నేనివెంకన్న ఆధ్వర్యంలో పలువురు టిడిపి నేతలు సోమవారం టిఆర్ఎస్ పార్టీలో చేరారు. టిడిపి ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు టిడిపిలోనే ఉంటూ మహబూబాద్ మేజర్ గ్రామపంచాయతీ రెండుసార్లు వార్డు నెంబర్ గా పని చేసిన మాజీ వార్డ్ నెంబర్ సంపత్ భీష్మ ఆధ్వర్యంలో 15 కుటుంబాలు టిఆర్ఎస్ పార్టీలో చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ మరియు మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పిట్టల గోపాల్ మార్నేని కిరణ్, వద్ది నాగయ్య, స్థానిక టిఆర్ఎస్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో దూసుకపోతున్న కోరం కనకయ్య

## పెద్దకిష్టాపురం నుండి కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు – అడుగడుగునా బ్రహ్మరథం పట్టిన ప్రజలు



**గార్ల, నవంబర్ 13 (మనం న్యూస్) :** అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో తన కాళు పాశ్చర్ అయిన లెక్కచేయకుండా ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య దూసుకపోతున్నారు. సోమవారం గార్ల మండల పరిధిలోని పెద్దకిష్టాపురం గ్రామంలో మాజీ ఇన్కాంటాక్స్ అధికారి మాజీ ఎంపిపి కుమారుడు గంగావత్ రామ్ సింగ్ ఆద్వర్యంలో వివిధ పార్టీల నుండి వార్డు సభ్యులు మాజీ ఎంపిటీసిలు సర్పంచ్ లు ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య సమక్షంలో దాదాపు 300 కుటుంబాలను కాంగ్రెస్ కండువ కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్యకు అడుగడుగునా అబ్బురపరిచేవిధంగా మహిళలు యువకులు వేల సంఖ్యలో పాల్గొని బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ వైఎస్ఆర్ టిపి నాయకురాలు సుజాత, గార్ల మండల అద్యక్షులు ధనియాకుల రామారావు, పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండా వెంకట్ రెడ్డి, ముల్కనూరు ఎంపిటీసి మాజీ ఎంపిపి మాలోత్ వెంకట్ లాల్, మాజీ ఏఎంసి చైర్మన్ భూక్య నాగేశ్వరరావు గార్ల మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, శ్రేణులు పాల్గొన్నారు.

# ఎవరు ఎన్ని కుట్రలు చేసిన పాలకుర్తి గడ్డ మీద గెలిచేది కాంగ్రెస్సే...



**తొర్రూరు, నవంబర్ 13 (మనం న్యూస్):** పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి యశస్విని రెడ్డి నామినేషన్ ఆమోదించిన సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పక్షాన శాలువాతో సన్మనిచడం జరిగింది. ఈ సంద్భంగా యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఎవరు ఎన్ని కుట్రలు చేసిన పాలకుర్తి సోమేశ్వర స్వామి ఆశీస్సులతో పాలకుర్తి గడ్డ మీద గెలిచేది కాంగ్రెస్సే అని, పాలకుర్తి నియోజకవర్గ అభ్రుద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని, పాలకుర్తి నియోజకవర్గ ఓటర్లు మరియు ప్రజలు స్థానికేతరుడైన దయాకర్ రావును ఓట్లతో ఓడించి పర్వతగిరికి సగనంపాలని పిలుపునిచ్చారు, ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కష్టపడి పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్, పాలకుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు హరీష్, పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి, నాయకులు రమేష్, లోంక సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# 57, 58 డివిజన్లలో తుమ్మల ర్యాలీ

## భారీగా పాల్గొన్న మహిళలు, యువకులు



**ఖమ్మం, నవంబర్ 13(మనం న్యూస్):** సోమవారం సాయంత్రం ఖమ్మం పట్టణ 57వ డివిజన్ కార్పొరేటర్ మహమ్మద్ రసీదా బేగం ముస్తఫా ఆధ్వర్యంలో తుమ్మల విజయాన్ని ఆకాంక్షిస్తూ ఏర్పాటు చేసిన ర్యాలీలో యువకులు మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో. మాజీ మంత్రివర్యులు ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూరమణగుట్ట రూపు రేఖలు మారుస్తానన్నారు. కాలిబాట సరిగ్గా లేని రోజుల్లో రమణగుట్ట ఎక్కి పేదలకు ఇళ్ళు కట్టించానన్నారు. తాగునీటి సౌకర్యం కల్పించానని, మొన్న వచ్చినోళ్ళు ట్యాప్ లు తిప్పా అంటున్నారు, ఖమ్మం లో వాటర్ ట్యాఫ్ లు అన్ని నా హయాంలో ఏర్పాటుచేసినవేనన్నారు. ముస్తఫా పై ఉన్న అక్రమ కేసులు ఒక్క కలం పోటుతో తీసేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు తోనే రమణ గుట్ట అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జావిద్, దీపక్ చౌదరితో పాటు డివిజన్ కమిటీ కాంగ్రెస్ నాయకులు జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

**58వ డివిజన్‌లో....**

సోమవారం సాయంత్రం ఖమ్మం పట్టణ 58వ డివిజన్ బీసీ కాలనీ నాయకులు కుప్పుల చంద్రశేఖర్, వేణు, నల్లమల్ల ఆనంద్, నరసింహారావు తోపాటు స్థానిక సీనియర్ కాంగ్రెస్ నాయకులు కలిసి మాజీ మంత్రివర్యులు ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు విజయాన్ని ఆకాంక్షిస్తూ ఏర్పాటుచేసిన రావు మహిళలు యువకులు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తుమ్మల నాగేశ్వరరావుకు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ర్యాలీ అనంతరం సభను ఉద్దేశించి తుమ్మల మాట్లాడుకు డంపింగ్ యార్డ్ ను ఇపుడున్న పెద్ద మనిషి అడ్డుకుంటున్నారని, డంపింగ్ యార్డ్ మార్చే భాధ్యత నాది అని అన్నారు. పేదలకు ఇళ్ల నిర్మాణం, మహిళలకు నెలకు రెండు వేల ఐదు వందలు, ఆర్టీసీ బస్ లో ఉచిత ప్రయాణం, పేదల జీవితాల్లో మార్పు కాంగ్రెస్ పాలనలోనే జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జావిద్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు



# తుమ్మలను కలిసిన కాంగ్రెస్ నాయకులు

## చర్ల పర్యటనకు రావాలని కోరిన పరుచూరి

**చర్ల, నవంబర్ 13 (మనం న్యూస్ ) :** ఈనెల 30న జరగబోవు అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్నికల ప్రచారానికి చర్ల మండలం రావాలంటూ తుమ్మలను కోరిన మండల కాంగ్రెస్ నాయకులు. భద్రాచలం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య కు మద్దతుగా చర్ల మండలంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో పాల్గొనాలంటు సోమవారం మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను మర్యాదపూర్వకంగా ఖమ్మంలోని తుమ్మల నివాసంలో కలిసి ఎన్నికల ప్రచారం నిమిత్తం చర్ల పర్యటనకు రావాలని కోరిన ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీఎంఎస్ డైరెక్టర్ పరుచూరి రవికుమార్ సానుకూలంగా స్పందించిన తుమ్మల తప్పకుండా ప్రచారానికి వస్తానంటూ హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చర్ల డైరెక్టర్ పందిళ్ళపల్లి రాధాకృష్ణ, సీనియర్ నాయకులు బండి వేణు,తోటమల్ల వరప్రసాద్ తదితరులు కలిశారు

# కేసీఆర్‌వి మాటలే తప్ప ఆచరణ శూన్యం

## – సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్



**ఖమ్మం రూరల్, నవంబర్ 13(మనం న్యూస్):** విద్యార్థుల బలిదానాలు.. సబ్బండ వర్గాల పోరాటలతో ఏర్పడిన తెలంగాణలో కేసీఆర్ రెండు సార్లు గద్దెనెక్కి అనేక హామీలను ఇచ్చారే తప్ప ఆచరణలో అమలు చేయలేదని, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అన్నారు. సోమవారం ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం పంచాయతీలోని సింహాద్రి నగర్లో వివి డెవలపర్స్ అధినేత గరికపాటి ఆంజనేయ ప్రసాద్, స్థానిక సిపిఐ, కాంగ్రెస్ పార్టీలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కేసీఆర్ ఆర్భటంగా పథకాలను ప్రకటించి వాటిని పూర్తి స్థాయిలో అమలు చేయకుండా మరో కొత్త పథకం అంటూ ఊదరగొడతారని విమర్శించారు. రైతు రుణమాఫీ 100కు 30 శాతం మాత్రమే చేశారని, దళిత బంధు, బీసీ బందు, అరకొరగా ఇచ్చారని, గృహలక్ష్మి పథకాన్ని అటకెక్కించారని ఆరోపించారు. సుస్థిరపాలన కోసం సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పాలేరు ఎమ్మెల్యే అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కాలనీవాసులను అభ్యర్థించారు. అదేవిధంగా ఏదులాపురం, వెంపటినగర్, వరంగల్ క్రాస్ రోడ్డుకొత్తూరు,సత్యనారాయపురంలలో విస్తృత ప్రచారాన్ని ఆయశాఖలు నిర్వహించాయి. ఈ కార్యక్రమాల్లో సిపిఐ నాయకులు చెరుకుపల్లి భాస్కర్, వెన్నం భాస్కర్, మామిండ్ల సుదర్శన్రెడ్డి, బానోత్ రాంకోటి, కృష్ణ, బాబు రెడ్డి, కృష్ణరెడ్డి, యువజన సంఘం నాయకులు వెంపటి రాము, మేళ్లచెర్వు సాయి ,వెంకన్న, తేలూరి మధు, ఏర్పుల బాలకృష్ణ, రెబ్బగొండ్ల గోపి ,ఏపూరి పెద్ద గోపి, కాంగ్రెస్ నాయకులు భూక్య సురేష్ నాయక్, వెంపటి రవి,వెంపటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సభలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న పాత్రికేయులు



**దమ్మపేట, 13 (మనం న్యూస్ ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మల్లారం గ్రామంలో జరిగిన ముఖ్యమంత్రి ఆశీర్వాద సభలో ఎర్రని ఎండలో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్న పాత్రికేయులు 12 గంటలకు ముఖ్యమంత్రి కేసీఆర్ సభ ప్రారంభమవుతుందని నిర్వాహకులు తెలియజేయడంతో 11 గంటలకు హాజరైన పాత్రికేయులకు ఏర్పాటుచేసిన గ్యాలరీలో ఎటువంటి నీడ సౌకర్యం లేకుండా సుమారు నాలుగు గంటల నుండి 5 గంటల పాటు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగింది. దీంతోపాటు మీడియాకు ఇవ్వాల్సిన మీడియా పాసులు సామాన్యుల సైతం 300 నుంచి 400 మందికి ఇచ్చి మొత్తాన్ని మీడియా గ్యాలరీలో కూర్చో పెట్టడంతోఎవరు పాత్రికేయలో ఎవరు కాదో తెలియని పరిస్థితిలో అయోమయ స్థితిలో గ్యాలరీ ఉన్న పాత్రికేయులు తీవ్ర నిరాశకు గురవడం జరిగింది అలాగే పాత్రికేయులకు ఏర్పాటుచేసిన గ్యాలరీలో సరైన సౌకర్యాలు లేక బయటకు వెళ్లే పరిస్థితి లేక దిక్కు తోచని స్థితిలో పాత్రికేయులు కెసిఆర్ సభ ముగిసేంతవరకు ఉండడం జరిగింది ఏది ఏమైనా ముఖ్యమంత్రి సభకు భారీ ఏర్పాట్లు చేసిన నిర్వాహకులు కనీసం పాత్రికేయులను పట్టించుకునే పరిస్థితులు లేపడం పలువురు పాత్రికేయులు ఏర్పాట్లపై పెదవి విరవడం జరిగింది

# భద్రాచలం, పినపాక అభివృద్ధి చేస్తా

### వరద నివారణకు కరకట్ట నిర్మాణం 1000 కోట్లతో చేపడతాం

### రెండు నియోజకవర్గాల్లో దళితబంధు అమలు చేస్తాం : ప్రజా ఆశీర్వాద సభలో సిఎం కేసీఆర్

**బూర్గంపహాడ్, నవంబర్ 13 (మనం న్యూస్):** భద్రాచలం, పినపాక నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తానని సిఎం కేసీఆర్ పేర్కొన్నారు. భద్రాచలంలో వరదల నివారణకు వెయ్యి కోట్లతో కరకట్ట నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు. బూర్గంపహాడ్ మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో సోమవారం సాయంత్రం జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సిఎం కేసీఆర్ ప్రసంగించారు. భద్రాచలం, పినపాక బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే దళిత బంధు ప్రాజెక్టును పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని ఒకేసారి అమలు చేస్తామని కెసిఆర్ హామీ ఇచ్చారు.

గత వరదల్లో 14 వేల కుటుంబాలకు పదివేల సాయం చేసామన్నారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో వంద పడకల వైద్యశాల నిర్మాణం చేశామని, ఇప్పటికే రాష్ట్రంలో 103 డయాలసిస్ సెంటర్లు ప్రారంభించామని తెలిపారు. భద్రాచలం నియోజకవర్గం లో పలు వాగులపై బ్రిడ్జిల నిర్మాణం చేపడతామన్నారు. బిటిపిఎస్ థర్మల్ ప్లాంట్ తో యువతకు ఉపాధి కల్పించినట్లు తెలిపారు. పోడు భూములకు పట్టాలి ఇచ్చిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. పోడు రైతులకు తక్షణమే రైతుబంధు, రైతు బీమా సదుపాయం కల్పించామని, వారిపై ఉన్న కేసులను ఎత్తివేశామని తెలిపారు. రైతులకు ఇబ్బంది లేకుండా 300 కోట్ల రూపాయల వ్యయంతో రాష్ట్రమంతా త్రీఫేస్ కరెంటు ఇప్పించిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. ధరణి పోర్టల్ లో బయోమెట్రిక్ ఉంటేనే భూమి బదలాయింపు సాధ్యమన్నారు. అనుకున్నట్టుగా కరకట్ట నిర్మాణానికి వెయ్యికోట్లతో శ్రీకారం చుడతానని అవసరమైతే రెండు రోజులు అధికారులతో అందరితో వచ్చి ఇక్కడే ఉంటానని, ఆ ప్రాజెక్టు ప్రారంభం చేస్తానని హామీ ఇచ్చారు.



### గిరిజనులందరికీ పోడు పట్టాలివ్వాలి : రేగా కాంతారావు

ఈ ప్రాంతంలో గిరిజన బిడ్డలు ఎంతోమంది ఉన్నారని, వారందరికీ కూడా పోడుపట్టాలింకా అందలేదని, అందరికీ అందించాలని ఎంఎల్ఏ, బిఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు పేర్కొన్నారు. అధిక శాతం దళితులు దళితబంధు కోసం ఎదురుచూస్తున్నారని వారందరికీ పైలట్ ప్రాజెక్టుగా ఒకేసారి దళితబందు మంజూరు చేయాలని కోరారు. భద్రాచలం, పినపాక రెండువైపులా కూడా కరకట్టకు శ్రీకారం చుట్టాలని, ఈ ప్రాంత ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిఎం దృష్టికి తీసుకెళ్లారు. తొలుత సీఎం హెలిపాడ్ చేరుకోగానే పినపాక, భద్రాచలం అభ్యర్థులు రేగా కాంతారావు, తెల్లం వెంకట్రావు తో పాటు ఎంపీలు కవిత, నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తదితరులు సిఎంకు ఘనంగా స్వాగతం పలికారు. తొలుత కళాకారులు పాటలు పాడుతూ ఉంటే వారితోపాటు లయబద్ధంగా రేగా కాంతారావు డ్యాన్స్ చేశారు.

# కారు గుర్తుపై ఓటేసి ఆశీర్వదించండి..

### అండగా నిలబడి అభివృద్ధిని చూపిస్తా

### దళిత కుటుంబాలకు అండగా నిలిచిన ఏకైక నాయకుడు కేసీఆర్

**చింతకాని, నవంబర్13(మనం న్యూస్):** కారు గుర్తుపై ఓటేసి ఆశీర్వదించాలని బిఆర్ఎస్ మధిర అభ్యర్థి లింగాల కమల్‌రాజు కోరారు. చింతకాని మండలం సీతంపేట, తిమ్మినేనిపాలెం, తిరుమలాపురం గ్రామాల్లో కొండబాల కోటేశ్వరరావుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమల్‌రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే కెసిఆర్ సహకారంతోనే చింతకాని మండలం వ్యాప్తంగా అభివృద్ధి పనులు పూర్తి చేసుకున్నామన్నారు. దళిత కుటుంబాలకు అండగా నిలిచిన ఏకైక నాయకుడు కేసీఆర్ అని, మండలం మొత్తం ప్రతి కుటుంబానికి దళిత బంధు అందించిన బిఆర్ఎస్ కారు గుర్తుపై ఓటేసి అండగా నిలవాలని కోరారు. తిరిగి మళ్లీ అధికారంలోకి రాగానే అర్హులైన పేద మహిళలందరికీ రూ.400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తామన్నారు. అలానే కేసీఆర్ భీమా ప్రతి ఇంటికి ధీమా కింద రూ 5 లక్షల రూపాయల వరకు బీమా సౌకర్యం కల్పిస్తామన్నారు. సౌభాగ్య లక్ష్మి పథకం కింద అర్హులైన మహిళలందరికీ రూ.3000 వేల రూపాయలు జీవన భృతి అందిస్తామని పేర్కొన్నారు ఆరోగ్య రక్ష కింద రూ.15 లక్షల రూపాయల వరకు ఆరోగ్యశ్రీని వర్తింప చేస్తామని తెలిపారు. రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కేసిఆర్ కిట్, రెట్టింపు ఆసరా పెన్షన్లు, నిరంతర విద్యుత్ సరఫరా, రైతన్నలకు ఉచిత విద్యుత్ సరఫరా లాంటి ఎన్నో అద్భుతమైన సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అమలు చేసి ప్రతి ఇంటికి అందించిన ఘనత కేసీఆర్‌దేనన్నారు కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 24 గంటలు పాటు విద్యుత్ సరఫరా అందించిన రాష్ట్రం ఒక తెలంగాణ మాత్రమే అన్నారు. కారు గుర్తుపై ఓటు వేసి అభివృద్ధి, సంక్షేమంలో దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని నిల్పిన కేసీఆర్ కి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సిపిఐ అభ్యర్థి కూనంనేని గెలుపే మన ధ్యేయం

### కూనంనేని గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం.. : కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గద్దల రమేష్..

**పాల్వంచ, నవంబర్ 13(మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ, సిపిఎం, టీజేఎస్ బలపరిచిన సిబిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావును గెలిపిస్తే అభివృద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, సర్పంచ్ గద్దల రమేష్ తెలిపారు. కూటమిలో భాగంగా సిపిఐ పార్టీకి టికెట్ కేటాయించినప్పటికీ, అందరం సహకరిస్తామని అన్నారు. అలాగే అన్ని పార్టీల సమక్షంలో కార్యకర్తలను కలుపుకొని సిపిఐ ఎమ్మెల్యే అభ్యర్థి కూనంనేని వెళ్తారని పేర్కొన్నారు. బిఆర్ఎస్ బిజెపి, పార్టీలను ఓడించాలంటే అందరూ గెలుపుకి సహకరించాలని తెలిపారు. కూనంనేని సాంబశివరావు గెలిస్తేనే అందరికీ న్యాయం జరుగుతుందని , అన్ని వర్గాల ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అందుతాయని సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్ఎండి కోఆర్డినేటర్ బుద్ధి కిషోర్, టౌన్ యూత్ అధ్యక్షులు,అధ్యక్షులు మధు, గిరిప్రసాద్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ప్రసాద్, గ్రామ అధ్యక్షులు మల్లయ్య, రాము నాయక్, హనుమంత్, సతీష్, రాములు, తదితరులు పాల్గొన్నారు.





# హైదరాబాద్ లో ఉండే వ్యక్తి లోకల్ ఎలా అవుతాడు....!

### –ఇందిరమ్మ రాజ్యం వస్తేనే మన బతుకులకు వెలుగులు

### – ఆత్మీయ సమ్మేళనంలో పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**ఖమ్మం రూరల్, నవంబర్ 13(మనం న్యూస్):** హైదరాబాద్ లో స్థిరపడి రాజకీయ లబ్ధికోసం తిరిగి వస్తే ఆ వ్యక్తి లోకల్ ఎలా అవుతాడని... ఇప్పుడు మళ్లీ ఓడిపోతే హైదరాబాద్ కు తిరిగి వెళ్లి పోతాడని పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్థానిక ఎమ్మెల్యే కందాలను ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఖమ్మం రూరల్ మండలంలోని రాజీవ్ స్వగృహకాలనీలో సోమవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంతోనే అందరి బతుకులకు వెలుగులు వస్తాయన్నారు. ఈసారి అధికారంలోకి వచ్చేది పక్కా కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలిపారు. ఈ విషయాన్ని ఎవరిని అడిగినా చెబుతారని పేర్కొన్నారు. రాష్ట్రంలోనే కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజారిటీ వచ్చేలా తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.



# కేసీఆర్ తోనే సమగ్రాభివృద్ధి

### – వైరా బిఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్ లాల్

### – మండలంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం

**ఏన్కూరు, నవంబర్ 13(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రం సీఎం కేసీఆర్ తోనే సమగ్రాభివృద్ధి చెందుతుందని వైరా బిఆర్ఎస్ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ అన్నారు. సోమవారం ఏన్కూరు మండలంలోని నూకలంపాడు, జన్నారం, జన్నారం ఎస్టీ కాలనీ, కోనాయిపాలెం, గార్లఒడ్డు, ఏన్కూరు, టిఎల్ పేట గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ, ఎన్నికల మేనిఫెస్టోను, బిఆర్ఎస్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. ఈ సందర్భంగా మదన్ లాల్ మాట్లాడుతూ.. పోరాడి సాధించుకున్న తెలంగాణాను సీఎం కేసీఆర్ దేశంలోనే నెంబర్ వన్ గా నిలిపారన్నారు. ధరణి, రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, మిషన్ భగీరథ, 24 గంటల ఉచిత విద్యుత్, దళితబంధు, బీసీ బంధు వంటి అనేక సంక్షేమ పథకాలను సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బాదావత్ బుజ్జి, దిశా జిల్లా కమిటీ సభ్యులు బాదావత్ బాలాజీ, పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సురేష్ నాయక్, గార్లఒడ్డు దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ భూక్య చందులాల్, ఎంపీటీసీ వాసిరెడ్డి వెంకటేశ్వర్లు, సర్పంచులు భూక్య శివ, చిర్రా రుక్మిణి, వర్స మల్లేష్, భూక్య విజయకుమారి, భూక్య కాంతి బాలాజీ, గూగులోతు ప్రసాద్, ఉప సర్పంచులు నామా వెంకయ్య, వేముల రమేష్ బాబు, నాయకులు యండ్రాతి మోహన్ రావు, పొన్నం హరికృష్ణ, ఏరువ నవీన్, చిర్రా వెంకన్న, పఠాన్ జలాల్ ఖాన్, చీటి కోటేశ్వరరావు, ముదిగొండ నాగేశ్వరరావు, పిల్లలమరి రాంబాబు, పూర్ణకంటి నాగరాజు, అజ్మీర రైలు, శంకర్, షేక్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# సండ్రను ప్రజలే గెలిపిస్తారు

**చంద్రుపట్ల గ్రామ సర్పంచ్ గొల్లమందల ప్రసాద్**



**కల్లూరు, నవంబర్12(మనం న్యూస్):** ప్రజలు సురక్షితంగా, సుఖ,సంతోషాలతో ఉన్నారంటే గొప్పతనం ప్రజలది కాదు. ప్రజలను పాలించే రాజులది. నిబద్ధతతో కూడిన పరిపాలన అందించిన రాజుల రాజ్యాలు ప్రజల మదిలో నిలిచిపోయాయని చరిత్ర చెప్తుతుంది. ఒక దేశ అభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలు.ఆ గ్రామాభివృద్ధికి గ్రామసర్పంచ్ పాత్ర కీలకం. కానీ దేవుడు వరమిచ్చిన పూజారి కరుణించలేదన్నట్లు గ్రామాన్ని అభివృద్ధి చేయాలన్న సంకల్పం సర్పంచ్ కు ఉన్న నిధులు ఇచ్చే ప్రభుత్వం లేకపోతే చేసేది ఏమీ లేదు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక నిధులకు కొరతలేదని అడిగినదే తడువుగా నిధులు మంజూరు చేసి గ్రామాల అభివృద్ధికి సహకరిస్తుందని సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కు, రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుకు చంద్రుపట్ల గ్రామసర్పంచ్ గొల్లమందల ప్రసాద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధిని ఆయన మాటల్లోనే విందాం.

**చంద్రుపట్ల గ్రామపంచాయతీలో 9 సంవత్సరాలలో 8.50 కోట్ల రూపాయల అభివృద్ధి జరిగింది.గ్రామసర్పంచ్ గా మీ స్పందన ఏమిటి?**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చాక గ్రామ పంచాయతీలకు అత్యధిక నిధులు కేటాయించడంతో గ్రామఅభివృద్ధికి ఏం పనులు అవసరమో గుర్తించి నిరభ్యంతరంగా పనులు చేసుకోగలుగుతున్నాం. నేను సర్పంచ్ గా నాలుగున్నర సంవత్సర కాలంలో దాదాపు 4.50 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేయించా. ఇంతకంటే సంతృప్తి ఏముంటది.

**గ్రామాభివృద్ధిలో మీకు సంతృప్తినిచ్చే పనులు కాకుండా ప్రజలు మెచ్చి గ్రామానికి ఉపయోగపడే శాశ్వత పరిష్కార పనులు ఏమైనా చేశారా...?**

ఎమ్మెల్యే సండ్ర సహకారంతో చాలానే చేశాను. ముఖ్యంగా తరతరాలుగా స్మశాన వాటిక లేక ఇబ్బందులు పడుతున్న దళిత కుటుంబాలకు యస్ యస్ పి అధికారులను ఒప్పించి రెండు ఎకరాల భూమిలో వైకుంఠధామం నిర్మాణం చేశాం. గతంలో విద్యుత్ స్తంభాలు సక్రమంగా లేక విద్యుత్ తీగలు కిందకు వేలాడుతూ ప్రమాదకర స్థితిలో ఉంటే 36 కొత్త విద్యుత్ స్తంభాలు, ఆరు మినీ ట్రాన్స్ ఫారమ్ లు, హెవీ ట్రాన్స్ ఫారమ్ ఒకటి ఏర్పాటుచేసి ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపించాము. గ్రామానికి రెండు కమ్యూనిటీ హాలులు మంజూరు చేయించాము. ఒకటి నిర్మాణంలో ఉంది. 70 శాతం సీసీ రోడ్ల నిర్మాణం జరిగాయి. మన ఊరు మనబడి కార్యక్రమంతో 29 లక్షలతో ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి.

**గ్రామంలో సంక్షేమ పథకాల పరిస్థితి ఏమిటి?**

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే సండ్ర ప్రజలకు అందించిన సహకారంతో దాదాపు అన్ని కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందాయి. 145 మందికి కళ్యాణలక్ష్మి, 82 మందికి సీఎం రిలీఫ్ ఫండ్, ఆసరా పింఛన్ 438 మంది వికలాంగులు 74, 1453 మంది రైతులకు రైతుబంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్ సబ్సిడీ, కెసిఆర్ కిట్, కళ్ళజోళ్ళు, డబుల్ బెడ్ రూమ్ లు ఏదో ఒక రూపంలో లబ్ధి పొందినవాళ్లే.

**గతంలో కూడా సర్పంచ్ చేశారట.. అప్పుడు అభివృద్ధి పనులు ఏమి చేయలేదా?**

గతంలో సర్పంచ్ నేను కాదు నా భార్య శోభారేఖ. ఆమెకు సహకారిగా ఉంటూ ప్రజలకు సేవ చేసాం. అప్పటి ప్రభుత్వం సహకారంతో 15 ఎకరాల భూమిని ఇళ్ల స్థలాలు లేని 350 మంది నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇప్పించాం. 300 మందికి పింఛన్లు మంజూరు చేయించి 260 మంది లబ్ధిదారులకు ఒకేరోజు గ్రామసభ ద్వారా ఇవ్వడం జరిగింది. 120 మంది ఇండ్లు మంజూరు. ఎస్సీ కాలనీలో రిటైనింగ్ వాల్స్, అంతర్గత రోడ్లు మరమ్మతులు చేయించాం.

**సర్పంచ్ గా సంతృప్తినిచ్చింది ఎప్పుడు. అప్పుడా? లేక ఇప్పుడా?**

అప్పుడు గ్రామ అభివృద్ధితో పాటు ప్రజలకు వ్యక్తిగత పనులు చేయడం ద్వారా సంతృప్తి పొందాను. ఇప్పుడు గ్రామ అభివృద్ధికి సహాయపడినందుకు సంతోషంగా ఉంది.

**9 కోట్ల రూపాయల నిధులిచ్చి గ్రామ అభివృద్ధికి తోడ్పడిన ఎమ్మెల్యే సండ్రకు ఎన్నికల్లో మీరిచ్చే గిఫ్ట్ ఏమిటి?**

చంద్రుపట్ల గ్రామం నుండి 1000 మెజారిటీ పైనే అందించి ఆయన రుణం తీర్చుకుంటాము

**అంత ఖచ్చితంగా ఎలా చెప్పగలుగుతున్నారు..?**

అహంకారం లేని వ్యక్తి. అధికార పార్టీలో లేకపోయినా పది సంవత్సరాలు ప్రజల కోసం సామాన్య కార్యకర్తల పనిచేశాడు. అధికార పార్టీలోకి వచ్చాక ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేశాడు.నిరంతరం ప్రజల మధ్యనే ఉన్నాడు. మూడుసార్లు ప్రజలే గెలిపించారు మళ్లీ ప్రజలే గెలిపిస్తారు

**ఎమ్మెల్యే సండ్ర పై మీ వ్యక్తిగత అభిప్రాయం ఏంటి?**

ఇటువంటి ఎమ్మెల్యేను గతంలో ఎన్నడూ చూడలేదు. గతంలో ఎమ్మెల్యేలను కలవాలంటే ఇబ్బంది పడేవాళ్లు. ఎన్నికలతో సంబంధాలు లేకుండా మన గ్రామాలలోనే అనునిత్యం ప్రజలతోనే ఉండే వ్యక్తి. ఇటువంటి వ్యక్తి మన నియోజకవర్గంలో ఉండడం అదృష్టం. నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే సండ్రను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేశారు. షాడో నాయకులతో ఇబ్బందులేమైనా వచ్చాయా?**

సహకారమే తప్ప ఎటువంటి సమస్యలు తలెత్తలేదు. ఎమ్మెల్యే అన్ని వర్గాల నాయకులను సమన్వయపరుస్తూ అందరి సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేసేలా పని చేయించాడు. అదే ఆయన గొప్పతనం. అందుకే నాలుగోసారి ఎమ్మెల్యేగా గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

**మళ్లీ రిజర్వేషన్ కొనసాగితే సర్పంచ్ గా పోటీలో ఉంటారా? ఒకవేళ పోటీలో ఉంటే ప్రజలు ఆదరిస్తున్నారనే నమ్మకం ఉందా?**

ప్రజలకు సేవ చేయాలనిది నా ఆశయం. ఖచ్చితంగా పోటీలో ఉంటా. గతంలోనూ, ఇప్పుడు సర్పంచ్ గా గ్రామానికి చేసిన సేవ ప్రజలకు తెలుసు. ఆదరిస్తారా? లేదా? అనేది ప్రజల నిర్ణయం.ప్రజల నిర్ణయానికి ఏ నాయకుడైన కట్టుబడి ఉండాల్సిందే..

## జలగం గూటికి ప్రజాప్రతినిధులు



**పాల్వంచ, నవంబర్ 13(మనం న్యూస్ ):** పాల్వంచ బసవతార కాలనీలో డాక్టర్ బి.ఎస్.రావు నివాసం వద్ద స్వతంత్ర అభ్యర్థి జలగం వెంకట్రావు గారికి పాల్వంచ మండలానికి చెందిన 6 గురు సర్పంచులు సోమవారం మద్దతు పలికారు.జలగం గెలుపుతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు.జలగం వెంకటరావు కు మద్దతు తెలిపిన వారిలో లక్ష్మీదేవి పల్లి సర్పంచ్ విజయ్ మరియు డాక్టర్ బి ఎస్ రావు, బసవతారక కాలనీ సర్పంచ్ జరుపుల కాశమ్మ, బిక్కు తండా సర్పంచ్ అమర్ సింగ్, రంగాపురం సర్పంచ్ హరి, సూరారం సర్పంచ్ రవీందర్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండపుగంటి శ్రీనివాస్, భోగి లక్ష్మయ్య, ఎక్స్ ఎంపిటిసి బానోత్ రాము, మద్దుల వీర మోహన్ రావు, సర్పంచ్ బాలు తదితరులు పాల్గొన్నారు.

## మధిర, వైరా నియోజకవర్గాలకు ఫిర్యాదులుంటే తెలియజేయండి : పరిశీలకులు కానా రామ్

**ఖమ్మం, నవంబర్ 13(మనం న్యూస్):** అసెంబ్లీ సాధారణ ఎన్నికల దృష్ట్యా మధిర, వైరా నియోజకవర్గాలకు సంబంధించిన ఫిర్యాదులు ఏమైనా ఉన్నట్లైతే తనకు తెలియజేయాలని సాధారణ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ కానా రామ్, ఐ.ఏ.ఎస్. తెలిపారు. సోమవారం ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఒక ప్రకటనలో సాధారణ ఎన్నికల దృష్ట్యా ఖమ్మం జిల్లాలోని మధిర, వైరా నియోజకవర్గాలలో ఎన్నికలకు సంబంధించిన ఉల్లంఘనలు, ఫిర్యాదులు ఏమైనా ఉన్నట్లైతే, వాటిని స్వయంగా స్వీకరించడానికి మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఖమ్మం లోని ఆఫీసర్స్ గెస్ట్ హౌజ్ లో (ఎన్ఎస్పి గెస్ట్ హౌజ్) అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు. అదే విధంగా ఫోన్ నెంబర్ 9398560944 ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని, తనకు వచ్చే ఫిర్యాదులపై స్పందించి చర్యలు తీసుకుంటానని ఆయన పేర్కొన్నారు. ఎవరైనా ఫిర్యాదు చేయదలచిన వారు స్వయంగా గాని లేదా ఫోన్ ద్వారా గాని ఫిర్యాదులు చేయవచ్చని ఆయన తెలిపారు.

## ఎన్టీఆర్ కాలనీ లో కాంగ్రెస్ కీ అపూర్వ స్పందన....

**సత్తుపల్లి, నవంబర్ 13(మనం న్యూస్):** సత్తుపల్లి పట్టణంలోని 8,9,20, ఎన్టీఆర్ కాలనీ వార్డు ల్లో సోమవారం కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అపూర్వ స్పందన లభించింది. పట్టణ ప్రజలను కలుసుకొని స్థానిక ముద్దు బిడ్డ గా మీ ఇంటి ఆడబిడ్డ గా ఆశీర్వదించాలని అభ్యర్థి మట్టా రాగమయి కోరారు. తమ కుటుంబం ప్రజా సేవకే అంకితమైందని, ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసే అవకాశం కల్పించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ కార్డు లను ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, పలువురు కాంగ్రెస్, సిపిఐ, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## అక్రిడేషన్ ఉంటేనే కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు ఎంట్రీ

**బూర్గంపహాడ్, నవంబర్ 13 (మనంన్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక నియోజకవర్గం, బూర్గంపహాడ్ మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో నిర్వహించే కేసీఆర్ ఆశీర్వాద సభకు జిల్లా పాత్రికేయులకు (మీడియా) అనుమతి పాసులు ఇవ్వ లేదు. రాజకీయ నేతలు ఏకపక్షంగా వ్యవహరిస్తూ ఒక సామాజిక వర్గానికి కొమ్ము కాస్తూ ఒంటెద్దు పోకడ పోతూ పాత్రికేయులకు అనుమతి పాసులు ఇవ్వకుండా వ్యవహరించారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. అక్రిడేషన్ ఉన్నవారికి మాత్రమే పాసులు జారీ చేస్తూ, మిగిలిన పాత్రికేయులకు అనుమతి పాస్ లు ఇవ్వకుండా ముఖం చాటేశారు. మీడియా పాస్ లు కావాలని పాత్రికేయులు కోరినప్పటికి స్పందించిన వారు లేరు. తమ ఎన్నికల ప్రచారం కవరేజ్ కోసం, వార్తలు రాయడానికి మాత్రం చిన్న, పెద్ద అన్ని పేపర్లు, చానల్స్ కావాలి. ఇలాంటి సందర్భాలు వస్తే మాత్రం కొందరి మాటలు వింటూ విభజించి పాలించు అన్న చందంగా అక్రిడేషన్ ఉన్న, అక్రిడేషన్ లేని మీడియా అంటూ విభజించి పాత్రికేయలను తీవ్రంగా అవమానిస్తున్నారు. దీనిని ఖండించి అందర్నీ సమన్యాయంగా చూడాలని సూచించాల్సిన కొందరు సీనియర్ పాత్రికేయులు కూడా ఇవేమీ పట్టనట్లు మౌనంగా వ్యవహరించడం కొసమెరుపు. ఈ సంఘటనతో పినపాక నియోజకవర్గ అధికార పార్టీ నేతలకు మీడియా పై ఉన్న ఆదరణ ఎంత గొప్పదో ఇట్టే అర్థమౌతుందని పాత్రికేయులు తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.

# లోకల్ బిడ్డ కందాకు పాలేరు అండ

**... ప్రజల మద్దతు చూస్తుంటే గెలిచినంత ఆనందంగా ఉంది**

**...కందాల ముఖ్య అనుచరుడు మోర ప్రశాంత్**



**కూసుమంచి, నవంబర్ 13 (మనం న్యూస్)** :పాలేరు లోకల్ బిడ్డ ,పాలేరు గడ్డ కందాల అడ్డ , ప్రజలారా మీరు ఎటువైపు , కందాల వైపు ఉండండి,నాన్ లోకల్ వారిని ఓడించండి అని, కందాల ముఖ్య అనుచరుడు మోరా ప్రశాంత్ పాలేరు నియోజకవర్గ ఓటర్ మహాశయులకు పిలుపునిచ్చారు ,పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా విస్తృతంగా ప్రచారం చేస్తున్న ఆయన ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ .....పాలేరు నియోజకవర్గంలో ప్రజల మద్దతు చూస్తుంటే కందాల గెలిచినంత ఆనందంగా ఉందని , మెజార్టీ చూసుకోవటమే తరువాయి అన్నట్లుగా ఉందని కందాల ముఖ్య అనుచరుడు మోరా ప్రశాంత్ అన్నారు, అహంకారం తోఎక్కడి నుండో వచ్చి పాలేరులో పోటీ చేసి అవాకులు చివాకులు పేలుతున్న వ్యక్తి ఒకవైపు..ఉంటే,ఆత్మవిశ్వాసం తో పాలేరు ప్రజలకు సేవ చేస్తున్న కందాల ఇంకోవైపు..ఉన్నారు అని తెలిపారు, మాటల గారడి తో ,మాయ మాటలతోప్రజలను బురిడీ గొట్టించిచే వ్యక్తి ఒకవైపు ఉంటే, కష్టంలో ఉన్న ప్రతి వారికి సహాయం చేసే కందాల కుటుంబం చేతులు ఇంకోవైపు..ఉన్నాయి అని సగర్వంగా తెలిపారు, డబ్బు మూటలతో ఎలక్షన్ కోసం వచ్చిన వలస నాయకుడు ఒకవైపు ఉన్నాడు, తన సంపాదనను గత నాలుగేళ్లుగా పేద ప్రజలకు పంచుతున్న జనహృదయనేత , జనం మెచ్చిన నేత ,ప్రజలు మెచ్చిన నాయకుడు కందాల ఉపేందర్ రెడ్డి ఇంకోవైపు..ఉన్నారని ప్రజలకు గుర్తు చేశారు, సంతలో పశువుల వలె నాయకులను కొంటున్న వాడు ఒకవైపు ఉన్నాడు ప్రజలారా తస్మాత్ జాగ్రత్త అలాంటి వలస పక్షుల మాటలు నమ్మవద్దని హితవు పలికారు మోర ప్రశాంత్,నిత్యం పేద ప్రజల కోసం పాటుపడే లోకల్ ముద్దుబిడ్డ తన ఆస్తిపాస్తులు మొత్తం ప్రజాసేవకు ధారబోస్తున్న , అడిగిన వెంటనే కాదనకుండా వరాలిచ్చే మన కందాల సారు ఇంకోవైపు ఈ ఎన్నికల రణరంగంలో ఉన్నారని తెలిపారు, ఎమ్మెల్యేగా గెలిస్తే పెద్ద కాంట్రాక్టులు ఎలా తెచ్చుకోవాలి అని ఆలోచించే ఎక్కడి నుండో వచ్చి ఇక్కడ పోటీ చేసిన నాయకుడు ఒకవైపు ఉంటే,పేద విద్యార్థులకు ఉన్నత విద్యావకాశం కల్పించాలి అని ఆలోచించి , ఉచిత కోచింగ్ సెంటర్లు పెట్టి, విదేశీ విద్యకు డబ్బులు అందించి,విద్యాలయాల్లో విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా సౌకర్యాలు కల్పించిన, నిత్యం చదువుకునే వారి గురించి ఆలోచిస్తూనే , వారు భవిష్యత్తు బాగుపడాలని, వారి కుటుంబాలు బాగుపడాలని ఆలోచించే నాయకుడు ప్రస్తుత పాలేరు శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి ఇంకోవైపు ఉన్నారని, ప్రజలారా ఆలోచించి కందాల ఉపేందర్ రెడ్డిని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని, కందాల ఉపేందర్ రెడ్డి ముఖ్య అనుచరులలో ఒకరైన మోర ప్రశాంత్ పాలేరు నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు.

# ఎంపీ నామ అవిరళ కృషి, స్థానిక నాయకత్వం సహకారం

... సీఎం సభ విజయవంతం

... దీపావళి పండుగను సైతం పక్కకు పెట్టి, సమన్వయ పర్చిన ఎంపీ నామ

... పార్టీ స్థానిక నాయకత్వానికి, పార్టీ శ్రేణులకు నామ కృతజ్ఞతలు

... ఇదే స్ఫూర్తితో పని చేసి మెచ్చా నాగేశ్వరరావును భారీ మెజార్టీతో గెలిపించాలి

... బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు



**దమ్మపేట, నవంబర్ 13(మనం న్యూస్):** బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు అవిరళ కృషి, నిత్య పర్యవేక్షణ, స్థానిక నాయకత్వం, ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, ఎన్నికల ఇంచార్జి ఉప్పల వెంకటరమణ సంపూర్ణ సహకారంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సీఎం కేసీఆర్ రెండో విడత ప్రజా ఆశీర్వాద సభ అద్భుతంగా విజయవంతమైంది. దీపావళి పండుగైనప్పటికీ నామ రేయింబవళ్లు స్థానిక నాయకత్వానికి, ఎమ్మెల్యే కి ఫోన్లు చేసి, వారిని సమన్వయపర్చి, సభకు సమాయత్తం చేయడం జరిగింది. అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి మండలాల నాయకులు, పార్టీ శ్రేణులు నామకు పూర్తి సహకారాన్ని అందించాయి. ఎంపీ నామ పండుగను సైతం పక్కకు పెట్టి, సీఎం సభ విజయవంతమే ఏకైక లక్ష్యంగా పని చేయడం గమనార్హం. ఎక్కడా చిన్న పొరపాటుకు కూడా ఆస్కారం లేకుండా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసి, జనసమీకరణ చేయడం విశేషం. సీఎం కేసీఆర్ ఆదేశాలతో ఎంపీ నామ నాగేశ్వరరావు అశ్వారావుపేట ప్రజా ఆశీర్వాద సభ విజయవంతానికి మొదటి నుంచి శ్రమించారు.సభా వేదిక ఏర్పాటు, జన సమీకరణ, తదితర విషయాల్లో ఎంపీ నామ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, స్థానిక నాయకత్వాన్ని సమైక్యం చేశారు. ఎంపీ నామ నాగేశ్వరరావు పడ్డ శ్రమ, కృషి సభ విజయవంతంలో స్పష్టంగా కనిపించింది. నామ కృషిని స్థానిక , రాష్ట్ర నాయకత్వం ప్రశంచించింది..నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, స్థానిక నాయకత్వం కృషితో సోమవారం జరిగిన సీఎం దమ్మపేట సభకు జనం, పార్టీ శ్రేణులు తండోపతండాలుగా గుంపులు గుంపులుగా తరలిరావడం జరిగింది.సభ విజయవంతానికి శ్రమించిన, సహకరించిన స్థానిక ఎమ్మెల్యే, నాయకత్వం, పార్టీ శ్రేణులకు ఎంపీ నామ నాగేశ్వరరావు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఇదే స్ఫూర్తితో పని చేసి, మెచ్చా నాగేశ్వరరావు ను బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిపించాలని నామ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.

# పలువురు కాంగ్రెస్ లో చేరిక




**ఖమ్మం రూరల్, నవంబర్ 13(మనం న్యూస్):** మండలంలోని తనకంపాడు గ్రామానికి చెందిన పలు కుటుంబాలు కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో సోమవారం కాంగ్రెస్లో చేరాయి. సాయి గణేష్ నగర్ లోని పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో వీరికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. పాలేరులో శీనన్నను అధిక మెజారిటీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో నరసింహులు, గోపయ్య, సీతయ్య, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## వైరా మున్సిపాలిటీ 2 వార్డు లో 30 కుటుంబాలు బీఆర్ యస్ లో చేరిక

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిన మదన లాల్**



**వైరా, నవంబర్ 13(మనం న్యూస్):** వైరా మున్సిపాలిటీలోని 2వ వార్డులో బత్తుల చిన్ని, ఓర్సు పుల్లమ్మ,,గడదాసు స్వాతి. ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కి చెందిన 30 కుటుంబాలు సోమవారం వైరా నియోజకవర్గ బీఆర్ యస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ సమక్షంలో బీఆర్ యస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా బాణోత్ మదన్ లాల్ వారికి పార్టీ కండవ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మదన్ లాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పెద్ద ఎత్తున పింఛన్ లు పెంచి అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ మరల రాష్ట్రంలో ముఖ్యమంత్రి కావాలి అని ప్రజలు కోరుకుంటున్నారు.కేసీఆర్ వస్తే కేసీఆర్ బీమ ప్రతి ఇంటికి దీమా 5 లక్షలు,అన్నపూర్ణ పథకం ద్వారా అందరికీ సన్న బియ్యం,అసర పెన్షన్,రైతు బందు 16000 పెంపు,నియోజకవర్గానికి ఒక గురుకులం ఏర్పాటు,15 లక్షలు తో ఆరోగ్య రక్ష,మహిళలకు సౌభాగ్య లక్ష్మి ద్వారా ప్రతి నెల 3000, గ్యాస్ సిలిండర్ 400, మహిళ సమాఖ్యలకు సొంత భవనాలు ఇవ్వాడం జరుగుతుంది.మంచి మనసుతో మీరు మమ్మల్ని ఆశీర్వాదించి కారు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలి అని మదన్ లాల్ అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ యస్ పట్టణ అధ్యక్షుడు మద్దెల రవి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీత రాములు, దిశ కమిటీ సభ్యులు కట్టా క్రిష్ణార్జున రావు,వర్తక సంఘం అధ్యక్షుడు కౌన్సిలర్ వనమా విశ్వేశరావు,బీఆర్ యస్ జిల్లా నాయకులు డాక్టర్ కాపా మురళి క్రిష్ణా, మాదినేని రామానారయణ,రామలయం చైర్మన్ మిట్టపల్లి సత్యం బాబు,మేదరమెట్ల శ్రీనివాస్ రావు, ఏదునూరి శ్రీనివాస్ రావు,మాదినేని ప్రసాద్ బాణోత్ సక్కుబాయి,బిబా సాహెబ్,దొంతేబోయన వెంకటేశ్వర్లు,దొంతేబోయన గోపి,అదురి ప్రేమ్,వల్లేపు రాము,వేముల రవి,బత్తుల లింగరావు,దేవల్ల శ్రీను,సైదులు,ముల దుర్గా ప్రసాద్,,బత్తుల వెంకటేష్,వజినేపల్లి చక్రవర్తి,గుగులోత్ శివ మాచర్ల శంకర్,గుజ్జర్లపుడి దేవ రాజు,దాసరి శ్రీనివాస్ రావు,, పుప్పల అనంతరమయ్య,ఏలురి నరసింహారావు,మంచికంటి అప్పారావు,మాదినేని లక్ష్మణ్,యండ్రతి గోపాలరావు, సోమవారం వల్లేపు రాము,వాంకుడోత్ విరన్న ,మాడుపల్లి క్రిష్ణా,నల్లగొండ నాని,ముదిగొండ పుల్లయ్య పాల్గొన్నారు.

## నేలకొండపల్లి బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి

**– పొంగులేటి సమక్షంలో చేరిక**



**నేలకొండపలి, నవంబర్ 13(మనం న్యూస్):** నేలకొండపల్లి మండలం రాయి గూడెం గ్రామం లోని సుమారు 50 కుటుంబాలకు చెందిన వారు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఖమ్మంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఈ చేరికలు జరిగాయి. పార్టీలోకి చేరిన వారందరికీ సముచిత ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారిలో నంబూరి రామారావు, నంబూరి శ్రీనివాస రావు, నంబూరి నరేంద్ర, నంబూరి నరేష్, కోసూరి పానకాలు, కోసూరి రాజబాబు, పిట్టల నర్సింహారావు, కోసూరి వెంకటేశ్వర్లు, కోసూరి సైదులు, లింగం వీరబాబు, కోసూరి రమేష్, కోసూరి రాంబాబు తదితరులు ఉన్నారు.

# ధన బలానికి జనపలానికి మధ్య పోటీ

.. రంగులు మార్చే రాజకీయాలను చిత్తుగా ఓడించాలి
.. జనం కోసం నికరంగా నిలిచే వారిని గెలిపించాలి
.. పాలేరులో ఎర్రజెండా ఎగరటం ఖాయం
.. సిపిఐ(ఎం) పాలేరు అభ్యర్థి తమ్మినేని వీరభద్రం



**నేలకొండపల్లి, నవంబర్ 13(మనం న్యూస్):** రానున్న 30వ తేదీన పాలేరులో జరుగుతున్న ఎన్నికల్లో ధన బలానికి జన బలానికి మధ్య పోటీ జరుగుతుందని ఈ ఎన్నికల్లో ఎర్రజెండా ఎగరటం ఖాయమని సిపిఐ(ఎం) పాలేరు నియోజకవర్గం అభ్యర్థి తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. సోమవారం మండలంలోని మోటాపురం, రాజేశ్వరపురం, అమ్మగూడెం, చెన్నారం, కొత్తూరు మ మంద్రాజుపల్లి గ్రామాలలో విస్తృతంగా జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డప్పు వాయిద్యాలు, కోలాట నృత్యాలు, మంగళహారతులు, పూలమాలలతో తమ్మినేనికి జనం నీరాజనం పలికారు. ఆయా గ్రామాలలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన ఎన్నికల సభలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఎన్నికల్లో బూర్జువా పార్టీలు భారత రాజ్యాంగాన్ని భ్రష్టు పట్టించేలా, ప్రజాస్వామ్య విలువలను మంట కలిసేలా వ్యవహరిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పోరేట్ శక్తులు రాజకీయాలలో చేరి కలుషితం చేస్తున్నారని మండిపడ్డారు. స్వార్థ యోజనాల కోసం అధికార దాహంతో పూటకో పార్టీ మారుతూ ప్రజా సమస్యలను విస్మరిస్తున్నారని విమర్శించారు. కార్పొరేట్ వ్యక్తులు చట్టసభలకు వెళ్లడంతో పేదల సమస్యలు పట్టింపు లేదన్నారు. అసెంబ్లీలో ఏనాడు ప్రజా సమస్యలపై గల మెత్తని వారిని, అవకాశవాదం డబ్బు మదం అహంకారంతో రంగులు మార్చే రాజకీయాలను రానున్న ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలన్నారు. పాలేరు ఎన్నికల్లో అవకాశవాద, కార్పొరేట్ వ్యక్తులు పోటీ చేస్తున్నారని, వారు గతంలో ఏ పార్టీలో ఉన్నారో, నేడు ఏ పార్టీ తరపున పోటీ చేస్తున్నారో, రేపు మరే పార్టీలోకి చేరుతారో చెప్పుకోలేని, నమ్మకం లేని పరిస్థితుల్లో వారు ఉన్నారన్నారు. జనం సమస్యలు మరచి నిద్రపోయే వ్యక్తులకు ఓటు అనే ఆయుధాన్ని ఇవ్వడం వల్ల ప్రయోజనం శూన్యమన్నారు. జనం వెన్నంటే ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం నికరంగా నిలుస్తున్న తనకు ఓటు వేసి గెలిపించడం ద్వారా చట్టసభలలో ప్రజావాణి వినిపిస్తానన్నారు. రాజకీయాలంటేనే పరిచయం లేని వ్యక్తి 2014లో సిపిఎం దయతో ఎంపీగా ఎన్నికై డబ్బు అహంకారంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది అసెంబ్లీ సీట్లను గెలిచి తీరుతానని శబదాలు చేసే వ్యక్తి, ముందు తన గెలుపు సంగతి ప్రశ్నార్థకంగా మారుతున్న విషయాన్ని గ్రహించుకోవాలన్నారు. పాలేరు ప్రజలు చాలా చైతన్యవంతమైన వారని నీ ఊసరవెల్లి రాజకీయాలను ఇక్కడ సాగనివ్వరన్నారు. 2004లో ఖమ్మం నియోజకవర్గంలో జరిగిన ఫలితాల మాదిరిగా పాలేరులో రానున్న ఎన్నికల్లో ఎర్రజెండా ఎగరటం ఖాయమన్నారు. రాష్ట్రంలో హంగు వస్తుందని బిజెపి కలలు కంటుందని జంపు జిలానీలతో అధికారం చేపడతామన్న ఆశలు నెరవేరవేరన్నారు. 70 ఏళ్ల కాంగ్రెస్ చరిత్రలో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. ఇట్లాంటి జంపు జిలానీలను ప్రజలు నమ్మి మోసపోవద్దన్నారు. పార్టీల విధానాలు, సిద్ధాంతాలపరంగా జనం కోసం చిన్ననాటి నుండి తెలంగాణ సాయుధ పోరాటంలో ఉద్యమించి స్ఫూర్తిగా నిలిచిన కుటుంబం నుంచి వచ్చి నికరంగా నిలబడుతూ జనం కోసం కలబడుతున్న తనకు ఓటు అనే ఆయుధం ఇవ్వడం ద్వారా పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్పొరేట్లను గెలిపిస్తే వారి కాంట్రాక్టులు స్వార్థ ప్రయోజనాలకు పదవులను వాడుకుంటారన్నారు. పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్ మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గం కార్పొరేట్ల పరం కాకుండా రక్షించుకోవాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. కమ్యూనిస్టు అమరవీరుల సాక్షిగా టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలను ఓడించి జనం కోసం నికరంగా నిలిచే తమ్మినేని వీరభద్రం సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. తమ్మినేని ప్రతి ఓటరు మదిలో నిత్యం మెదిలే వ్యక్తి అన్నారు. ప్రజా సమస్యలపై సమగ్రమైన అవగాహన కలిగి జిల్లా సమగ్ర అభివృద్ధికై ఐదు నెలలపాటు పాదయాత్రలు చేయడమే కాక దళిత వాడల అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో పాదయాత్రలు చేశారన్నారు. ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు దుమ్ముగూడెం ప్రాజెక్టు పేరుతో డిజైన్ చేసి దాని సాధన కోసం 4000 కిలోమీటర్లకు పైగా సుదీర్ఘంగా పాదయాత్రలు చేసి ప్రజల మనసులను గెలుచుకున్నారన్నారు. పార్టీలను పక్కనపెట్టి తమ్మినేని పట్ల విశ్వాసంతో పాలేరులో ప్రజలు ఓట్లు వేసేందుకు సంసిద్ధంగా ఉన్నారన్నారు. గతంలో ఇక్కడ గెలిచిన ఎమ్మెల్యే పెళ్లిళ్లు పేరంటాలకు వెళ్లడం తప్ప తాను చేసింది ఏమీ లేదన్నారు. ఏనాడు దళిత గిరిజనుల సమస్యలు, ఉపాధి కూలీలు, రైతులు, నిరుద్యోగుల సమస్యలపై పనిచేసిన వ్యక్తి కాదన్నారు. మరో వ్యక్తి డబ్బు అహంకారంతో ప్రజలను ప్రలోభాలకు గురిచేసి ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారన్నారు. ఓటర్లను తమ డబ్బులతో అడ్డమీది కూలీలుగా మార్చుతారేమోగాని వారి చేత ఓటు వేయించుకోలేరన్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ కాంగ్రెసులు నూతనంగా దొరల పాలనకు తెరతీయాలని కుట్ర చేస్తున్నారన్నారు. వారి కుట్రలను తిప్పికొట్టేలా ఓటర్లు చైతన్యవంతమై తమ్మినేని సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో గెలిచే అసెంబ్లీ స్థానాలలో మొట్టమొదటిది పాలేరని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, జిల్లా నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, నాయకులు రచ్చ నరసింహారావు, రాసాల కనకయ్య, బెల్లం లక్ష్మి, ఇంటూరి అశోక్, రాసాల నవీన్, దుగ్గి వెంకటేశ్వర్లు, ఏలూరు రంగారావు, మారుతి కొండలరావు, ఎడ్ల తిరుపతిరావు, శీలం అప్పారావు, పెద్దిరాజు నరసయ్య, ఎలమద్ది వెంకటేశ్వర్లు, లెనిన్, డేగల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఐదుగురు బీఆర్ఎస్ ఎంపీటీసీలు కాంగ్రెస్ లోకి

### – పొంగులేటి సమక్షంలో చేరిక



**ఖమ్మం, నవంబర్ 13(మనం న్యూస్):** ఇల్లందు నియోజకవర్గం టేకులపల్లి మండలంలోని కోయగూడెం, గొల్లపల్లి, కొప్పురాయి, శంబుని గూడెం, తడికలపూడి గ్రామాలకు చెందిన ఐదుగురు ఎంపీటీసీలు జాల సంధ్యా, చింతా శాంత కుమారి, బట్టు శివ, బానోతు మౌనిక, వాంకుడోతు ధనలక్ష్మి బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఖమ్మంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఈ చేరికలు జరిగాయి. పార్టీలోకి చేరిన వారందరికీ సముచిత ప్రాధాన్యత కల్పిస్తామని ఈ సందర్భంగా పొంగులేటి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మ్యానిఫెస్టో కమిటీ సభ్యులు మువ్వా విజయబాబు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు షాక్...నేలకొండపల్లి ఎంపిపి కాంగ్రెస్ చేరిక



**ఖమ్మం, నవంబర్ 13(మనం న్యూస్):** నేలకొండపల్లి ఎంపిపి వజ్జా రమ్యా కాంగ్రెస్ పార్టీ లో చేరారు. మాజీ మంత్రి, ఖమ్మం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు, పాలేరు నియోజకవర్గ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో ఎస్ ఆర్ గార్డెన్స్ లో జరిగిన సభలో ఆమె కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.

## కొణిజర్ల బీఆర్ఎస్ నుంచి 300 కుటుంబాలు కాంగ్రెస్ లోకి

### – పొంగులేటి సమక్షంలో చేరిక



**ఖమ్మం, నవంబర్ 13(మనం న్యూస్):** వైరా నియోజకవర్గం కొణిజర్ల మండలంలోని అమ్మపాలెం, రాజ్యతండా గ్రామాలకు చెందిన సుమారు 300 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోకి చేరాయి. వైరా నియోజకవర్గ ఆత్మకమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మా రోశయ్య, దూదేకుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గాలిబ్ పాషా, రాజ్యతండా అయ్యప్ప ట్రస్ట్ చైర్మన్ సిద్ధు నాయక్, తేజావత్ కోటి, కోసూరి నాగ సైదులు ఆధ్వర్యంలో ఖమ్మంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఈ చేరికలు జరిగాయి. కండువా కప్పి పార్టీలోకి పొంగులేటి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారందరికీ సముచిత ప్రాధాన్యత కల్పిస్తామని ఈ సందర్భంగా పొంగులేటి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద మునగాల సర్పంచ్ పరికపల్లి శ్రీను, కొనకంచి మోషే, డాక్టర్ సలీం తదితరులు పాల్గొన్నారు.

## వైరా మున్సిపాలిటీ 13 వార్డు లో బీఆర్ యస్ ప్రచారం



**వైరా, నవంబర్ 13(మనం న్యూస్):** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 13 వ వార్డులో మున్సిపల్ చైర్మన్ మలపాటి సీతారాముల ఆధ్వర్యంలో ఇంటింటికి బిఆర్ఎస్ ప్రచారం ముమ్మురంగ కొనసాగింది. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్ళిన బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు శ్రేణులు కేసీఆర్ మేనిఫెస్టోని చూపిస్తూ సంక్షేమ పథకాల గురించి వివరించారు .వైరా నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలన్న కేసీఆర్ సంక్షేమలు కొనసాగాలన్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదంతో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బాణోత్ మదన్ లాల్ కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. బీఆర్ యస్ పట్టణ అధ్యక్షుడు ,మద్దెల రవి,ముళ్ళపాటి సీత రాములు, దిశ కమిటీ సభ్యులు కట్టా క్రిష్ణార్జున రావు, వనమా విశ్వేశరావు,కాపా మురళి క్రిష్ణ, మాదినేని రామానారయణ,మిట్టపల్లి సత్యం బాబు,ముళ్ళపాటి రాంగ రావు,,మేదరమెట్ల శ్రీనివాస్ రావు, ఏదునూరి శ్రీనివాస్ రావు,మాదినేని ప్రసాద్ ,ముల దుర్గా ప్రసాద్,దాసరి శ్రీనివాస్ రావు,మణీదిప్ పుప్పల అనంతరమయ్య,ఏలురి నరసింహారావు,మంచికంటి అప్పారావు,మాదినేని లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల ఓట్ల కోసమే మోడీ మొసలి కన్నీరు

### కమిటీ అంటే కాలయాపనే : కెవిపిఎస్

**ఖమ్మం, నవంబర్ 13(మనం న్యూస్):** తెలంగాణలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మాదిగల విశ్వరూప మహాసభకు హాజరైన ప్రధాని నరేంద్ర మోడీ పదేళ్లుగా దేశంలో అధికారం వెలగబెడుతూ ఎందుకు పార్లమెంటులో బిల్లు ప్రవేశ పెట్టలేదని కేవలం మాదిగల ఓట్లపై ప్రేమతో కమిటీ పేరుతో కాలయాపన చేయడానికి తద్వారా ఓట్లు దండుకోవడానికి మోడీ మోసపు వాగ్దానాలు చేశాడని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఖమ్మం జిల్లా కమిటీ విమర్శించింది. ఈ మేరకు సోమవారం కెవిపిఎస్ జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ముత్తమాల ప్రసాద్, నందిపాటి మనోహర్ లు ఒక ప్రకటన విడుదల చేశారు. వారు మాట్లాడుతూ మాదిగలను మనువాదం వైపు నడిపించడానికి మందకృష్ణ మాదిగను ఒక పావుగా వాడుకొని బిజెపి మాదిగలను బలిపీఠం పెట్టిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను పట్టపగలే అమ్ముతున్న బిజెపి సర్కార్ ఉన్న రిజర్వేషన్లను రద్దు చేస్తుందన్నారు. బిజెపి పదేండ్ల పాలనలోనే నూటికి 85% ప్రైవేట్ పరం అయిందని గుర్తు చేశారు. ఆ ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు లేవన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని నీరుగార్చటానికి దళితుల జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించకుండా ప్రణాళికా సంఘాన్ని ప్రయోగించిందన్నారు. అత్యధికులు దళితులు జాబ్ కార్డులు పొంది ఉపాధికి పనికి వెళుతున్న వారికి రూ. 1.18 లక్ష కోట్ల నుంచి 63 వేల కోట్లకు బడ్జెట్ తగ్గించిందని గుర్తు చేశారు. దీంతో దళితుల నోటికాడబుక్క లాగేసిందని విమర్శించారు. పదేళ్ల కాలంలో వర్గీకరణ గురించి పల్లెత్తు మాట మాట్లాడని మోడీ, బీజేపీ ఎన్నికల ముందు ఎందుకు మాట్లాడుతుందో విధితమవుతుందన్నారు. మాదిగల ఓట్లపై ఉన్న ప్రేమ వర్గీకరణ పై లేదని గత పది ఏండ్ల అనుభవం రుజువు చేసిందన్నారు. విష సర్పం లాంటి మనువాద బిజెపి యెడల మాదిగలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మాదిగల ఆత్మగౌరవాన్ని ఎవరికి తాకట్టు పెట్టొద్దని హక్కుల కోసం పోరాటమే మార్గం తప్ప మనువాద పాలకుల పంచన చేరడం సరికాదన్నారు రాజ్యాంగబద్ధంగా హక్కుల కోసం తిరుగుబాటు చేయాలన్నారు. బీజేపీని చిత్తు చిత్తుగా ఓడించడం ద్వారా రాజ్యాంగాన్ని దళితుల హక్కులను రక్షించుకోవాలన్నారు.